


www.voodayam.com

Estd :1999

# వుదయం





ఆదివారం, నవంబర్ 16 , 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 272 | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

# చరిత్ర తిరగరాసేలా సూపర్ హిట్

విశాఖపట్నం ,నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సు చరిత్ర తిరగరాసేలా సూపర్ హిట్ అయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 17 నెలల్లో 20లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు సాధించామన్నారు. విశాఖ వేదికగా జరిగిన 30వ సీఐఐ రెండు రోజుల భాగస్వామ్య సదస్సులో.. 613 ఒప్పందాల ద్వారా రూ. 13.25లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని వెల్లడించారు. వీటి ద్వారా 16లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భాగస్వామ్య సదస్సులో దాదాపు 5,587 మంది పాల్గొని కలసికట్టుగా విజయవంతం చేశారన్నారు. 3 రోజులు కలిపి రూ. 16లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు సాధించినట్లు చెప్పారు.



విజ్ఞానం పంచుకోవటానికి 2రోజుల సీఐఐ సమ్మిట్‌లో ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. 640 మంది అంతర్జాతీయ ప్రతినిధులు...1130 మంది దేశీయ ప్రతినిధులు సదస్సులో పాల్గొన్నారన్నారు. యూరప్, మెక్సికో, జపాన్, తైవాన్, ఇటలీ ఇలా.. వివిధ దేశాల ప్రతినిధులతో సమావేశాలు జరిగాయని వెల్లడించారు. అత్యధికంగా పర్యాటకంలో 112 ఒప్పందాలు జరిగాయని తెలిపారు. 500 మంది వరకు విద్యార్థులు పాల్గొన్నారని వారిలో సృజనాత్మకత పెంచి పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. క్వాంటమ్ అంటే ఏంటో తెలియని పరిస్థితుల నుంచి ఆ రంగంలో పెట్టుబడులు సాధించే దిశగా అడుగులు వేశామన్నారు.

ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకూ అభివృద్ధి ..

అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా 175 నియోజకవర్గాల్లోనూ అభివృద్ధి చేపట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకూ అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతోందన్నారు. ఇప్పుడు చేసుకున్న ఒప్పందాలన్నీ మూడున్నరేళ్లలో ల్యాండ్ అయ్యేలా లక్ష్యం నిర్దేశించుకున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది.. ఇదే తేదీల్లో మళ్లీ భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. శ్రీసిటీలో అదనంగా మరో 70 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్‌గా మారిందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో పరిశ్రమల అధినేతలకు ఎలాంటి సమస్య రాకుండా ఎస్క్రో అకౌంట్‌తో పాటు సావరిన్ పవర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

దెబ్బతిన్న బ్రాండ్ ఏపీని పునరుద్ధరిస్తున్నాం..

గత ప్రభుత్వ హయాంలో 2019–24 రాష్ట్రానికి చీకటి పాలన అని సీఎం చంద్రబాబు అన్నారు. పరిశ్రమల్ని ప్రోత్సహించకుంటే ఎలాంటి దుష్ఫలితాలు ఉంటాయో గత ఐదేళ్లలో చూశామన్నారు. దెబ్బతిన్న బ్రాండ్ ఏపీని పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు పయనిస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వ విధానాలు మరెప్పుడూ పునరావృతం కాకూడదనే ఎస్క్రో ఖాతా ప్రవేశ పెడుతున్నట్లు చెప్పారు. ఎన్నికల ముందు 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు హామీ ఇచ్చామని, ఇప్పటి వరకూ చేసుకున్న ఒప్పందాల ద్వారా 25లక్షల ఉద్యోగాల హామీ ఇస్తున్నామని తెలిపారు.

## ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కుమార్తె రిసెప్షన్ వేడుకలో మంత్రి కందుల దుర్గేష్



రాజమహేంద్రవరం/ నిడదవోలు ,నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): అనకాపల్లి ఎమ్మెల్యే, జనసేన సీనియర్ నాయకులు కొణతాల రామకృష్ణ కుమార్తె రిసెప్షన్ వేడుకకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ హాజరయ్యారు. విజయనగరం జిల్లా భోగాపురంలోని సన్ రే రిసార్ట్ లో జరిగిన రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు లక్ష్మి రమ్య, అనంత్ బాబులను ఆశీర్వదించారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

వేడుకలో భాగంగా పలువురు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం



రాజు, మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, నాదెండ్ల మనోహర్, జనసేన ఎమ్మెల్యేలను, కూటమి నాయకులను, సీనియర్ రాజకీయ నాయకులు కెవిపి రామచంద్ర రావును మంత్రి కందుల దుర్గేష్ కలిసి మాట్లాడారు.

## గ్రామీణ మహిళా సాధికారతకు ఆదర్శం

: కేంద్రమంత్రి పీయూష్ గోయల్



అనకాపల్లి ,నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): భారత్‌లోని గ్రామీణ ప్రాంతాల పురోగతికి బ్రాండిక్స్ వంటి పరిశ్రమలు అధిక సంఖ్యలో ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. బ్రాండిక్స్ ఇండియా వస్త్ర పరిశ్రమలో ప్రతి మహిళా ఉద్యోగి ముఖంపై కనిపించిన చిరునవ్వులో.. వారి కుటుంబాలు, పిల్లల సంక్షేమం పట్ల యాజమాన్యం చూపించే ఆదరణ కనిపిస్తోందని పీయూష్ గోయల్ ప్రశంసించారు. బ్రాండిక్స్ సంస్థలో ఒకే చోట 20 వేల మందికి పైగా గ్రామీణ మహిళా ఉద్యోగులు ఉపాధి పొందుతూ, తమ కుటుంబాల అభివృద్ధిలో, సమాజ ప్రగతిలో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు.కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ శనివారం రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఉన్నతాధికారులతో కలిసి బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీని సందర్శించారు. ఇక్కడి వివిధ వస్త్ర పరిశ్రమలలో దుస్తుల తయారీ విధానాన్ని పరిశీలించారు. తయారైన దుస్తులు ఏఏ దేశాలకు ఎగుమతి అవుతున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కర్మాగారంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులతో మంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు. బ్రాండిక్స్ సంస్థ కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు, చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలను వారి ద్వారా తెలుసుకున్నారు.

## మదనపల్లె కిడ్నీ రాకెట్ కేసు.. ఆరుగురి అరెస్టు

మదనపల్లె ,నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): అన్నమయ్య జిల్లా మదనపల్లె కిడ్నీ రాకెట్ కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను మదనపల్లె డీఎస్పీ మహేంద్ర మీడియాకు వివరించారు. మరో 8 మంది నిందితులు పరారీలో ఉన్నారని వారి కోసం.. నాలుగు బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నిందితుల కోసం గోవా, కర్ణాటక, తెలంగాణలో తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 9న మదనపల్లెలోని గ్లోబల్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో బెంగళూరుకు చెందిన ఓ వైద్యుడు, ఆయన బృందం చట్ట వ్యతిరేకంగా విశాఖపట్నానికి చెందిన ఇద్దరు మహిళలకు కిడ్నీ మార్పిడి చికిత్స నిర్వహించారు. వారిలో యమున అనే మహిళ శస్త్రచికిత్స జరిగిన తర్వాతి రోజు ప్రాణాలు కోల్పోయారు.

ఈ ఘటనపై యమున తల్లి సూరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డాక్టర్ కంప ఆంజనేయులు, బాలరంగడు, మెహరాజ్, పిల్లి పద్మ, సత్య, సూరిబాబులను నిందితులుగా గుర్తించి వారిని అరెస్టు చేశారు. కిడ్నీ రాకెట్‌లో వారి పాత్ర, డబ్బులు వ్యవహారం, శస్త్రచికిత్సలో వారి పాత్రపై వివరాలు సేకరించి కేసు విచారణను వేగవంతం చేసినట్లు తెలిపారు. నిందితుల నుంచి 6 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

## ఏపీకి రేమాండ్.. వర్చువల్‌గా శంకుస్థాపన




విశాఖ ,నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): రెండో రోజు సీఐఐ పెట్టుబడుల సదస్సు విశాఖలో జరుగుతోంది. ఈ సదస్సు నుంచి రేమాండ్ ప్రాజెక్టులకు సీఎం చంద్రబాబు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రేమాండ్ గ్రూప్ ఎండీ గౌతమ్ మైనీ పాల్గొన్నారు. రూ. 1201 కోట్ల పెట్టుబడులతో రాష్ట్రంలో 3 ప్రాజెక్టులను రేమాండ్ గ్రూప్ ఏర్పాటు చేయనుంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు."20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న లక్ష్యాన్ని వచ్చే 3–4 ఏళ్లలోనే చేరుకుంటాం. అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రూ. 20 లక్షల పెట్టుబడులు సాధించాం. 2027 నాటికి ఈ మూడు ప్రాజెక్టులు ప్రారంభిస్తామని రేమాండ్ హామీ ఇచ్చింది. రాయలసీమలో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీలకు శంకుస్థాపన చేశాం. కియా మోటార్స్ ఇప్పటికే ఉంది. ఏరోస్పేస్, డిఫెన్స్ కారిడార్లు వస్తున్నాయి. విమానాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా వాటి ఉత్పత్తి కూడా మరింత పెరగాలి. రేమాండ్ గ్రూప్ దేశ ఏరోస్పేస్, రక్షణ అవసరాలను తీర్చేలా పరికరాలు తయారు చేయడం అభినందనీయం.

ప్రపంచ డేటా సెంటర్‌గా విశాఖ మారనుంది. ప్రస్తుతం పర్యాటక రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది" అని సీఎం అన్నారు.

## బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీకే ఎక్కువ ఓట్లు పోల్

### బీజేపీ, జేడీ(యూ)కి దక్కిన సీట్లు

పాట్నా : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాఘటబంధన్ కూటమికి నేతృత్వం వహించిన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ)కే ఎక్కువ ఓట్లు పోల్ అయ్యాయి. అయితే ఎన్డీయే కూటమికి చెందిన బీజేపీ, డీ(యూ)కు అత్యధిక సీట్లు దక్కాయి. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకుగాను ఎన్డీఏ కూటమి 202 స్థానాలు గెలుచుకున్నది. చెరో 101 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 89 సీట్లు, నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీ(యూ) 85 సీట్లు గెలుచుకున్నాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) 19 సీట్లు, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హిందుస్తానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం) 5 సీట్లు, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా 4 సీట్లలో విజయం సాధించాయి.కాగా, మహాఘటబంధన్ కూటమికి నేతృత్వం వహించిన ఆర్జేడీ 144 స్థానాల్లో పోటీ చేసింది. అయితే 25 సీట్లలో మాత్రమే విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ 61 సీట్లలో పోటీ చేయగా కేవలం 6 స్థానాల్లో గెలుపొందింది. సీపీఐ(ఎంఎల్) రెండు సీట్లు, సీపీఐ(ఎం) ఒక సీటు దక్కించుకోగా సీపీఐ ఏదీ గెలుచుకోలేదు. దీంతో మహాఘటబంధన్ కూటమి 35 సీట్లకే పరిమితమైంది.మరోవైపు ఓటు శాతాన్ని పరిశీలిస్తే బీహార్ ప్రజలు ఆర్జేడీకే ఎక్కువ ఓట్లు వేశారు. ఆ పార్టీ 23 శాతం ఓట్లు సాధించింది. అయితే గత ఎన్నికల్లో 23.11 శాతం ఉండగా ఈసారి స్వల్పంగా తగ్గింది. 144 స్థానాల్లో పోటీ చేసిన ఆర్జేడీకి మొత్తం 1,15,46,055 ఓట్లు పోలయ్యాయి. అయితే కేవలం 25 సీట్లలోనే ఆ పార్టీ విజయం సాధించింది. సుమారు 42 సీట్లు స్వల్ప ఓట్ల తేడాతో కోల్పోయింది.కాగా, బీజేపీ ఓట్ల శాతం ఈసారి మరింత పెరిగింది. 2020 ఎన్నికల్లో 19.46 శాతం ఉండగా ఈసారి 20.07 శాతానికి పెరిగింది. గత ఎన్నికల్లో 110 నియోజకవర్గాల్లో పోటీ చేసిన బీజేపీ ఈ ఎన్నికల్లో 101 సీట్లకే పరిమితమైంది.

అయినప్పటికీ 1,00,81,143 మంది ఓటర్లు బీజేపీకి ఓటు వేశారు. జేడీ(యూ)కు 19.25 శాతం ఓట్లు పోలయ్యాయి.



## తయారీ రంగంలో పెట్టుబడులకు ముందుకురావాలి



విశాఖపట్నం ,నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): ప్రయాణికులకు విమానాల్లో అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఫ్లైబ్రరీ పేరిట పుస్తకాలు అందిస్తున్నామని, ఉడాన్ కేఫ్‌ల ద్వారా తక్కువ ధరకే ఆహారం అందిస్తున్నామని చెప్పారు. విశాఖలో నిర్వహించిన సీఐఐ ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో తయారీరంగంలో అనేక మార్పులు తీసుకొస్తున్నామన్నారు. ఆత్మనిర్భర్ భారత్ ద్వారా తయారీరంగానికి ఎకో సిస్టమ్ అభివృద్ధి చేశామన్నారు. భవిష్యత్‌లో డ్రోన్‌ల వినియోగం భారీగా పెరగబోతోందని చెప్పారు. తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు మరిన్ని సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## వైకాపాను శాశ్వతంగా తరిమేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి

అమరావతి ,నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): తిరుమల పరకామణి కేసులో ఫిర్యాదుదారు సతీశ్‌కు కుమార్ హత్య, రాజకీయాల్లో ఆరితేరిన అవినీతిపరుల పనేనని తెదేపా నేత ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. పరకామణి దొంగలే సతీశ్‌కు పొట్టనపెట్టుకున్నారని ప్రజలకు అర్థమైందన్నారు. రక్త సంబంధాల్నే బలిపెట్టిన వారికి సాధారణ పౌరుల్ని చంపడం ఓ లెక్కా? అని మండిపడ్డారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కల్తీ నెయ్యి అంశం సీఎం చంద్రబాబు సృష్టించిందేనని కొందరు రాజకీయ అజ్ఞానులు అన్నారని, సిట్ విచారణలో బయటపడుతున్న అంశాలపై వారు ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. వైకాపాను ఏపీ నుంచి శాశ్వతంగా తరిమే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

# ఘనంగా జనజాతీయ గౌరవ దివస్ వేడుకలు



నెల్లూరు, నవంబర్15, (వుదయం ప్రతినిధి) నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెం కృష్ణ చైతన్య కళాశాలలో శుక్రవారం జన్ జాతీయ గౌరవ దివస్ ను మేర యువ భారత్ ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముందా జయంతిని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ తో కలిసి భగవాన్ బిర్సా ముందా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముందా భారత గిరిజన సమాజ చరిత్రలో స్వాతంత్ర్యోద్యమానికి ప్రాణం పోసిన మహానాయకుడు. చిన్న వయస్సులోనే బ్రిటీష్ దమనకాండకు, అన్యాయానికి, అణచివేతకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసిన పోరాటం అపూర్వమైనది. ఆయన ధైర్యం, నాయకత్వం, దేశభక్తి మన అందరికీ శాశ్వత ప్రేరణ. ఈ మహానాయకుడి జ్ఞాపకార్థం కేంద్ర ప్రభుత్వం జన్జాతీయ గౌరవ దివస్ ను ప్రకటించడం ఎంతో గొప్ప విషయం."అలాగే ఆయన విద్యార్థులు, యువతను ఉద్దేశించి మాట్లాడుతూ "నేటి యువత దేశ భవిష్యత్తు. మీరు బిర్సా ముందా చూపిన మార్గంలో నడుస్తూ న్యాయం, ధైర్యం, సమానత్వం వంటి విలువలను పాటించాలి. విద్యతో పాటు క్రీడలు, నాయకత్వం, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ, డ్రగ్-ఫ్రీ ఇండియా వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి. మీలో ఉన్న శక్తి, ప్రతిభను సమాజ అభివృద్ధి కోసం ఉపయోగిస్తే దేశం మరింత ముందుకు సాగుతుంది."అంతకుమించి ఆయన పేర్కొంటూ "ప్రభుత్వం యువత అభివృద్ధి కోసం అనేక అవకాశాలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, నేషనల్ మరియు స్టేట్ లెవల్ ప్రోగ్రాములు అందిస్తోంది. మేర యువ భారత్ వేదిక యువతకు నాయకత్వ నైపుణ్యాలు, సేవా భావం, జాతీయ విలువలను పెంపొందించేందుకు పనిచేస్తోంది. ప్రతి విద్యార్థి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తన భవిష్యత్తును నిర్మించుకోవాలి. భగవాన్ బిర్సా ముందా చూపిన ధార్మికత, ధైర్యం, సేవా భావం ప్రతి యువకునిలో ఉండాలని" అన్నారు. చివరిగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు మరియు మేర యువ భారత్ బృందాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, యువత, మేర యువ భారత్ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు

## అధికారి వేణుగోపాల్ రెడ్డి



నెల్లూరు, నవంబర్ 15,వుదయం ప్రతినిది గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలని, అటువంటి గ్రంధాలయాలను ఉపయోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ అధికారి పి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం నెల్లూరు రేబాలవీధిలోని జిల్లా కేంద్ర గ్రంధాలయంలో జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన పుస్తకప్రదర్శనను జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి గుర్రప్ప, నెల్లూరు అర్బన్ తహసీల్దార్ షఫీమాలిక్ ప్రారంభించారు. పుస్తకాల ప్రదర్శనలో భారత రాజ్యాంగం వ్రాతపతి, గాంధీజీ జీవితచరిత్రకు సంబంధించిన అరుదైన చిత్రాలు గల పుస్తకాలు, బాలలకు ఉపయోగపడే కథలు, బొమ్మలపుస్తకాలు ఇంకా అతి ప్రాచీన పుస్తకాలను పొందుపరిచారు. ఈ సందర్భంగా జిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ అధికారి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతిరోజూ ఒక గంటసేపు గ్రంథాలయాలకు వెళ్లడం అలవాటు చేసుకుంటే వివిధ అంశాల పట్ల విషయ పరిజ్ఞానంతో పాటు మానసిక ఆనందం, సృజనాత్మకత అలవడుతుందన్నారు. నేటి సెల్‌ఫోన్ ప్రపంచంలో అందరూ సెల్‌ఫోన్లలోనే అన్ని తెలుసుకుంటున్నారని, అయితే గ్రంథాలయాలకు వచ్చి ప్రశాంతవాతవరణంలో పుస్తకాల్లో చదివిన సమాచారమే పదిలంగా గుర్తుంటుందని చెప్పారు. ఇదే చివరి వరకు ఉపయోగపడుతుందన్నారు. ఒక మంచి పుస్తకం ఒక మంచి స్నేహితుడితో సమానమని, విద్యార్థులందరూ గ్రంథాలయాలను వినియోగించుకుని మంచి భవిష్యత్‌ను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు గ్రంథాలయాల ఆవశ్యకతను తెలిపి, ప్రతిరోజూ గ్రంథాలయానికి వెళ్లేలా ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా సహకారశాఖ అధికారి గుర్రప్ప మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ వరకు గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పుస్తకప్రదర్శనలో చారిత్రాక, సాంస్కృతిక, విజ్ఞాన, సామాజిక విషయాలు తెలిపే అనేక విలువైన పుస్తకాలున్నాయని, ఈ వారంరోజుల పాటు పుస్తకప్రదర్శనను సద్వినియోగం చేసుకుని పుస్తకపఠనానికి చేరువకావాలని ఆకాంక్షించారు. పోటీ పరీక్షలకు సంబంధించి స్టాండర్డ్ పుస్తకాలపై ఆధారపడాలని అప్పుడే ఒక ప్రశ్నకు సంబంధించి పరీక్షలలో ఏవిధంగా అడిగినా సరియైన జవాబు గుర్తించడం సులభమవుతుందని విద్యార్థులకు సూచించారు. నెల్లూరు అర్బన్ తహశీల్దార్ షఫీ మాలిక్ మాట్లాడుతూ గ్రంథాలయాలను వినియోగించుకుని ఎందరో గొప్పవారుగా చరిత్రలో నిలిచిపోయారని, అంతటి ప్రాధాన్యత, ప్రాశస్త్యం గల గ్రంథాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకుని, మళ్లీ పూర్వవైభవం తీసుకొచ్చేందుకు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు గ్రంథాలయాలను అలవాటుచేయడాన్ని తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు.

సభ అనంతరం ఆహుతులకు గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె కుమార్ రాజా పుస్తకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నా

- రాజకీయ,వ్యక్తిగత స్వార్థం కోసం అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు
- సత్యదూరమైన ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలుతప్పవు
- నియెజకవర్గంలో అధికారులు,సిబ్బంది కానీ ప్రజల నుంచి లంచాలు అడిగేతే చర్యలుంటాయి
- శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య




చీరాల నవంబర్ 15 వుదయం ప్రతినిధి ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో అధికారులు కానీ క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బంది కానీ ప్రజల నుంచి లంచాలు డిమేండ్ చేస్తే నేరుగా తానున్న కానీ తన కార్యాలయ సిబ్బందికి కానీ ప్రజలు పిర్యాదు చేయవచ్చని ,,తన పేరును వాడుకుంటూ కొందరు సిబ్బంది లంచాలు అడుగుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని,,ఇక పై ఇటువంటి చర్యలు పునరావృతం అయితే మాత్రం చర్యలుంటాయని నియోజకవర్గ అధికార యంత్రాంగాని హెచ్చరించారు. రాజకీయ,వ్యక్తిగత దురుద్దేశంతో తమ పై అసత్య ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నాలు చేస్తే సహించేదిలేదని చెప్పారు. ఓప్రజాప్రతినిదిగా నియోజకవర్గ అభ్యున్నతికి తనవంతు బాధ్యతగా కృషి చేస్తుంటే,,,కొందరు వ్యక్తులు మాత్రం తన పైన ఉదేశపూర్వకంగా దుష్ప్రచారం చేసే పనిలో బిజీగా వున్నారని ఎమ్మెల్యే అన్నారు. సత్యదూరమైన ఆరోపణలు చేస్తే ఇకపై చూస్తూ ఉరుకునేదిలేదన్నారు. ఎన్నికలలో గెలుపొంది రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడం ,,ఇదే క్రమంలో నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో చీరాల శాసన సభ్యునిగా తాను ఎన్నికైన నేపథ్యంలో నాటి నుంచి నేటి వరకు నియోజకవర్గంలో ప్రజా అభిష్టం మేరకు పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పరిపాలన సాగిస్తున్నామన్నారు. గతంలో ఇక్కడ ప్రజాప్రతినిధులుగా ఎన్నికకాబడిన నేతలకు బిన్నంగా ప్రజా సమస్యల పరిష్కారానికి, నియెజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా తనవంతు బాధ్యతగా పని చేస్తున్నానన్నారు. ఈక్రమంలోనే గడచినా ఏడాదిన్నర కాలంలో నియోజకవర్గ అబివృద్దికి ప్రభుత్వం నుంచి నిధులు పెద్ద ఎత్తున కేటాయింపులు జరిగాయన్నారు. ప్రజలు తనకిచ్చిన బాధ్యతను ఓ ప్రజాప్రతినిదిగా ... నిలబెట్టుకునే క్రమంలో ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి అనుసంధాన_ వ్యవహరిస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకుసాగుతున్నామన్న అయన ,,ఈక్రమంలోనే వేటపాలెం మండలం నాయినిపల్లిలో రూ 8.50 కోట్ల రూపాయల నిధులతో చేనేత టెక్స్టైల్ పార్క్ కి భూమిపూజా చేశామన్నారు. అదే క్రమంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సముదాయంలో రూ 23.75 కోట్ల రూపాయల నిధులతో 50 పడకల అత్యాధునిక క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటు. ఈపూరుపాలెం ఆటోనగర్ లో 400 మందికి వ్యాపార సముదాయలు నెలకొల్పె క్రమంలో స్దలాలు కేటాయించడం జరిగిందన్నారుఇవి గాక తీరా ప్రాంత అభివ్రుది నిధులు కేటాయించామన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల కంటే మిన్నగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సైతం పంపిణి చేసిన విషయాన్ని అయన గుర్తు చేశారు.

# ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహం ప్రారంభించిన ఎమ్మెల్యే



కావలి, నవంబర్15, (వుదయం ప్రతినిధి) కావలి పట్టణంలోని వెంగళరావు నగర్‌లో ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహం%-%2ను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఘనంగా ప్రారంభించారు. శనివారం అధికారులు, సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి వసతి గృహాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ని అధికారులు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వసతి గృహం పరిసరాలను ఎమ్మెల్యే పరిశీలించి, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై అధికారులు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పుట్టిన రోజును కూడా విద్యార్థులు ప్రత్యేకంగా జరిపారు. ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తూ సందడి చేశారు. తమ పుట్టినరోజును ఇంత ప్రేమతో జరిపిన విద్యార్థులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. వసతి గృహంలో టీవీ అందించాలంటూ విద్యార్థులు చేసిన విజ్ఞప్తికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే,త్వరలోనే టీవీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల సంతోషం కోసం ఎల్లప్పుడూ తమవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో అధికారులు, వసతి గృహం వార్డెన్లు, సిబ్బంది, టిడిపి నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోతుగూడెం సీఈ కార్యాలయంలో 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర'




మోతుగూడెం నవంబర్15, (వుదయం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా అల్లూరి జిల్లా దిగువ సీలేరు జలవిద్యుత్ కేంద్రం పరిధిలోనిమోతుగూడెం చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు, చీఫ్ ఇంజనీర్ చిన కామేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులకు మరియు కార్మికులకు సామూహిక పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రతపై సమగ్ర అవగాహన కల్పించారు, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, తద్వారా ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని సృష్టించాలని ఆయన కోరారు,

ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బాలకృష్ణ, వరప్రసాద్, జేఏవో కిరణ్, ఏపీ జెన్.కో ఉద్యోగులు, కార్మికులు మరియు ఒప్పంద కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వక్ఫ్ బోర్డ్ భూముల వేగవంతంపై



నెల్లూరు, నవంబర్ 15,వుదయం ప్రతినిది జిల్లాలోని వక్ఫ్ బోర్డు ఆస్తులను కేంద్ర ప్రభుత్వ ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షేక్ మహమ్మద్ అలీ ముస్లిం మత పెద్దలకు సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ముతవల్లిలు, ఇమామ్ లు, ముస్లిం కమిటీ సభ్యులు, మత పెద్దలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షేక్ మహమ్మద్ అలీ మాట్లాడుతూ మసీదులు, దర్గాలు, స్మశానవాటికలు మొదలైన ముస్లింలకు సంబంధించిన సంస్థల పరిధిలో ఉన్న వక్ఫ్ బోర్డు ఆస్తులను, భూములను, స్థలాలను కేంద్ర ప్రభుత్వ పోర్టల్ అయిన ఉమ్మిద్ద్ పోర్టల్ లో సరైన పత్రాలతో అప్లోడ్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. డిసెంబర్ నెల ఐదో తేదీ రిజిస్ట్రేషన్ కు గడువు ఉన్నట్లు ఆయన చెప్పారు. పోటీ పరీక్షల కోసం త్వరలోనే మైనారిటీ విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుందని, ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, జేనులు తదితర మైనార్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ కుదావన్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రేఖపల్లి కస్తూర్బాయ్ గాంధీ బిర్సా ముండా 150వ జయంతిని..

**.బిర్సా ముండా స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పని చేయ్యాలి.**

వి ఆర్ పురం నవంబర్ 15 వుదయం ప్రతినిదివి ఆర్ పురం మండలంలో రేఖపల్లి కస్తూర్బా గాంధీ గురుకులంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో బిర్సా ముండా150వ జయంతి నిర్వహించడం జరిగింది. తొలుత బిర్సా ముండా చిత్రపటానికి గిరిజన సంఘం అధ్యక్షులు కారం. సుందరయ్య మండల కార్యదర్శి పూనం. ప్రదీప్ కుమార్ ఎంపీపీ కారం లక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన ఉద్యమ నాయకుడు చిన్న వయస్సులోనే జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందిన బిర్సా ముండా సేవలను కొనియాడారు. గిరిజన సమస్యలను తన సమస్యలుగా భావించి వారిని చైతన్యపరచి బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో సమర శంఖం పూరించిన ఆదివాసీల ఆరాధ్య నాయకుడు బిర్సా ముండా చరిత్ర ప్రధాన ఘట్టమన్నారు. 25 సంవత్సరాలు నిండకముందే తన జీవితాన్ని గిరిజన ప్రజల కొరకు త్యాగం చేసిన మహానీయుడు, భగవాన్ బిర్సా ముండా స్ఫూర్తితో పనిచేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కారం సత్తిబాబు, పూసం. సత్తిబాబు, పండ వెంకటేశ్వర్లు గొర్రె రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# కర్మకాండల కు అరవైవెలురూపాయల అందజేత.



ఆత్మకూరు నవంబర్ 15వుదయం ప్రతినిది .ఆత్మకూరు పట్టణంలో శ్రీ నిత్యన్నదాత, శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల వివిధ పేద కుటుంబాలకు సంబంధించిన 6 మంది చనిపోగా వారి కర్మకాండల నిమిత్తం కుటుంబానికి 10,000/- చొప్పున 60,000/- రూపాయలు ఆయా కుటుంబాలకు ఆయన అందజేసి ఆయన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కుటుంబాలను కంచి పరమేశ్వర్ రెడ్డి ప్రత్యక్షంగా పరామర్శించి ఈ డబ్బును డొనేట్ చేయడం జరిగింది సందర్భంగా శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి మీ కుటుంబాలకు నేనెప్పుడూ అండగా ఉంటానని భరోసా ఉంటానని ఆయన తెలియజేశారు. లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈనాడు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎందరో మాలాంటి పేదవారి ఆకలిని తీరుస్తూ బస్టాండ్, నెల్లూరు పాలెం మరియు హాస్పిటల్ ఎదురుగా మంచినీరు మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఎంతోమంది దాహార్తిని తీరుస్తూ ఈనాడు మా కుటుంబ సభ్యులు మరణిస్తే మాకు %=o%.10000/- దాతృత్వం చేసిన నిత్యన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి కి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ ఆత్మకూరు పేద ప్రజల కష్టాలు తీర్చడానికి నేనున్నాను అంటూ మీరు మాకు అండగా నిలుస్తున్నారు మీలాంటి గొప్ప వ్యక్తి ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆ దేవుని ఆశీస్సులు మీకు, మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆ దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నార.

# బంగ్లాదేశ్‌లో మళ్లీ చెలరేగిన హింస..



గతేడాది బంగ్లాదేశ్‌లో హింస చెలరేగిన విషయం తెలిసిందే. దేశవ్యాప్త ఆందోళనలు నిర్వహించిన అక్కడి యువత ప్రభుత్వాన్ని కూలదోశారు. దీంతో అప్పటి ప్రధాని షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందారు. అనంతరం ఆ దేశ ఆపద్ధర్మ నేతగా మహ్మద్ యూనస్ బాధ్యతలు తీసుకున్నారు. గతేడాది జరిగిన అల్లర్లలో అనేక మంది చనిపోవడానికి కారణమయ్యారని, మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినందుకుగానూ మాజీ ప్రధాని షేక్ హసీనాపై నమోదైన కేసుల విషయంలో నవంబర్ 17న తీర్పు వెలువడనుంది. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజులుగా బంగ్లాదేశ్‌లో హింసాత్మక వాతావరణ నెలకొంది. గురువారం కూ*డా బంగ్లాలో అక్కడక్కడ హింస చెలరేగినట్లు తెలుస్తోంది. ట్రైబ్యునల్ తీర్పు సమయంలో పలు చోట్ల దాడులు జరుగుతుండటంతో.. గత పరిణామాలను దృష్టిపెట్టుకొన్న ప్రభుత్వం.. భద్రత కట్టుదిట్టం చేసింది. మరీ ముఖ్యంగా తీర్పును వెలువరించే ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ చుట్టూ పటిష్ట భద్రతను ఏర్పాటు చేసింది. ట్రైబ్యునల్ తీర్పుకు నిరసనగా షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్.. లాక్‌డౌన్ ప్రకటించింది. దీంతో పాటు తీర్పు నేపథ్యంలో దాడులు జరుగుతున్నందున.. గురువారం పోలీసులు, బోర్డర్ గార్డ్ సెక్యూరిటీని భారీ స్థాయిలో మోహరించారు. రాజధాని ఢాకాలోకి ప్రవేశించే మార్గాల వద్ద పలు చెక్ పాయింట్లను ఏర్పాటు చేసి.. ముమ్మర తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు, పాఠశాలలు, కాలేజీలు, రవాణాపై గురువారం (నవంబర్ 13) తీవ్రంగా ప్రభావం పడింది. ఢాకా సహా బంగ్లాదేశ్ మేజర్ సిటీల్లో పాఠశాల తరగతులు, పరీక్షలు ఆన్‌లైన్‌లోకి మారిపోయాయి. దేశవ్యాప్తంగా భద్రత కట్టుదిట్టం చేయడంతో రవాణాపై కూడా ప్రభావం పడింది.

# బిహార్ ఎన్నికల్లో చిరాగ్ సత్తా.. జనసేనతో పోల్చుతున్న నెటిజన్లు



న్యూఢిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి డబుల్ సెంచరీ చేసింది. 205 స్థానాల్లో లీడింగ్ దిశగా దూసుకెళ్తున్న కూటమిలో అభ్యర్థుల్లో ఇప్పటికే పలువురి విజయం ఖాయమైంది. ఈ ఎన్నికలు ఎన్డీయే కూటమి పట్టం కట్టడమే కాకుండా.. యువనేత రాజకీయ ఆవిర్భావానికి వేదికయ్యాయి. లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) అధినేత చిరాగ్ పాశ్వాన్ బిహార్ రాజకీయాల్లో తనదైన ముద్రవేశారు. తండ్రి రామ్ విలాస్ పాశ్వాన్ కు తగ్గ తనయుడని నిరూపించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమితో జతకట్టిన లోక్ జనశక్తి పార్టీ.. 29 స్థానాల్లో పోటీకి దిగగా.. 21 స్థానాల్లో ఆధిక్యంలోకి వచ్చారు. 72 శాతం స్ట్రైక్ రేటుతో విజయాన్ని నమోదు చేయనున్నారు. గతేడాది లోక్ సభ ఎన్నికల్లోనూ ఐదు స్థానాల్లో పోటీ చేయగా.. 5 స్థానాల్లోనూ విజయం సాధించారు. ఈ ఏడాది కూడా ఆయన విజయం పార్టీ అభ్యర్థులు విజయం దిశగా దూసుకెళ్తుండటంతో.. పార్టీ పలుకుబడి పెరిగింది. 2020 అసెంబ్లీ ఎన్నికల సమయంలో .. జేడీయూతో విబేధాల కారణంగా ఒంటరిగా పోటీకి దిగారు చిరాగ్. 137 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసి.. ఒకే ఒక్క స్థానంలో గెలిచి ఘోర అవమానాల పాలయ్యారు. రామ్ విలాస్ పాశ్వాన్ వారసత్వాన్ని ముందుకు నడిపించే సత్తా ఆయనకు లేదని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయాన్ని వెల్లడించారు. ఆ తర్వాత 2021లో సొంత బాబాయ్ పశుపతి కుమార్ పారస్ పార్టీని చీల్చి.. రామ్ విలాస్ పాశ్వాన్ వారసత్వం కోసం పోటీ పడటంతో పరిస్థితి మరింత దిగజారింది. దెబ్బ మీద దెబ్బ పడినా కుంగిపోకుండా.. తనదైన వాక్చాతుర్యంతో పుంజుకున్నారు. దళిత సమస్యలపై పోరాడి.. 2024 లోక్ సభ ఎన్నికల్లో 100 శాతం విజయం సాధించారు.

# ఎన్నికల్లో సత్తా చాటిన జానపద గాయని



పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి మ్యాజిక్ ఫిగర్ ను దాటింది. శుక్రవారం సాయంత్రం 5.30 గంటల వరకు వెల్లడైన ఫలితాల్లో ఎన్డీయే కూటమి 126 స్థానాల్లో విజయం సాధించగా.. మరో 77 స్థానాల్లో లీడింగ్‌లో కొనసాగుతోంది. ప్రతిపక్షమైన మహాగఠ్ బంధన్ 24 స్థానాల్లో గెలవగా.. 9 స్థానాల్లో లీడింగ్‌లో ఉంది. ఈసారి బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున అలీనగర్ స్థానం నుంచి పోటీ చేసిన పాతికేళ్ల జానపద సింగర్ మైథిలి ఠాకూర్ ఘన విజయం సాధించింది. సమీప ఆర్జేడీ అభ్యర్థి 63 ఏళ్ల బినోద్ మిశ్రాపై 12 వేల పైచిలుకు మెజార్టీతో మైథిలి విజయం సాధించినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. తొలి ప్రయత్నంలోనే విజయం సాధించిన మైథిలి.. బిహార్ లోనే యంగెస్ట్ ఎమ్మెల్యేగా నిలిచింది. అంతేకాదు ఇప్పుడు దేశంలోనే అతిపిన్న వయసులో ఎమ్మెల్యేగా గెలిచిన రికార్డును తన సొంతం చేసుకుంది. గతంలో ఈ రికార్డు మైనంపల్లి రోహిత్ పేరుపై ఉంది. 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన మెదక్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. అప్పటికి మైనంపల్లి రోహిత్ వయసు 26 సంవత్సరాలు. అలీనగర్ నియోజకవర్గం నుంచి ప్రచారం చేస్తున్న సమయంలో.. తనను ఎన్నికల్లో గెలిపిస్తే.. అలీనగర్ పేరును సీతానగర్ గా మారుస్తానని హామీ ఇచ్చారు.

# సుపరిపాలన, అభివృద్ధి గెలిచింది



న్యూఢిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి భారీ మెజార్టీ రావడంపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. బిహార్ ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని ట్వీట్‌లో పేర్కొన్నారు. సుపరిపాలన, అభివృద్ధి, ప్రజానుకూల స్ఫూర్తి, సామాజిక న్యాయం గెలిచాయన్నారు. 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయేకు చారిత్రాత్మక విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ తీర్పు ప్రజలకు మరింత సేవ చేయడానికి, బిహార్ ను మరింత అభివృద్ధి చేయడానికి కొత్త బలాన్నిస్తుందని ట్వీట్ లో పేర్కొన్నారు. రాబోయే కాలంలో బిహార్ పురోగతి, మౌలిక సదుపాయాలు అందించేందుకు, అక్కడి సంస్కృతిని కాపాడేందుకు మరింత కృషి చేస్తామన్నారు. రాష్ట్ర యువశక్తి, నారీశక్తికి జీవితం సమృద్ధిగా గడిపేందుకు కావలసిన అవకాశాలను సృష్టిస్తామన్నారు. ఎన్టీయే ట్రాక్ రికార్డ్, రాష్ట్రాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాలన్న దార్శనికత ఆధారంగా ప్రజలు తమకు ఓటు వేశారని ప్రధాని తెలిపారు. ఈ ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేసిన సీఎం నితీష్ కుమార్, ఎన్డీయే కూటమి సభ్యులు చిరాగ్ పాశ్వాన్, జితన్ రామ్ మాంఝిలను ప్రధాని మోదీ ప్రత్యేకంగా అభినందించారు.

# హెచ్-1బీ వీసాలపై ట్రంప్‌కు వ్యతిరేకంగా రిపబ్లికన్లు



అమెరికాలో హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్‌పై అధికార రిపబ్లికన్ పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వీసాలు దేశానికి అవసరమని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొన్ని రోజుల క్రితం సమర్థించగా, ఇప్పుడు పలువురు కీలక రిపబ్లికన్ నేతలు మాత్రం దీన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిణామం భారతీయ నిపుణులలో ఆందోళన కలిగిస్తోంది.రిపబ్లికన్ కాంగ్రెస్ సభ్యురాలు మార్జోరీ టేలర్ గ్రీన్ ఈ విషయంలో దూకుడుగా ఉన్నారు. వైద్య రంగం మినహా అన్ని రంగాల్లో హెచ్-1బీ వీసాలను నిషేధించాలని కోరుతూ తాను ఒక బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు సోషల్ మీడియాలో ప్రకటించారు. ప్రస్తుతం ఏటా 85,000గా ఉన్న వీసాల సంఖ్యను కేవలం 10,000కు తగ్గించాలని, వీసాలపై వచ్చిన వారు శాశ్వతంగా ఇక్కడే ఉండిపోకుండా తిరిగి సొంత దేశాలకు వెళ్లిపోవాలని ఆమె అభిప్రాయపడ్డారు. మరో రిపబ్లికన్ సభ్యుడు ఆండీ ఓగ్లెస్ కూడా ఈ డిమాండ్‌కు మద్దతు తెలిపారు.అయితే, ఇటీవలే ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ దేశానికి ప్రతిభావంతులను తీసుకురావాల్సిన అవసరం ఉందని హెచ్-1బీ వీసాలను సమర్థించారు. ఈ నేపథ్యంలో వైట్‌హౌస్ స్పందిస్తూ వీసా వ్యవస్థలో దుర్వినియోగాన్ని అరికట్టేందుకే కట్టుబడి ఉన్నామని, ప్రోగ్రామ్‌ను పూర్తిగా రద్దు చేసే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది.మరోవైపు హెచ్-1బీ వీసాలను రద్దు చేస్తే అమెరికా ఆర్థిక వ్యవస్థకే తీవ్ర నష్టమని ప్రముఖ పరిశోధకులు, న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మాన్‌హట్టన్ ఇన్‌స్టిట్యూట్ అధ్యయనం ప్రకారం, హెచ్-1బీ వీసాదారులు దేశ జీడీపీకి గణనీయంగా దోహదపడుతున్నారు. ముఖ్యంగా భారతీయ వలసదారులు ఆర్థికంగా అత్యంత ప్రయోజనకరమైన సమూహమని ఈ నివేదిక పేర్కొంది. 2024లో మంజూరైన మొత్తం హెచ్-1బీ వీసాలలో 70 శాతానికి పైగా భారతీయులే పొందడం గమనార్హం.

# తప్పయిపోయింది క్షమించండి.. నష్టపరిహారం చెల్లించలేం

ప్రపంచంలో అత్యంత విశ్వసనీయత కలిగిన మీడియా సంస్థల్లో ఒకటిగా పేరుగాంచిన బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బీబీసీ).. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది.ట్రంప్ ప్రసంగానికి సంబంధించిన వీడియో క్లిప్‌ను తప్పుదోవ పట్టించే విధంగా ఎడిట్ చేసినందుకు బీబీసీ మరోసారి ట్రంప్‌నకు క్షమాపణ చెప్పింది. కానీ ట్రంప్ తరపు న్యాయవాదులు డిమాండ్ చేసిన 1 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీ ప్రకారం సుమారు రూ.8,300 కోట్లు) భారీ పరిహారాన్ని చెల్లించడానికి మాత్రం నిరాకరించింది. ట్రంప్ తరపు న్యాయవాదులు ఇటీవల బీబీసీకి లేఖ రాస్తూ.. ఆ వివాదాస్పద డాక్యుమెంటరీని ఉపసంహరించుకోవడంతో పాటు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే తమ క్లయింట్‌కు జరిగిన నష్టానికి బిలియన్ డాలర్ల పరువు నష్టం దావాను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో బీబీసీ సంస్థ వెనక్కి తగ్గింది. వివాదం 2021 జనవరి 6వ తేదీన ట్రంప్ చేసిన ప్రసంగానికి సంబంధించినది. ఈ ప్రసంగాన్ని బీబీసీ తన పనోరమా కరెంట్ అఫైర్స్ సిరీస్‌లో ప్రసారం చేసింది.

అయితే అందులో ట్రంప్ ఆందోళనకారులను శాంతియుతంగా పోరాడాలని చెప్పినప్పటికీ.. ''క్యాపిటల్ హిల్‌కు వెళ్తున్నాం. మీతోపాటు నేనూ అక్కడికి వస్తున్నా. మనం పోరాడదాం. ఘోరంగా పోరాడదాం'' అని చెప్పినట్లుగా బీబీసీ చూపించింది. దీంతో ట్రంప్ బీబీసీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇటీవలే బిలియన్ డాలర్ల నష్టపరిహారం చెల్లించాలంటూ లేఖ రాశారు. అలాగే సదరు డాక్యుమెంటరీని పూర్తిగా ఉపసంహరించుకోవాలని చెప్పారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే బీబీసీ ఛైర్మన్ సమీర్ షా స్వయంగా వైట్‌హౌస్‌కు ప్రత్యేకంగా లేఖ రాశారు. ట్రంప్ ప్రసంగాన్ని ఎడిట్ చేసిన అంశంలో తమ సంస్థతో పాటు తాను కూడా క్షమాపణలు చెబుతున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. తాము ఎడిట్ చేసిన ట్రంప్ ప్రసంగం తప్పుదోవ పట్టించే రీతిలో ఉన్నట్లు అంగీకరించారు. అంతేకాక ఈ వివాదాస్పద డాక్యుమెంటరీని భవిష్యత్తులో మళ్లీ తమ ప్లాట్‌ఫామ్‌లలో ప్రసారం చేసే ప్రణాళిక లేదని బీబీసీ స్పష్టం చేసింది. అయితే తమ ప్రోగ్రామ్‌తో ట్రంప్ పేరు ప్రఖ్యాతలకు నష్టం కలిగేలా ప్రవర్తించలేదని బీబీసీ పేర్కొంది. అలాగే ట్రంప్ దాఖలు చేసిన భారీ నష్టపరిహారం దావాను తోసిపుచ్చింది.

# రాజకీయ వ్యూహకర్తగా సక్సెస్..

పాట్నా: అందరి రోగాలను నయం చేసే డాక్టర్.. తన రోగానికి తాను వైద్యం చేసుకోలేడన్న చందంగా తయారైంది రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ పరిస్థితి. రెండు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా పలు రాజకీయ పార్టీలకు వ్యూహకర్తగా పనిచేసి వారి విజయాల్లో కీలక పాత్ర పోషించారు. 2019 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి మూలస్తంభంగా నిలిచారు. బిహార్ లోని ప్రముఖ కాలేజీలో సైన్స్ స్ట్రీమ్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రశాంత్ కిషోర్.. 2005 నుంచి 2011 వరకూ ఐక్యరాజ్యసమితిలో పబ్లిక్ హెల్త్ ఎక్స్ పర్ట్ గా పనిచేశారు. ఆ తర్వాత రాజకీయ వ్యూహకర్తగా మారి.. తొలి ప్రచారం ప్రధాని నరేంద్రమోదీకే చేశారు. ప్రస్తుత ప్రధాని అయిన నరేంద్రమోదీకి గుజరాత్ లో 3వ సారి ముఖ్యమంత్రి పదవిని దక్కించుకునేందుకు రాజకీయ వ్యూహాలను రచించారు. 2014 లోక్ సభ ఎన్నికల్లో నరేంద్రమోదీ నేతృత్వంలో బీజేపీ సంపూర్ణ మెజారిటీని కైవసం చేసుకోవడంలో సిటిజెన్స్ ఫర్ అకౌంటబుల్ గవర్నెన్స్ అనే ఎన్నికల ప్రచారాన్ని పరిచయం చేశారు. 2011లోనే ఈ చీ+ సంస్థను స్థాపించగా.. 2014లో అది ప్రజల్లో గుర్తింపు పొందింది. చాయ్ పే చర్చ, 3డీ ర్యాలీ వంటి ఇన్నోవేటివ్ క్యాంపెయిన్స్ రన్ చేసి.. బీజేపీ విజయానికి రాజమార్గాన్ని వేశారనడంలో అతిశయోక్తి లేదు. ఆ తర్వాత 2015లో బిహార్ లో జీణ*ం=జీణ విజయానికి పనిచేశారు. 2017లో పంజాబ్ లో కాంగ్రెస్, 2019లో ఏపీలో వైసీపీ, 2020లో వెస్ట్ బెంగాల్ లో మమతా బెనర్జీలకు రాజకీయ వ్యూహకర్తగా పనిచేసి, పలు క్యాంపెయిన్లు రన్ చేసి.. వారికి విజయాలను అందించారు. కానీ.. జేడీయూలో వైస్ ప్రెసిడెంట్ గా ఉన్న ప్రశాంత్ కిశోర్.. నితీష్ పై విమర్శలు చేసి 2022లో ఆ పార్టీలో బహిష్కరణకు గురయ్యారు. అప్పుడే ఆయన జన్ సురాజ్ పార్టీని స్థాపించారు. పార్టీని స్థాపించినప్పటి నుంచి బిహార్ లో ప్రజల మధ్యే ఉన్నారు ప్రశాంత్ కిశోర్. బిహార్ బద్లావ్ పేరుతో వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. బిహార్ రాజకీయ ముఖ చిత్రాన్ని, చరిత్రను మార్చేది తామేనని ప్రగల్భాలు పలికారు. రాజకీయ నేపథ్యం, ఎలాంటి క్రిమినల్ హిస్టరీ లేని వారిని ఎన్నికల్లో పరిచయం చేశారు. అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధాన్ని ఎత్తివేసి.. ఆ ఆదాయాన్ని రాష్ట్రం డెవలప్మెంట్ కోసం ఖర్చు చేస్తానని చెప్పారు. కానీ.. తన స్పీచ్ తో ఓటర్లను ఆకట్టుకోవడంలో మాత్రం అట్టర్ ఫ్లాప్ అయ్యారు.

# ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేపై ఘోర రోడ్డు ప్రమాదం

భోపాల్: మధ్యప్రదేశ్ రాష్ట్రం రత్లాం సమీపంలోని ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వే పై శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గంటకు 150 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తున్న కారు నియంత్రణ కోల్పోయి బ్రిడ్జి పైనుంచి కిందికి పడిపోయింది. ఈ భయానక ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు అధికారుల సమాచారం. ఢిల్లీ నుంచి గుజరాత్ వైపు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఓవర్‌స్పీడ్ కారణంగా కారు రహదారి మధ్యలో ఉన్న గుంతను ఢీకొని అదుపుతప్పి లోయలో బలంగా పడినట్లు ప్రాథమిక సమాచారం. ఢీకొన్న ప్రభావం కారణంగా వాహనం పూర్తిగా దెబ్బతిన్నది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను బయటకు తీసి సమీప ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అంతేగాక, ప్రమాదానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కారు అదుపుతప్పిన విధానం, పడిపోయిన తీరు భయానకంగా ఉండటంతో వీడియోలు విస్తృతంగా వైరల్‌గా అయ్యాయి. కారు నెంబర్ %వీ3 జు*% 1388 గా పోలీసులు గుర్తించారు. బాధితులు అహ్మదాబాద్, ముంబై నివాసితులుగా పోలీసులు గుర్తించారు. వారిలో గులాం రసూల్ (70), ఖలీస్ చౌదరి, అబ్దుల్ గులాం చౌదరి, డానిష్ చౌదరి (15), దుర్గేష్ ప్రసాద్ (35) గా గుర్తించారు. ధ్వంసమైన కారు నుంచి మృతదేహాలను వెలికితీయడంలో స్థానికులు పోలీసులకు సహాయం చేశారు. మృతదేహాలను రత్లాంలోని డాక్టర్ లక్ష్మీ నారాయణ్ పాండే ప్రభుత్వ వైద్య కళాశాలలో పోస్టుమార్టం నిర్వహించారు.

# జమ్మూకశ్మీర్ లో కలకలం.. పోలీస్ స్టేషన్‌లో భారీ పేలుడు !



కశ్మీర్: భారతదేశంలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. మొన్న ఢిల్లీలో బాంబు బ్లాస్ట్ అయిన తర్వాత, భయం గుప్పిట్లో ప్రజలు బతుకుతున్నారు. దీంతో దేశ వ్యాప్తంగా ఉన్న పోలీసులు కంటిమీద కునుకు లేకుండా పనిచేస్తున్నారు. అయితే ఇలాంటి నేపథ్యంలో జమ్మూకశ్మీర్ లో అర్ధరాత్రి పేలుడు కలకలం రేపింది. మొన్న ఢిల్లీలో బాంబు పేలుడు సంఘటన మరువక ముందే ఇప్పుడు జమ్మూకశ్మీర్ లో పేలుడు సంభవించింది. శ్రీనగర్ లోని నౌగామ్ పోలీస్ స్టేషన్ ఆవరణలోనే సీజ్ చేసిన అమ్మోనియం నైట్రేట్ బ్లాస్ట్ అయినట్లు తెలుస్తోంది. ఈ మేరకు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇక పేలుడు దాటికి పలు వాహనాలు కూడా ధ్వంసం అయినట్లు వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ సంఘటనలో దాదాపు 8 మందికి తీవ్ర గాయాలు అయ్యాయని అంటున్నారు. ఇటీవల యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేషన్ లో ఈ స్టేషన్ కీలకంగా వ్యవహరించింది. కాగా ఇది ఉగ్రదాడి కాదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని అక్కడి పోలీసులు పేర్కొన్నారు. ఇక ఈ సంఘటనపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# కాంగ్రెస్ వల్ల నష్టపోయాం.. లేకుంటే బీహార్‌లో 15 సీట్లు గెలిచేవాళ్ళం



పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అందరూ ఊహించిందే జరిగింది. సర్వేలు అలాగే ఎగ్జిట్ ఫలితాలు కంటే ఎక్కువగానే ఎన్డీఏ కూటమి సీట్లను సాధించింది. 243 అసెంబ్లీ స్థానాలకు గాను 200 పైగా దక్కించుకొని చరిత్ర సృష్టించింది ఎన్డీఏ. అయితే ప్రతిసారి తెలంగాణ రాష్ట్రంలో ఏడు సీట్లు సాధించే ఎంఐఎం పార్టీ బీహార్ లో తన జోరు కొనసాగించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా ఐదు స్థానాలు దక్కించుకుంది ఎంఐఎం పార్టీ. జోకిహాట్, బహదుర్గంజ్, కొచ్చధామన్ , అమౌర్, బైసి స్థానాల్లో అసదుద్దీన్ ఓవైసీ పార్టీ విజయం సాధించింది. అభ్యర్థులందరికీ 20 వేలకు పైగా మెజారిటీ వచ్చింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీకి నాలుగు స్థానాలు దక్కగా ఈ సారి 29 స్థానాల్లో పోటీ చేసిన ఎంఐఎం పార్టీ ఐదు స్థానాలు దక్కించుకుంది. అయితే ఈ విజయంపై తాజాగా అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కారణంగా తాము నష్టపోయామని వెల్లడించారు. ముస్లిం ఓట్లను కాంగ్రెస్ పార్టీ చీల్చిందని పేర్కొన్నారు. లేకపోతే బీహార్ లో 15 సీట్లు సాధించే వాళ్ళమని ధీమా వ్యక్తం చేశారు ఓవైసీ.

# తొలి ఆరోగ్యహిత పర్యావరణ ప్రణాళిక

ప్రజల ఆరోగ్య సంరక్షణపై ప్రధాన దృష్టి కేంద్రీకరిస్తూ పప్రథమంగా ఆరోగ్య హిత పర్యావరణ కార్యాచరణ ప్రణాళికను బ్రెజిల్ ప్రతిపాదించింది. పర్యావరణ పరిరక్షణ కోసం బ్రెజిల్‌లోని బెలెమ్‌లో జరుగుతున్న భాగస్వామ్య పక్షాల సదస్సు (కాప్ 30)లో ఈ మేరకు ప్రత్యేక నివేదికను ఆతిథ్యం దేశం సమర్పించింది. వాతావరణ మార్పుల వల్ల తలెత్తే ప్రభావాలకు వ్యతిరేకంగా ఆరోగ్య సంరక్షణా వ్యవస్థలను బలోపేతం చేయడానికి నిర్దిష్ట చర్యలను బ్రెజిల్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆ ప్రణాళికలో ప్రతిపాదించింది. ముఖ్యంగా ఇటువంటి దాడులకు గురయ్యే తరగతులపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలని ఉద్ఘాటించింది. వాతావరణం, ఆరోగ్య డేటాను పర్యవేక్షించడం, విపత్తులు ఎదురైనా వాటిని తట్టుకునేలా ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడం, దుర్బలమైన కమ్యూనిటీల పట్ల సంరక్షణ కొనసాగించడం ఈ మూడు అంశాలవారీగా ప్రణాళిక అమలు చేయాల్సి వుంటుందని ప్రతిపాదించింది. బ్రిటన్, ఈజిప్ట్, అజర్‌బైజాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లతో సహా పలు దేశాలతో కలిసి బ్రెజిల్ ఈ ప్రణాళికను రూపొందించిందని బ్రెజిల్ ఆరోగ్య మంత్రి అలెగ్జాండర్ పదిల్లా చెప్పారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు చేపట్టే ఈ ప్రణాళిక చాలా దేశాలకు తక్షణ మనుగడకు సంబంధించిన అంశమని మంత్రి కాప్ సదస్సులో స్పష్టం చేశారు.

# ఒక్కొక్కరి అకౌంట్లోకి రూ. 2 వేలు.. కేంద్రం కీలక ప్రకటన



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నుంచి రైతులకు అదిరిపోయే గుడ్‌న్యూస్ అందింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పీఎం కిసాన్ నిధుల విడుదలకు తేదీ ఖరారు చేసింది. 2025, నవంబర్ 19న ప్రధాని నరేంద్ర మోదీ 21 విడత కింద.. ఈ డబ్బుల్ని విడుదల చేయనున్నారు. లబ్ధిదారులైన ఒక్కో రైతు అకౌంట్లోకి రూ. 2 వేల చొప్పున పడనున్నాయి. మొత్తం 9 కోట్ల మందికిపైగా లబ్ధిదారులు ఉన్నట్లు ప్రకటించింది. వాస్తవానికి ఈ డబ్బులు దీపావళి పండగ సమయంలోనే వస్తాయని అంతా భావించారు. దీపావళి పండక్కి ముందే రైతులకు కేంద్రం శుభవార్త అందిస్తుందని పలు ఆంగ్ల మీడియాల్లోనూ కథనాలు కూడా వచ్చాయి. కానీ అది జరగలేదు. మరింత ఆలస్యమైంది. ఎట్టకేలకు ఇప్పుడు తేదీ ఖరారు కావడంతో రైతులకు తీపికబురు అందిందని చెప్పొచ్చు. ఈ పథకం కింద డబ్బులు పొందాలంటే కచ్చితంగా లబ్ధిదారులు.. ఇ- కేవైసీ పూర్తి చేయాల్సి ఉంటుంది. కేవైసీ పూర్తి చేసిన రైతులకు మాత్రమే డబ్బులు వస్తాయన్న మాట. లేకపోతే దాదాపుగా డబ్బులు పడవనే తెలుసుకోవాలి. ఇ- కేవైసీ పూర్తి చేసేందుకు చాలానే ఆప్షన్లు ఉంటాయి. కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా అయితే.. బయోమెట్రిక్ ఆధారిత కేవైసీ చేసుకోవచ్చు. పీఎం కిసాన్ అధికారిక పోర్టల్‌లో.. ఓటీపీ ద్వారా కేవైసీ చేయొచ్చు. ఇక పీఎం కిసాన్ యాప్‌లో.. ఫేస్ అథెంటికేషన్ ద్వారా కేవైసీ పూర్తి చేయొచ్చు.

## బిహార్ ఫలితాన్ని గౌరవిస్తున్నాం.. మా పోరాటం ఆగదు

న్యూఢిల్లీ: బిహార్ ఎన్నికల్లో విపక్ష కూటమి ఘోరపరాజయంపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే స్పందించారు. ఫలితాన్ని స్వీకరించిన ఆయన.. ప్రజాస్వామ్యం కోసం తమ పోరాటం మాత్రం కొనసాగుతూనే ఉంటుందన్నారు. 'బిహార్ ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం. అయితే రాజ్యాంగబద్ధ సంస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే శక్తులపై మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. ఈ ఫలితాన్ని లోతుగా పరిశీలించి, ఇలా ఎందుకు జరిగిందో తెలియజేస్తాం. మా కూటమికి ఓటేసిన ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. కాంగ్రెస్ కార్యకర్తలు డీలా పడాల్సిన అవసరం లేదు. మీరే మా గౌరవం, విజయం. మీ కష్టమే మా బలం. ప్రజలకు అవగాహన కల్పించడంలో ఏమాత్రం వెనక్కు తగ్గం. ప్రజల మధ్యనే ఉంటూ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటాన్ని కొనసాగిస్తాం. ఇది సుదీర్ఘ పోరాటం.. పూర్తి పట్టుదల, ధైర్యం. నిజాయితీతో పోరాడతాం' అని ఖర్గే పేర్కొన్నారు.

## సంపాదకీయం


# బీహార్ ఎన్‌డిఏకే పట్టం!

బిహార్ ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాలపై ముఖ్య ప్రభావం చూపనున్నాయి. ఎన్డీయే స్పష్టమైన విజయంతో కూటమికి మరింత బలం చేకూరింది. జాతీయ రాజకీయాలపై ప్రభావం చూపే సుదీర్ఘ రాజకీయ వారసత్వం గల ఈ రాష్ట్రంలో, 243 స్థానాల కోసం ఎన్నికలు జరిగాయి. నితీశ్ కుమార్ నాయకత్వంలో అభివృద్ధి, యువత, మహిళల ఓటర్ల మద్దతుతో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. ఎన్నడూ లేని విధంగా ఎన్డీయే కూటమి డబుల్ సెంచరీ సాధించడం అద్భుతమైన విషయం. బిహార్ ఎన్నికల్లో ఇంతటి విజయం సర్వేలతో సహా ఎవరూ ఊహించలేదు. ఎన్ని ఆరోపణలు వెల్లువెత్తినా ఓటర్లు అత్యధికంగా ఎన్డీయే వైపు మొగ్గు చూపడం విశేషం. భారతదేశంలోని అత్యంత రాజకీయ ప్రాధాన్యత కలిగిన రాష్ట్రాల్లో బిహార్ మీద అందరి దృష్టి నిలిచింది. జాతీయ రాజకీయాలపై ప్రభావం చూపే సుదీర్ఘ రాజకీయ వారసత్వం గల ఈ రాష్ట్రంలో ఎన్నికలు జరిగాయి. సుమారు 69 పార్టీలు పోటీచేసిన ఈ ఎన్నిక, దేశంలో అత్యంత పోటీతత్వంతో కూడినట్లుగా నిలిచింది. మహాగఠ్‌బంధన్ ప్రజా సంక్షేమాన్ని తన ఎజెండాలో ప్రధానంగా ఉంచినప్పటికీ, ఓటర్లకు అభివృద్ధి - ఆధారిత విధానం ఎక్కువ ఆకర్ష ణీయంగా ఉండిందని. ఫలితాలు సూచిస్తున్నాయి, భవి ష్యత్తులో బిహార్ 'అభివృద్ధి-కేంద్రీకృత' పాలన వైపుగా కొనసాగుతుంది. పైగా దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా అభివృద్ధి కేంద్రిక వ్యూహాలు మరింత ప్రాధాన్యం పొందవచ్చు. ఏ రకంగా చూసినా ఇది ఎన్డీయే కూటమికి అపూర్వ విజయం అనే చెప్పాలి. ప్రశాంత్ కిశోర్ ప్రారంభించిన జన సురాజ్ ఉద్యమం కొత్త రాజకీయ వేదికగా నిలిచింది. అభివృద్ధి ఆధారిత ప్రజాధారిత పాలనకు ప్రతిపాదించిన ప్రయత్నాలు, ఎక్కువ సీట్లు దక్కకపోయినా ఓట్లను చీల్చడంలో ప్రభావం చూపాయి. ఇక అలాగే ఓటర్ జాబితా సవరించిన తర్వాత కొత్త ఓటర్లు, యువ ఓటర్లు, వలస తిరిగి వచ్చిన ఓటర్లు ఎక్కువగా పాల్గొన్నారు. ఈ కారణంగా 64.66% పోలింగ్ నమోదైంది. ఇది రాష్ట్రంలో అత్యధికం. ఎన్డీయే మేనిఫెస్టో ప్రధాన దృష్టి అభివృద్ధి, పరిశ్రమలు, టెక్నాలజీ ఆధారిత పాలన, ఉద్యోగాలు 1 కోటి ప్రభుత్వ ఉద్యోగాల హామీస్కిల్ డెవలప్‌మెంట్, మెగా స్కిల్ సెంటర్లు, యువతను నైపుణ్యవంతులుగా తయారు చేయడం మహిళా సాధికారత, లఖ్‌పతి దీదీలు, మిషన్ క్రోర్‌పతి పథకాలు, రైతులు, వ్యవసాయ ఎగుమతుల పెంపు, పెట్టుబడుల ద్వారా మద్దతు ఆరోగ్యం, హాస్పిటల్స్, మౌలిక సదుపాయాలు, అవినీతి వ్యతిరేక విధానం, అభివృద్ధి ఆధారిత పారదర్శక పాలన పెట్టుబడులు, టెక్నాలజీ, ?50 లక్షల కోట్ల పెట్టుబడులు, పరిశ్రమలకు ప్రోత్సాహం ఇస్తున్నారు.

మహాగఠ్‌బంధన్ మేనిఫెస్టో ప్రధానంగా ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, ఉద్యోగాలపైనే ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం హామీ స్కిల్ డెవలప్‌మెంట్ విద్యా ర్థులకు ఉచిత సేవలు, కళాశాలలు మహిళా సాధికారత, మై-బెహిన్ యోజన, MAI-BETI పథకాలు రైతుల కోసం పంట మద్దతు ధర హామీ, అన్ని పంటలకు?25 లక్షల ఉచిత ఆరోగ్య బీమా, ఓపీఎస్ పునరుద్ధరణ, ఉచిత విద్యుత్, పెన్షన్లు అవినీతి వ్యతిరేక విధానం జీరో టాలరెన్స్ పెట్టుబడులు అండ్ టెక్నాలజీ, ప్రభుత్వ వ్యయ ఆధారిత సంక్షేమం, హౌసింగ్, రోడ్లు, సామాజిక సేవలు రెండు మేనిఫెస్టోలు ఉద్యోగాలు మహిళా సాధికారతపై దృష్టి పెట్టినా, ఆ రాష్ట్ర ఓటర్లు ఈ సారి అభివృద్ధి ఆధారిత విధానానికి ప్రాధాన్యం ఇచ్చారు. మహాగఠ్‌బంధన్‌లో కాంగ్రెస్ ఎక్కువ సీట్లు పొందడం వల్ల, ఫలితంగా MGB మొత్తం గెలుపు సాధించలేకపోయింది. కాంగ్రెస్ ఎక్కువ సీట్లు తీసుకోవడం వల్ల ఇతర కూటమి పార్టీల ప్రధానంగా ఆర్జేడీ కోసం సీట్లు తగ్గిపోయాయి. ఈ అసమతుల్యత కారణంగా, MGB ను విజయవంతం చేయడానికి అవసరమైన నెంబర్ చేరలేక, కూటమి పరాజయం ఎదుర్కొంది. నితీశ్ కుమార్ పాత్ర బిహార్ రాజకీయాల్లో కేవలం కుటుంబం- కుల ఆధారిత నాయకత్వంగా కాకుండా, సమగ్ర సామాజిక రాజకీయాలను ప్రతిబింబిస్తుంది. కులాన్ని ప్రధాన అంశంగా కాకుండా, మహిళల, యువత ఓట్లు ఆకర్షించారు. ఈ మూడు వర్గాలను సమన్వయంగా ప్రభావవంతంగా ఆకర్షించడంలో అతను విజయవంత మవడం వల్ల, అతని రాజకీయ శక్తి మరింత బలపడింది. బిహార్ ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాలపై ముఖ్య ప్రభావం చూపాయి. ఎన్డీయే స్పష్టమైన విజయంతో కేంద్రానికి బలం చేకూరింది. నితీశ్ కుమార్ నాయకత్వంలో అభివృద్ధి, యువత, మహిళల ఓటర్ల మద్దతుతో ఎన్డీయే- బీజేపీ కూటమి విజయం సాధించింది. మహాగఠ్‌బంధన్ ప్రజా సంక్షేమాన్ని ప్రధానంగా ఉంచినప్పటికీ, ఓటర్లకు అభివృద్ధి-ఆధారిత విధానం ఎక్కువ ఆకర్ష ణీయంగా ఉండిందని ఫలితాలు సూచిస్తున్నాయి. భవిష్యత్తులో బిహార్ 'అభివృద్ధి-కేంద్రీకృత' పాలన వైపుగా కొనసాగుతుంది. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా అభివృద్ధి కేంద్రిత వ్యూహాలు మరింత ప్రాధాన్యం పొందవచ్చు. 2025 బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే స్పష్టమైన విజయం సాధించింది. గ్రామీణ పట్టణ ప్రాంతాల మద్దతు, యువత మహిళల ఓటు ఎన్డీయే విజయానికి కీలకంగా నిలిచాయి. రాబోయే ఐదేళ్లలో బిహార్ 'అభివృద్ధి-కేంద్రీకృత' పాలనవైపు వెళ్లనున్నట్లు సూచిస్తోంది. అత్యధిక ఓటింగ్ ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనం కాదు. డబుల్ ఇంజన్ సర్కార్ బిహార్ రాష్ట్ర ప్రగతిని వేగవంతం చేసి, యువతకు ఉపాధి భరోసా ఇవ్వడం, వలసలను అరి కట్టడం, మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ, సర్వతోముఖ అభివృద్ధి సాధించాలి.

# మీడియా స్వేచ్ఛ ఎండమావేనా!

ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా రంగానికి కష్టకాలంలో ఉంది. భారత దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 16 వ తేదిన జాతీయ పత్రికా దినోత్సవం జరుపుకుంటారు. 1956లో భారత తొలి ప్రెస్ కమిషన్ సిఫార్స్ మేరకు 1966 నవంబర్ 16 వ తేదిన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం నవంబర్ 16వ తేదిన జాతీయ పత్రికా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది. భారత దేశంలోనే కాకుండా చాలా ప్రపంచ దేశాలలో ప్రెస్ కౌన్సిళ్ళు ఉన్నాయి. అయితే భారతదేశ కౌన్సిల్కు ఉన్న ప్రత్యేకత, గుర్తింపు ఏమంటే ప్రభుత్వ శాఖలపై కూడా తన అధికారాన్ని వినియోగించే అవకాశం లభించడమే. అనేక సంవత్సరాలుగా ప్రెస్ కౌన్సిల్ పత్రికా రంగానికి ఎదురయ్యే సవాళ్లు, సమస్యల గురించి ప్రతి నవంబరు 16న సెమినార్లు నిర్వహించడం జరుగుతుంది. ఇక అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలోని 19 ఆర్టికలు అనుగుణంగా పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వారికి పత్రికా స్వేచ్ఛ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినంగా మే 3వ తేదీని ప్రకటించడం కూడా జరిగింది. మీడియాకు స్వేచ్ఛ ఎండ మావే అవుతున్నది. మే 3వ తేదీ "ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం", నవంబరు 16న "భారత పత్రికా దినం". ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితులలో మార్పురాకపోవడం విచారకరం. స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు వుండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి, రెండవ తరగతి బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామికార్యం, స్వకార్యం నెరవేర్చు కొనేవి. తరువాత దేశ మీడియాలో ఆ గీత చెరిగిపోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. ఎవరు అధికారంలో వుంటే వారికి అనుకూలంగా, పెట్టుబడిపై లాభాలను ఆర్జించే వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరకులుగా మార్చి వేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను ఫణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు, చానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యం కావటం లేదు. దీని అర్థం వాటి నిర్వాహకులు తనకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా? టీవీ ఛానల్స్ కూడా అంతే, కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ వుండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ వుంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడి దారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా. పోతోంది. సంపాదన, అధికారం ధ్యేయాలైన




మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ము కోవటానికి ఏమాత్రం వెనకాడటం లేదు. ఈ కారణంగానే గతంలో, ప్రస్తుతం ఎవరు అధికారంలో వున్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేతల్లోకి తీసుకొనేందుకు ప్రయత్నిచడం కొనసాగు తున్నది. లొంగని వాటి ఆర్థిక మూలాలను దెబ్బ తీసేందుకు, తద్వారా వాటి మూతకు ప్రయతాలు జరుగడం నిత్య కృత్యమే. మీడియా స్వేచ్ఛకు కలుగుతున్న హాని గురించి ఒక్క మాట కూడా రాయలేని నిస్సహాయ సంపాదకులను నేడు మనం చూస్తున్నాం. ఫోర్త్ ఎస్టేట్గా మన్ననలను పొందిన మీడియా రియలెస్టేట్‌గా మారిపోయిందనే ఆరోపణలు నిత్యం వినాల్సి వస్తోంది. మీడియా యజమానులు, రాజకీయ నేతలకు మధ్య వున్న గీత దాదాపుగా చెరిగిపోయింది. ఒకరి ప్రయోజ నాలను ఇంకొకరు కాపాడు కుంటున్నారు. కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. అధికారంలో వున్నపుడు దానిని అడ్డు పెట్టుకొని లాభాలు సంపాదిం చటం, ప్రతిపక్షంలో వున్నపుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవటం గతంలో జరుగుతున్నదే. ఇప్పుడు రాజకీయ నేతలు, వారి కనుసన్నలలో మెలిగే మీడియా సంస్థలు ఎక్కడ అధికారం వుంటే ఆవైపే చేరటం రివాజుగా మారింది. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించ టంతో పత్రికా స్వేచ్ఛ హరించుకు పోతున్నది. పాలక పక్షాలు స్వార్థమే పరమార్థంగా వ్యవహరిస్తున్నా యన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా బిజెపి వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్షు అమలు జరుపుతున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అసలు రాకపోవటం లేదా కనిపించీ కనిపించకుండా ఒక మూలన పడవేయటమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నించిన మీడియా సంస్థలకు ప్రకటనలు నిలిపివేయటం, టీవీ ఛానల్స్ అయితే కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానల్స్ ప్రసారాలను అడ్డుకోవటాన్ని చూస్తున్నాం. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తుతున్నాయి. నిజం మూడు అడుగులు వేసే లోగా అబద్ధం ముప్పై అడుగుల ముందు వుంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడు తున్నాయి. ఏది నిజమో ఏది కాదో తెలుసుకోలేని గందరగోళంలో జనాన్ని పడ వేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసేకుట్ర దీనిలో వుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న గోబెల్స్ ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటు లోకి రావటంతో గోబెల్సు వికటాట్టహాసం చేస్తున్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సప్, ఫేస్బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తిపోస్తున్నారు. అవాస్తవాలు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ, నకిలీలను నిజమైనవిగా చిత్రించటం మనకు నిత్యం అనుభవైక వేద్యమే. ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు కూడా ఇందుకు తమవంతు తోడ్పాడును అందిస్తున్నాయి. అందువలన నిజమైన వార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ అంటే జనం కూడా గందర గోళానికి గురి అవుతున్నారు. మన దేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్ కౌన్సిల్ ఏర్పడింది. ఆ రోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. స్వేచ్ఛాయుతమైన,


రామ కిష్టయ్య సంగన భట్ల...

జవాబుదారీ తనంతో కూడిన దిగా మీడియా వుండాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. ఆచరణలో స్వేచ్ఛను హరించే వారిని, అడ్డగోలుగా వ్యవహరించే మీడియా సంస్థలనూ సరైన దారిలో పెట్టటం దాని లక్ష్యం. లక్ష్య సాధనకు ప్రెస్ కౌన్సిల్ పూర్తిగా అంకితం కావాలని ఆశిద్దాం.


# విభేదించినపుడు 'సహనం' యుక్తం


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

సహృదయుల్లో కనిపించే ప్రధాన సుగుణాల్లో సహనశీలత ఒకటి. అహింసకు ప్రతిరూపం సహన గుణమే. ఇతరుల సంస్కృతి, వారసత్వం, జీవనసరళి, వైవిధ్యత, ఆచారవ్యవహారాలు, భావప్రకటన స్వేచ్ఛలను గౌరవించడం, విభేధాలను సానుకూలతతో అంగీకరించడం, ప్రశంసించడం మన నిత్య జీవన విధానం కావాలి. విభేధాల్లో సహితం సామరస్యత ప్రదర్శించడమే అసలైన సహనశీలతగా అర్థం చేసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా అనేక వైవిధ్యభరిత ఆచారవ్యవహారాలు, సంస్కృతులు, భాషలు, పద్ధతులు, జాతులు, కళలు ఉన్నాయి. ఈ వైవిధ్యతలే మానవ జాతి ఎదుగుదలకు, అద్భుత ఆనందమయ అనుభవాలకు పునాదులు అవుతున్నాయి. భిన్నత్వంలో ఏకత్వ సాధన ద్వారా పరస్పర గౌరవం, సమాజాభివృద్ధి జరుగుతున్నాయి. ఇతరులు పాటించే ఆచారాలను, మత విశ్వాసాలను, కుల వారసత్వాలను గౌరవిస్తూ, సమన్వయ భావనలతో ముందుకు సాగడానికి సహనం అనే అద్భుత గుణం ఉపయుక్తం అవుతుంది. సహనశీల గుణం ద్వారా ఇతరుల మానవ హక్కులు, మౌళిక స్వేచ్ఛ పరిరక్షించబడతాయి. విశ్వ మానవాళి జీవన సరళి సహజంగానే వైవిధ్యభరితం, విలక్షణం. అయినప్పటికీ వారిని శాంతి సామరస్యాలతో కట్టి ఉంచేది దారమే సహన గుణ సంపద అని గమనించాలి. మానవ సమాజ ఏకీకరణకు, ప్రశాంత జీవన విధానాలు కొనసాగడానికి సహనం అనే గుణం ప్రధానమైనదని అంగీకరించిన ఐరాస 1995 ఏడాదిని "అంతర్జాతీయ సహన సంవత్సరం(ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ టాలరెన్స్)"గా పాటించడం, దానికి కొనసాగింపుగా 1996 నుంచి ప్రతి ఏట 16 నవంబర్ రోజున "అంతర్జాతీయ సహన దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ టాలరెన్స్)"గా పాటించడం ఆనవాయితీగా మారింది. సహన భావన మన సంస్కృతి, వారసత్వం, ఆచారాల్లో దాగి ఉంది. అంతర్జాతీయ సహన దినం వేదికగా సహనశీలత ప్రాధాన్యాన్ని వివరించడం, అహింసాయుత ఆలోచనలను తట్టిలేపడం, ఓపికను ప్రదర్శించడం, సామాజిక సామరస్యతను పాటించడం, ఇతరుల అభిప్రాయాలు/జీవన విధానాలను గౌరవించడం, ప్రపంచ మానవాళిలో సోదర భావాన్ని జాగృత పరచడం, మానవ హక్కులను పరిరక్షించడం, సహనశీలత కేంద్రంగా చర్చలు/విద్యార్థులకు పోటీలు/సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం లాంటి పలు ఆలోచనలను కార్యరూపంలోకి తేవచ్చు. నేటి ప్రపంచంలో ఏ మూలన చూసిన అశాంతి, సంఘర్షనలు, తీవ్రవాద ధోరిణులు, ఉగ్రవాద రక్తపాతాలు, మత ఘర్షనల మంటలు, కులాల కుమ్ములాటలు, మానవ హక్కుల హననాలు, యుద్ధాలు, సంస్కృతిక విభేదాలు, వేర్పాటువాద హింసలు, ప్రాంతీయ తత్వాలు కొనసాగుతూనే ఉన్నాయి. అసహనం రెక్కలు విచ్చుకొని పేట్రేగిపోతున్నది. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రపంచ మానవాళి శాంతి, సమన్వయం, సౌభ్రాతృత్వ బాటలో నడవడానికి సహనమనే ఏకైక సాధనం మాత్రమే అవసరమని ఐరాస భావిస్తున్నది. సహనగుణాలను పెంచడానికి ప్రపంచ దేశాలు కృషి చేయాలని, విద్యలో భాగంగా చిన్నతనం నుంచే సహన బీజాలను చిన్నారుల మనోఫలకాలపై నాటాలని, సమ్మిళిత అభివృద్ధి, అవకాశాలకు పెద్ద పీట వేయాలని అంతర్జాతీయ సహన దినం బోధిస్తున్నది. ఇతరుల ఆచారాలను పాటించక పోయినా వారి భావనలను గౌరవిస్తూ అంగీకరించడమే ప్రపంచ శాంతి స్థాపనకు పెట్టుబడి అని మరిచిపోరాదు. అంగీకారం, సహనం, క్షమాగుణం, కరుణ, దయ, పరస్పర గౌరవాలు మానవ జీవితాన్ని సుసంపన్నం చేస్తాయని నమ్మడం మన కనీస కర్తవ్యం. అందరికీ జీవించే హక్కు సమానంగా ఉంది. పౌర సమాజం, వివిధ మానవ జాతులు తమ వైవిధ్యభరిత జీవన విధానాలను శాంతియుతంగా కొనసాగించడానికి ప్రతి ఒక్కరిలో సహనగుణం మెల్కొనాలి. విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడం, సమన్వయ భావనలను ప్రదర్శించడం, అందరూ ఒక్కటే అన్న ఆలోచనలకు పట్టాభిషేకాలు చేయడం, వివక్షను తరిమేయడం, ఇతరుల భావాలను గౌరవిస్తూ అంగీకరించడం, సంకుచిత ఆలోచనలను పాతరేయడం లాంటి సహజీవన పాఠాలను నేటి డిజిటల్ యుగపు నరులు వంటపట్టించుకొని రేపటి ఆనందమయ శాంతియుత సమాజ క్షేత్రంలో సహన బీజాలను నేడే నాటాలని ప్రపంచ పౌర సమాజం గుర్తుంచుకొని, ఆ భవ్యమైన - దివ్యమైన దారిలో నడవడానికి సంకోచించవద్దు. సహనానికి సంకెళ్లు వేస్తే హింసాగ్ని ప్రజ్వరిల్లుతుంది. అసహనం అంటరానిదని, పరస్పర గౌరవ భావనలను అలవాటు చేసుకోవాలని ఐరాస ఆశిస్తున్నది.

# శ్రీబాగ్ ఒడంబడిక నేపథ్యం..

రాయలసీమ ప్రయోజనాల పరిరక్షణకు 1937 నవంబర్ 16 వతేదీ జరిగిన శ్రీబాగ్ ఒడంబడిక నివురు గప్పిన నిప్పులా రాజుకుంటూనే ఉంది. ఎనిమిది దశాబ్దాలు దాటినా, మానని గాయంలాగా ఇప్పటికీ కెలుకుతోంది. గత కొన్ని ఏళ్లుగా నవంబర్ మాసం అలజడి రేగుతోంది. ఈ ఏడు సైతం సీమలో ఎవరికి వారు పలు ప్రజా సంఘాలు నవంబర్ 16 వతేదీ శ్రీబాగ్ ఒడంబడిక అమలు చేయాలని డిమాండ్ చేసేందుకు పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. ప్రధానంగా విద్యార్థులు యువత పలు పట్టణాల్లో ప్రచారంలో భాగంగా పోస్టర్లు కర పత్రాలు ఉపయోగిస్తున్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుపై కోస్తా ఆంధ్ర, రాయలసీమ నాయకుల మధ్య ఏర్పడిన అపోహలను, విభేదాలను తొలగించే ఉద్దేశంతోఉమ్మడి మద్రాసులో 1937లో నవంబరు 16న ఎనిమిది మంది సభ్యుల సమక్షంలో జరిగిన ఒప్పందమే శ్రీబాగ్ ఒడంబడిక. దీనినే పెద్ద మనుషుల ఒప్పందం అని కూడా అంటారు. దీని ముఖ్య ఉద్దేశం రాయలసీమ అభివృద్ధి, ప్రయోజనాలు. మద్రాసులో కాశీనాధుని నాగేశ్వరరావుగారి శ్రీబాగ్ మహలు లో 1937 నవంబరు 19న సమావేశమై (సర్కారాంధ్ర, రాయలసీమ) సామరస్య సాధనగా పెద్ద మనుషుల ఒప్పందం ( శ్రీబాగ్ ఒడంబడిక ) సాధించారు. ఆస్థల గౌరవార్థం ఆ ఒడంబడికను శ్రీబాగ్ ఒడంబడికగా పిలవడం జరిగింది. ఈ ఒప్పందం వీరిమధ్య సదవగాహనను పెంపొందించి, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో కోస్తా, రాయలసీమ నాయకుల మధ్య విభేదాలు ఉండేవి. 1926లో ఏర్పాటైన ఆంధ్ర విశ్వవిద్యాలయమును ఎక్కడ ఏర్పాటు చెయ్యాలనే విషయంతో ఈ విభేదాలు మొదలయ్యాయి. అప్పటి మద్రాసు ముఖ్యమంత్రి డా. సుబ్బారాయన్ తీసుకున్న నిర్ణయాలు ఇందుకు ఇతోధికంగా తోడ్పడ్డాయి. ఆ తరువాత, 1913నుండి, 1935 వరకు జరుగుతూ వచ్చిన ఆంధ్ర మహా సభ సమావేశాలలో, ఆంధ్ర కాంగ్రెసు కమిటీ ఎన్నికలలోను ఇవి బయటపడుతూ ఉండేవి. 1917లో నెల్లూరులో జరిగిన ఆంధ్ర మహాసభ సమావేశాలలో ప్రత్యేకాంధ్ర తీర్మానాన్ని ఓడించ డానికి రాయలసీమ, నెల్లూరు ప్రతినిధులు తీవ్రంగా ప్రయత్నించారు. 1924లో విజయవాడలో జరిగిన ఆంధ్ర కాంగ్రెసు కమిటీ ఎన్నికలలో అధ్యక్ష పదవికి పోటీచేసిన రాయలసీమకు చెందిన నాయకుడు, గాడిచర్ల హరిసర్వోత్తమ రావును ఆంధ్ర నాయకులు ఓడించారు. ఆనాటి రాయలసీమ రాజకీయ నాయకత్వంలో తమిళుల ప్రాబల్యం అధికంగా ఉండటం, వారు సహజంగానే ప్రత్యేకాంధ్రకు వ్యతిరేకంగా ఉండటం ఈ విభేదాలకు ఒక ప్రధాన కారణం. కేశవ పిళ్ళై, ఏకాంబర అయ్యర్ వీరిలో ప్రముఖులు. 1934 లో రాయలసీమ పరిరక్షణ పేరుతో జస్టిస్ సి. యల్. నరసింహా రెడ్డి కె. సుబ్రహ్మణ్యం చొరవతో రాయలసీమ మహాసభ ఏర్పాటు చేశారు. 1934 జనవరిలో మద్రాసులో తొలి సభ జరిగింది. కడపకు చెందిన నెమలి పట్టాభిరామా రావు సభకు అధ్యక్షత వహించగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సెంట్ మెంట్ ను వ్యతిరేకించే ళ కాంగ్రెస్ నేత యస్. సత్య మూర్తి సభను ప్రారంభించారు. తిరిగి 1935 సెప్టెంబర్ లో రెండవ సభ కడపలో జరిగింది. 1937 లో జరిగిన ఎన్నికల్లో జస్టిస్ నరసింహా రెడ్డి సుబ్రహ్మణ్యం ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందినది. 1937 ఎన్నికల తర్వాత ఆంధ్ర ప్రాంత కాంగ్రెసు అధ్యక్షులుగా భోగ రాజు పట్టాభి సీతారామయ్య ఎన్నికైనారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం తీవ్రతరం చేశారు.అయితే రాయలసీమ ప్రాంత నేతల సహకారం లేనిదే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధించడం సాధ్యం కాదని కోస్తా కాంగ్రెస్ నేతలు గుర్తించారు. 1937 అక్టోబర్ లో విజయవాడలో ఆంధ్ర మహాసభ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలకు రాయలసీమకు చెందిన కడప కోటి రెడ్డి అధ్యక్షత వహించగా హలా హర్వి సీతారామ రెడ్డి ప్రారంభించారు. ఇరువురు కూడా రాయల సీమ నుండి శాసనసభ్యులుగా వున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు సహకరించాలంటే రాయలసీమ ప్రయోజనాలకు రక్షణ ఇవ్వ వలసినదిగా ఇద్దరూ కోరారు. ఈ మహాసభలో జరిగిన చర్చలు పరస్పరం భావాలు ఇచ్చి పుచ్చుకున్నందున శ్రీబాగ్ ఒడంబడిక కుదరడానికి పునాది రాయి పడింది. నాయకులు విభేదాలను తొలగించుకోవాలన్న నిశ్చయానికి వచ్చారు. మంత్రివర్గం ఏర్పాటు, నీటిపారుదల, రాజధాని మొదలైన విషయాలలో రాయలసీమకు రక్షణలు అవసరమన్న భావనను రాయలసీమ నాయకులు వ్యక్తపరచగా, ఈ విషయాలను పరిశీలించేందుకు ఒక సంఘాన్ని నియమించారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, హాలహర్వి సీతారామరెడ్డి, కడప కోటిరెడ్డి, కొండా వెంకట ప్పయ్య, టి. ఎన్.రామకృష్ణారెడ్డి, మహబూబ్ ఆలీ బేగ్, దేశిరాజు హనుమంత రావు, కల్లూరు సుబ్బారావు, దేశపాండ్య సుబ్బారావు, వరదాచారి,రాయలసీమకు రక్షణలు అవసరమన్న భావనను రాయలసీమ నాయకులు వ్యక్తపరచగా, ఈ విషయాలను పరిశీలించేందుకు ఒక సంఘాన్ని నియమించారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, హాలహర్వి సీతారామరెడ్డి, కడప కోటిరెడ్డి, కొండా వెంకట ప్పయ్య, టి. ఎన్.రామకృష్ణారెడ్డి, మహబూబ్ ఆలీ బేగ్, దేశిరాజు హనుమంత రావు, కల్లూరు సుబ్బారావు, దేశపా పప్పూరి రామాచారి, సుబ్బరామి రెడ్డి, ముళ్ళపూడి పల్లంరాజు తదితర సంఘ సభ్యులంతా 1937 నవంబర్ 16న మద్రాసులో దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు నివాసమైన శ్రీబాగ్‌లో సమావేశమై, ఒక ఒప్పందానికి వచ్చారు. ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఆ ఇంటి పేరుమీదనే ఈ చారిత్రాత్మక ఒప్పందానికి శ్రీబాగ్ ఒడంబడిక అని పేరు వచ్చింది. రాష్ట్ర రాజధాని మద్రాసుగానీ, రాయలసీమలో ఏదో ఒక పట్టణం అయివుండాలి. శాసనసభలో రాయల సీమకు సరియైన ప్రాతినిధ్యము ఉండాలి. సరి సమాన సంఖ్యలో మంత్రు లుండాలి. ఆర్థిక వెనుక బాటు తనం మూలాన వెంటనే తుంగభద్ర, హగరి ప్రాజక్టులు చేపట్టాలి. రాష్ట్ర ఆదాయాన్ని సమానంగా పంచాలి. ఆంధ్ర యూనివర్సిటీ రెండు కేంద్రాలు ఏర్పాటు చేయడం. ఒకటి - వైజాగ్‌లో రెండవది అనంతపురంలో నెలకొల్పడం. రాయలసీమతో పాటు నెల్లూరు జిల్లాలో వ్యవసాయ రంగంలో ఆర్థికాభివృద్ధి కోస్తా ప్రాంతంతో సమానంగా సాధించేందుకు తుంగభద్ర కృష్ణ, పెన్నా నదులపై నిర్మించే పెద్ద ప్రాజెక్టుల ప్రయోజ నాలు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. చట్ట సభల్లో రిజర్వేషన్ స్థానాలు మినహా జనరల్ స్థానాలు జిల్లా స్థాయిలో సమానంగా వుండాలి. రాజధాని హైకోర్టు వేర్వేరు ప్రాంతాల్లో వుండాలి. ముందు ఛాయిస్ రాయలసీమకు ఇవ్వాలి. సదరు తీర్మానాలు సభలో ప్రవేశ పెట్టడం, ఏకగ్రీవంగా ఆమోదంపొందడం జరిగింది.



# సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో ఏకతా కోసం కృషి చేద్దాం

**– గుజరాత్ ఎంపీ డాక్టర్ ఫార్మర్ యాశ్వంత్ సింగ్ పిలుపు**



నాగర్ కర్నూల్, నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన అనంతరం దేశంలో ఉన్న 560 కి పైగా స్వతంత్ర రాజ్యాలను తొలి హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సామంత రాజులను భారతదేశంలో విలీనం చేసి భారతదేశం ఐక్యతను పటిష్టపరిచారని, అదే స్ఫూర్తితో మనమంతా కూడా భారత దేశంలో ఏకతాను సాధించేందుకు కృషి చేద్దామని గుజరాత్ రాష్ట్రానికి చెందిన రాజ్యసభ సభ్యులు డాక్టర్ ఫార్మర్ యశ్వంత్ సింగ్ యువతకు పిలుపునిచ్చారు. శనివారం నాడు జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో, అనంతరం భారతదేశ ఐక్యతను చాటి చెప్పిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను యావత్ భారత దేశంలో సంవత్సరం పొడవునా నిర్వహించాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయించి అక్టోబర్ 26న ప్రారంభించారని తెలిపారు. నేటి యువతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశం ఐక్యతను చాటి చెప్పేందుకు చేసిన కృషిని వివరించేందుకే సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను భారత యువజన క్రీడామంత్రిత్వశాఖ ద్వారా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన స్ఫూర్తితో నేటి యువత భారత ఐక్యతను కొనసాగిస్తూ 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ ఆర్థిక సంపన్న దేశంగా తీర్చిదిద్దేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని అందులో మనమంతా కూడా భాగస్వాములై ఐక్య భారతదేశం ఆత్మ నిర్భర దీక్షిత్ భారత్ గా మార్చేందుకు మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు మాట్లాడుతూ అభివృద్ధికే బీహార్ ప్రజలు పట్టం కట్టారని, వారసత్వ రాజకీయాలకు, జంగిల్ రాజ్యానికి తాము వ్యతిరేకమని అభివృద్ధికి మద్దతిస్తామంటూ తీర్పు ఇచ్చారని, ఇకమీదట రాబోయే ఏ ఎన్నికల్లో కూడా ప్రజలు ఇదే తీర్పును ఇస్తారనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి ఫలాలు నాగర్కర్నూల్ జిల్లాలో కూడా కొనసాగుతున్నాయని వివరించారు. జిల్లాలో కొనసాగుతున్న జాతీయ రహదారులైన 167కే, జడ్చర్ల కోదాడ తదితర అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, మన్ననూర్ శ్రీశైలం కారిడార్ జాతీయ రహదారి పనులకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చి నిధులు మంజూరు చేసిందని త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. డోర్నకల్ గద్వాల రైల్వే లైన్ సర్వే తుది దశకు వచ్చిందని త్వరలోనే ఇట్టి పనులకు కూడా కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చి నిధులు మంజూరు చేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో వ్యవసాయం తోపాటు అనుబంధ రంగాలను అభివృద్ధిపరిచి రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి దన్,ధాన్య కృషి యోజన పథకం అమలు కోసం ఉమ్మడి జిల్లాలోని నాగర్ కర్నూల్ గద్వాల నారాయణపేట జిల్లాలను ఎంపిక చేసిందని జిల్లాలో ప్రతి సంవత్సరం 240 కోట్లు చొప్పున నిధులు ఖర్చు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే ఈ పథకం అమలు కోసం జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టిందని ఇట్టి పనులను పర్యవేక్షించి, రైతులకు ప్రభుత్వ ఫలాలు అందించే కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాకు కేంద్ర ప్రభుత్వ స్థాయి ఐఏఎస్ అధికారిని నోడల్ అధికారిగా నియమించి పర్యవేక్షించే బాధ్యతను అప్పగించారని తెలిపారు. రాబోయే రోజుల్లో పశ్చిమబెంగాల్ తెలంగాణ రాష్ట్రాలలో బిజెపి అధికారంలోకి వచ్చే విధంగా సంస్థగతంగా బలోపేతం చేసేందుకు జాతీయ నాయకత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పంజగుల నాగేంద్రం గౌడ్, నాయకులు పోల్ దాస్ రాము, ప్రమోద్ కుమార్ , చందు, పదిర భీమేష్ , సూరంపల్లి సుధాకర్ కొమ్ముల సత్యనారాయణ ,వెంకటేష్ ,శివ, సూరిబాబు, బాలస్వామి, అలా రాజు తదితరులు పాల్గొన్నారు.

# జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ

**–జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**–ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): మానవ జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మధుమేహం - ఆరోగ్యకరమైన జీవన శైలి పై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మధుమేహం సైలెంట్ కిల్లర్ లాంటిదని, దీని నుంచి చిన్న, చిన్న జాగ్రత్తలు పాటించి మనల్ని, మన సన్నిహితులను కాపాడుకోవచ్చని అన్నారు. షుగర్ ను నిర్లక్ష్యం చేస్తే గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ ఫెయిల్యూర్ వంటి తీవ్రమైన సమస్యలు ప్రతిరోజు కనీసం అరగంట సమయం నడకకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. షుగర్ నియంత్రణకు వైట్ రైస్ స్వీకరణ తగ్గించాలని, మన ఆహారంలో ఫ్రై ఐటమ్స్ లేకుండా చూసుకోవాలని, మన పూర్వీకులు తినే రాగులు, జొన్నలు, చిరు ధాన్యాలు ఆహారంలో భాగం చేసుకోవాలని అన్నారు. దైనందిన జీవితంలో మనం చేసే స్వల్ప మార్పులతో మన ఆరోగ్యం బాగు పడుతుందని, భవిష్యత్తులో డయాలసిస్, గుండె సంబంధిత చికిత్సలు చేసుకోవాల్సిన అవసరం ఉండదని అన్నారు. ప్రజలు రెగ్యులర్ గా షుగర్, బీపి చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు మాట్లాడుతూ మధుమేహం వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఖమ్మం జిల్లాలో 55 వేల 829 మంది షుగర్ పేషెంట్ లను గుర్తించి మందులు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నామని అన్నారు.డిప్యూటీ డీఎంహెచ్ఓ చందు నాయక్ మాట్లాడుతూ మధుమేహం వచ్చిన 100 మందిలో 50 మంది నిర్ధారణ కాకపోవడం, తగిన జాగ్రత్తలు మందులు వాడకపోవడం వల్ల తీవ్రంగా ఆరోగ్యం దెబ్బతింటున్నారని అన్నారు. మన ఆహార అలవాట్లు మార్చుకొని షుగర్ వ్యాధి నియంత్రించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి మండలంలో మధుమేహం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజు ఉదయం కనీసం అరగంట సమయం వాకింగ్ చేయాలని, అన్నం తగ్గించాలని, చిరు ధాన్యాలు, కూరగాయలు ఎక్కువగా స్వీకరించాలని అన్నారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లో జిల్లా కలెక్టర్ వైద్య పరీక్షలు చేయించుకొని మహిళా మార్ట్ ద్వారా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆరోగ్యకరమైన సహజసిద్ధమైన ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్ ను సందర్శించారు. అంతకుముందు ఎస్.ఆర్. గార్డెన్స్ నుండి కలెక్టరేట్ వరకు మధుమేహ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లు ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఉదయం డయాబెటిస్ రోగులకు కలెక్టరేట్ లో వైద్య పరీక్షలు చేసి సంబంధిత డాక్టర్లచే మధుమేహం రాకుండా, వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన నియంత్రణ జాగ్రత్తలపై పూర్తిగా అవగాహన కల్పించారు. సమాచార శాఖ సాంస్కృతిక సారధి కళాకారులచే మధుమేహం, ఆరోగ్యకరమైన జీవన శైలిపై ఆట, పాటల ద్వారా వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్, వైద్యాధికారులు డా. గణేష్, డా. సీతారాం, డా. వేణుగోపాల్, వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ఫ్యాకల్టీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# వయోవృద్ధులను గౌరవిద్దాం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





వరంగల్, నవంబర్ 15 (వుదయం జిల్లా ప్రతినిధి) : వయోవృద్ధులను గౌరవిద్దాం – వారి అనుభవాల్ని స్వీకరిద్దామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తా నుండి పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వరకు వయోవృద్ధుల వాకతాన్ (ర్యాలీ) నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా పాల్గొని, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఈనెల 12 నుండి 19వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రాచీన కాలం నుండి భారత దేశ సంస్కృతిలో వయోవృద్ధులను గౌరవించడం మన సంస్కృతి అని,వారి పట్ల ప్రతి ఒక్కరూ మర్యాదగా ఉండేవారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో కూడా అలాగే వయోవృద్ధులను గౌరవించి వారిపట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. సమాజంలో వయోవృద్ధుల ప్రాముఖ్యత చాలా గొప్పదని, వారు దిశా నిర్దేశకులని తెలిపారు. అలాగే ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మన కుటుంబంలో ఉన్న వయోవృద్ధులను అనగా గ్రాండ్ పేరెంట్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారితో మర్యాదగా ఉండాలని, వారి అనుభవం పిల్లలకు చాలా స్ఫూర్తినిస్తుందని అన్నారు. ప్రస్తుతము వయోవృద్ధుల సమస్యలు మరియు పిల్లలు కొడుకులు కోడళ్ళు సరిగ్గా చూసుకోవట్లేదని, వారిని ఇబ్బందులకు గురి చేస్తూ కొట్టడం తిట్టడం ఆస్తులు లాక్కోవడం ఇలాంటి సమస్యలు మా దృష్టికి చాలా వస్తున్నాయని. వారి పట్ల ప్రత్యేక దృష్టి పెట్టామని, తల్లిదండ్రుల పోషణ మరియు సంక్షేమ చట్టం ప్రకారం బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటూ వారికి భరోసా కల్పిస్తున్నామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి.రాజమణి మాట్లాడుతూ, వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామని, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కొడుకులు కోడళ్ళు, కూతుళ్లకి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారి బాధ్యతల్ని గుర్తింప చేస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లా మొత్తంగా వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టము మరియు టోల్ ఫ్రీ నెంబర్ 14567 గురించి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి రాజమణి గారు, డి ఎం హెచ్ ఓ సాంబశివరావు, డీఈవో రంగయ్య నాయుడు, సి డి పి ఓ లు విద్య మధురిమ, దెబోరా సూపర్వైజర్లు, డిసిపిఓ ఉమా , సఖి అడ్మిన్ శ్రీలత జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది FRO , జిల్లా వయోవృద్ధుల కమిటీ మెంబర్స్ మల్లారెడ్డి, రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపల్ వీర ఉపేందర్ గారు, టీచర్స్, సిబ్బంది మరియు దాదాపు 150 మంది విద్యార్థులు, జిల్లాలోని పలు ఓల్డ్ ఏజ్ హెూమ్ నిర్వాహకులు,

వయోవృద్ధుల అసోసియేషన్ మెంబర్స్, వయోవృద్ధులు మొత్తం 250 మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవ వేడుకల నేపథ్యంలో జిల్లాస్థాయి ఐక్యత పాదయాత్ర విజయవంతం

**◆ దేశ ఐక్యతను ప్రతిబింబించేలా కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలకు అనుగుణంగా నేటి యువతరం ముందుకు సాగాలి,**

**◆ ఎంపీ డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్,**

**◆ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్,**

**◆ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**



నాగర్ కర్నూల్ నవంబర్ 15(వుదయం ప్రతినిధి): స్వాతంత్ర్య సమరయోధుడు భారత తొలి ఉప ప్రధానిగా, హెూమ్ మంత్రిగా దేశ స్వాతంత్ర్యానంతరం స్వదేశీ సంస్థాలను భారత యూనియన్లో విలీనం చేసిన ఉక్కు మనిషి, బర్డోలీ వీరుడు, ఇండియన్ బిస్మార్క్గా పేరు పొందిన వారు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ మహనీయుని ఆశయాలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని గుజరాత్ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి జిల్లా యువతకు పిలుపునిచ్చారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ ఏ జయంతిని సందర్భంగా ఐక్యత మార్చ్ ఘనంగా నిర్వహించారు. కేంద్ర యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ, మేరా యువభారత్, జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి యూనిటీ మార్చ్ పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గుజరాత్ ఎంపీ డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రచురణలో చేసి ప్రారంభించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్, బిర్సా ముండా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాగర్ కర్నూలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుండి అంబేద్కర్ విగ్రహం గుండా గాంధీ పార్క్ వరకు ఈ పాదయాత్ర సాగింది. జిల్లాస్థాయి పాదయాత్ర కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు జెండా ఊపి ప్రారంభించారు. ఎంపీ డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు,వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు. వందే మాతరం, 'జైహింద్' నినాదాలతో నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రం మార్మోగింది. ఈ సందర్భంగా గుజరాత్ రాజ్యసభ సభ్యులు, దేశ స్థాయి నుండి నాగర్ కర్నూల్ జిల్లాకు కేటాయించిన 150 యూనిటీ మార్చ్ పాదయాత్ర ముఖ్యఅతిథి డాక్టర్ పార్మాత్ జయంత్ సింగ్ విద్యార్థులు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ. నేడు త్రివేణి సంగమం లాంటి కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నామని, 150 వ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలు, గిరిజన ఆదివాసీల ఆరాధ్య దైవం బిర్సా ముండా 150 జయంతి ఉత్సవాలు, వందేమాతర గీతం 150 ఏళ్ల పూర్తి చేసుకున్న రచన కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నట్లు ఆయన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం యువతలో దేశభక్తి పెంపొందించేందుకు 'ఏక్ భారత్ ఆత్మనిర్బర్ భారత్' భాగంగా ఐక్యత మార్చ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. దేశ సమైక్యత వెనుక ఉన్న మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారత పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు. తాను సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మించిన స్థానం గుజరాత్ రాష్ట్రం నుంచి రావడం జరిగిందని, సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు కృషి చేశారని దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజల హృదయాలను ఏకం చేయాలని ఆలోచనతో దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దూర దృష్టితో ఆలోచన చేసి ఇండియన్ సర్వీసెస్ అధికార వ్యవస్థను ఏర్పాటు చేయడం వల్లనే నేడు ఐఏఎస్ లు, ఐపీఎస్ లు దేశ సమైక్యత అభివృద్ధికి నాంది పలుకుతున్నారని అధికారులకు స్వేచ్ఛ అందించి, ప్రజలకు నిష్పక్షపాతంగా వ్యవహరించేలా నిర్వహించేందుకు ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ తీసుకు వచ్చిన వ్యవస్థ అని ఆయన గుర్తు చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీక. 536 సంస్థానాలను ఏకం చేసి అఖండ భారతావనిని నిర్మించిన మహనీయుడు అని, హైదరాబాద్ సంస్థానం విలీనంలో కూడా ఆయన పాత్ర అమూల్యం అని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంగా విరజిల్లుతుందని కలెక్టర్ తెలిపారు.సర్దార్ పటేల్ సేవలు దేశ ఏకతకు ఆదర్శం. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకం అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. యువత ఆయన స్ఫూర్తిని ఆచరణలో పెట్టి దేశ సేవలో ముందుండాలని కలెక్టర్ బాధావత్ సంతోష్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.స్వాతంత్ర సమరయోధులు మహనీయుల ఆశయాలకు అనుగుణంగా యువతరం, విద్యార్థులు ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు అనేక రకాల పోరాటాలను నిర్వహించిన వ్యక్తి అని, అలాంటి మహనీయునికి గుజరాత్ రాష్ట్రంలో ఏర్పాటుచేసిన ఏక్తా విగ్రహాన్ని ఇటీవలే తాను సందర్శించానని అద్భుతమైన విగ్రహాన్ని ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీకి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.మహనీయుల స్ఫూర్తితోనే యువత ముందుకు వచ్చేలా తమ ఆలోచనలను ఆశయాలను ఆచరణలోకి తీసుకోవాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. విద్యార్థులు యువతతో దేశ ఐక్యత సమగ్రత మరియు భద్రతను కాపాడటానికి కృషి చేస్తానని రాష్ట్రీయ ఏక్తా దివాస్ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా యూత్ అధికారి కోట నాయక్, జిల్లా యువజన సర్వీసుల అధికారి సీతారాం నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, డిఎంహెచ్వో రవి నాయక్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జ్ఞాన శేఖర్, వివిధ శాఖల అధికారులు , ఇతర ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా డెయిరీ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**–ఇందిరా మహిళా డెయిరీ లబ్ధిదారుల ఎంపిక, నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర**




ఖమ్మం, నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరా మహిళా డెయిరీ రెండవ విడత లబ్ధిదారుల ఎంపిక, నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళా డెయిరీ మెరుగ్గా నిర్వహించేందుకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, మేనేజర్ లుగా ఎంబీఏ అభ్యర్థులను ఔట్ సోర్సింగ్ విధానంలో నియమించేందుకు వీలుగా అడ్మిన్ బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. భవిష్యత్తులో 5 వేల మంది లబ్ధిదారులకు 2 పశువుల చొప్పున 10 వేల పశువులు పంపిణీ చేసే నేపథ్యంలో దానికి అనుగుణంగా పాల కొనుగోలు, విక్రయం వంటి పనులను పర్యవేక్షించేందుకు కట్టుదిట్టమైన మేనేజ్మెంట్ సిద్ధం చేయాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎంపిడిఓలు జాగ్రత్తలు పాటించాలని, మనం సబ్సిడీ క్రింద అందించే పశువుల యూనిట్లు, ఇతర పరికరాలు ఎట్టి పరిస్థితుల్లో అమ్ముకునేందుకు, దుర్వినియోగంకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని,ప్రస్తుతం పశువుల యూనిట్ల పంపిణీ ప్రతి మండల పరిధిలో 50 మంది లబ్ధిదారుల చొప్పున ముందుగా ఎంపిక చేయాలని, పాల వ్యాపారంలో అనుభవం ఉన్న వారిని ఎంపిక చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని కలెక్టర్ తెలిపారు. పశువుల కొనుగోలులో ఎటువంటి తప్పులు జరిగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి క్లస్టర్ పరిధిలో అందించే వాహనాలు, సోలార్ షెడ్స్ పశువుల యూనిట్ లబ్ధిదారుల సంఖ్య సమానంగా ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు శిక్షణ కార్యక్రమం సైతం క్లస్టర్ వారీగా నిర్వహించాలని అన్నారు. పారదర్శకంగా నాణ్యమైన పశువులను కొనుగోలు చేసి ప్రాజెక్టు సక్సెస్ చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. పైరవీలకు తావు లేకుండా ఆసక్తి, అనుభవం ఉన్న లబ్ధిదారులను ముందుగా ఎంపిక చేసి పశువులు అప్పగించాలని, ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదారులు పశువులు అమ్మడానికి వీలు లేదని అన్నారు. పాడి పశువుల కోసం పశువుల షెడ్డు నిర్మించేలా చూడాలని, పశువుల షెడ్డు మీద సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేయాలని, దీనికి పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం అనుసంధానం చేయాలని, దీనిపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు. పాడి పశువుల కొనుగోలులో లబ్ధిదారులు కూడా భాగస్వామ్యం కావాలని, వారి అనుమతితోనే కొనుగోలు ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు పాడి పశువుల ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ అధికారులు పక్కాగా పర్యవేక్షించాలని, పశువులకు అవసరమైన ఆహారం ముందుగానే సిద్ధం చేసుకోవాలని, ప్రతి పశువుకు ట్యాగ్ తప్పనిసరిగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో రీసైక్లింగ్ కు ఆస్కారం ఉండవద్దని అన్నారు. పాడి పశువులు కొనుగోలు చేసే లబ్ధిదారులకు అందించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రతి వారం ఎక్కడి నుండి పాడి పశువులు కొనుగోలు చేయాలి, ఏ లబ్ధిదారులకు అందించాలి పకడ్బందీ షెడ్యూల్ రూపొందించాలని అన్నారు. మనం కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులు ముందుగానే పరీక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాడి పశువులకు అవసరమైన మేత కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, వీటి తయారీ కోసం నిరుపయోగంగా ఉన్న అసైన్డ్ ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని పశువుల మేతకు అవసరమైన గడ్డి పెంపకానికి వినియోగించాలని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో పాల డిమాండ్ ఎంత ఉంది, ఎక్కడ సరఫరా చేయొచ్చు వంటి అంశాలను పరిశీలించి మార్కెటింగ్ ప్రణాళిక తయారు చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి. ఓ. సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, ఈడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, మధిర నియోజకవర్గం ఎంపీడీఓలు, ఏపీఎంలు, డీపీఎంలు, డెయిరీ ఏపీఓ., అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభు ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్న గద్వాల సీఐ టి.శ్రీనివాసులు



గద్వాల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): గద్వాల పట్టణంలోని నది ఆగ్రహారం రొడ్డులో వెలసిన శ్రీశ్రీశ్రీ స్వయంభు ఆంజనేయ స్వామి భజన కార్యక్రమం శుక్రవారం మొదలై శనివారం రోజుతో ముగింపు అలాగే ఆంజనేయ స్వామికి అభిషేకం పల్లకి సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఆలయ కమిటి సభ్యులు ఈ సందర్భంగా స్వామి వారి అభిషేక కార్యక్రమంలో గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్ పాల్గొని స్వామి వారని దర్శించుకున్నారు అనంతరం ఆలయ అర్చకులు గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్ ను సన్మానించి తీర్థ,ప్రసాదాలు అందేజేశారు

# ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం అందించిన ఎమ్మెల్యే గద్వాల




నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల మండల పరిధిలోని రేకులపల్లి గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయ భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వం తరపున నష్టపరిహారంగా ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూములు కోల్పోతే రైతులకు నలుగురికి 15,14,667 రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం తరపున లబ్ధిదారులకు చెక్కులను అందించిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే మాట్లాడుతూ లోయర్ జూరాల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో కృష్ణమ్మ వరదలతో ముంపుకు గురైన రేకులపల్లి గ్రామం సమీపంలోని జెన్ కో దగ్గర 67 ఎకరాల వరకు రైతులు తమ భూములను కోల్పోవడం జరిగింది దాదాపుగా 46 మంది రైతులు తమ భూములను త్యాగం చేసి జెన్ కో లో విద్యుత్ ఉత్పత్తికి సహకరించినందుకే నేడు ప్రజలకు నాణ్య మైన కరెంటు సరఫరా కావడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు భూమిని ఎంతో పెద్ద మనసుతో ఆనాడు భూమిని ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది కావున జెన్ కో అధికారులతో పలుమార్లు కలిసి మాట్లాడి భూమిని కోల్పోయిన రైతులను ఆదుకోవాలని వారికి ఏదో రూపంలో ప్రభుత్వం వారికి నష్ట పరిహారం అందించాలని కోరడం జరిగింది ఈ మేరకు ప్రభుత్వం భూములు కోల్పోయిన రైతుకు ప్రతి ఎకరానికి ఏడు లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది ఏడు లక్షల రూపాయలు కూడా తక్కువని ప్రస్తుత భూమి విలువ ధర 30, 40 లక్షల రూపాయలు విక్రమం అవుతుంది. మీ త్యాగం ఎన్నటికీ ఎప్పటికీ మరువలేనని కొనియాడారు నేడు మూడో విడతలో భాగంలో రేకుల పల్లి గ్రామానికి చెందిన రైతులకు నలుగురికి అక్షరాల 15 లక్షల 14 వేల 667 రూపాయలు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించడం జరిగింది మీ త్యాగం వల్లనే నేడు విద్యుత్, సాగునీటి సరఫరా అవుతుందని కావున గద్వాల నియోజకవర్గ ప్రజల తరపున మీకు ధన్యవాదాలని రైతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు మాజీ కౌన్సిలర్ శ్రీను ముదిరాజ్ నాయకులు హనుమంతు రెడ్డి, గంట రమేష్ స్వామి నాగేంద్ర యాదవ్, లక్ష్మన్న, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు,ప్రగతికి మెట్లు :తహసీల్దార్ రాంబాబు



మధిర, నవంబర్15 (వుదయం ప్రతినిధి)శనివారం ఉదయం 11.00 గంటలకు షేర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ, మధిర నందు కళాశాలవైస్ ప్రిన్సిపాల్ శ్రీ లత అధ్యక్షతన జరిగిన సుస్థిర అభివృద్ధి కొరకు మొక్కల పెంపకం ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిధి రాంబాబు తహసీల్దార్ మధిర మాట్లాడుతూ ఢిల్లీ లాంటి నగరాలలో కాలుష్యం వలన ప్రజలు ఆక్సిజన్ తో ఇబ్బంది పడి ఆక్సిజన్ హబ్ వెళ్ళాలిసివస్తున్నది అందుకే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి గ్రీన్ మధిర చేద్దామని తెలిపారు. మరో ముఖ్య అతిధి రమేష్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ మధిర టౌన్ మాట్లాడుతూ గ్లోబల్ వామింగ్ లో ఉన్న ఇబ్బందులు తొలిగించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని, ప్లాస్టిక్ ను నిరోదించాలని కోరారు.మాధవరపు నాగేశ్వరావు రిటైర్డ్ ఎంపీడీఓ మాట్లాడుతూ చెట్లను నాటడం వలన పర్యావరమే కాకుండా వివిధ రకాల ఉపయోగాలు ఉన్నాయని పండ్లు, నీటిని అరికట్టడం,వైద్యానికి ఉపయోగం ఉన్నదని తెలిపారు. షేర్ సంస్థ డైరెక్టర్ గోపాలరెడ్డి మాట్లాడుతూ గ్రీన్ మధిరను చేయుటకు నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంటర్నెట్ ఎక్స్చేంజి, న్యూఢిల్లీ వారి సౌజన్యంతో మొక్కలు నాటడం వాటిని సంరక్షణ మరియు అవగాహనా, హైస్కూల్ స్థాయిలో వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతి ప్రదానం చేయుట కొరకు మధిర పట్టణ సామాజిక సేవకులు, పత్రిక ప్రతినిధులు అధికారులు,పట్టణ ప్రజలు పాల్గొని అభివృద్ధి చెందుతున్న మన మధిరను గ్రీన్ మధిరగా మార్చుదామని కోరారు. విజయకుమార్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మాట్లాడుతూ వర్షం సకాలంలో పడాలంటేమొక్కలు ఆధారం అని వర్షపు నీటిని భూమి కోత కాకుండా మొక్కలు కాపాడతాయని తెలిపారు తదనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేసి మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు షేర్ సిబ్బంది హనుమంతరావు,రామిరెడ్డి, గోపాలస్వామి, శ్రీకాంత్ పాల్గొని మొక్కలు నాటారు.

# కలెక్టరేట్లో భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి ఉత్సవాలు



నాగర్ కర్నూల్ నవంబర్ 15 (వుదయం ప్రతినిధి)కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా విద్యా పరంగా అభివృద్ధి చెందాలి గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు ఎంతో విలువలున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత గిరిజనుల అందరి పైనే ఉంటుందని, బిర్సా ముండా ఆశయాలు ఆదర్శాలను ముందుకు తీసుకో పోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంటుందని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు.శనివారం ధర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా గుజరాత్ లోని దేడియాపాడ నుండి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆయనకు నివాళులర్పించి, ప్రసంగించారు.ప్రధాని ప్రసంగ కార్యక్రమాన్ని ప్రత్యేక ప్రసారం ద్వారా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్, జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజన ఆదివాసి నాయకులు మహిళలు విద్యార్థులు తదితరులు ప్రధాని ప్రసంగాన్ని వీక్షించారు. అంతకు ముందు కలెక్టర్, అధికారులు గిరిజన సంఘాల నాయకులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ, గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవని, గిరిజనులు, బంజారాల ప్రాముఖ్యతను చాటే సాంస్కృతిక, సాంప్రదాయ కట్టుబాట్లు, ఆచారాలను కాపాడుకుంటూనే హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నవంబర్ 15 నాడు బిర్సా ముండా జయంతిని 'జన్ జాతీయ గౌరవ్ దివస్'గా ప్రకటిస్తూ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. విస్మృత పోరాట యోధుణ్ణి స్మరించుకోవడం, ఆదివాసీల్లో పోరాట భావాలను రగిలించిన తొలి వీరుడు బిర్సా ముండా అని కలెక్టర్ తెలిపారు. నాటి బెంగాల్ ప్రావిన్స్లోని బిహార్ (నేటి జార్ఖండ్) లో ఆదివాసీల రాజ్యాన్ని తేవటానికి సమరశంఖం పూరించాడు. ఆయన తన ఆదివాసీ ప్రజలకు 'రాణి రాజ్యానికి అంతం పలుకుదాం–మన రాజ్యాన్ని స్థాపిద్దాం' అనే నినాదం ఇచ్చాడు అని తెలిపారు. ఈ నినాదం ప్రజలను తిరుగుబాటు వైపుకు నడిపించిందన్నారు.ముండా తెగకు చెందిన సుగుణ, కార్మిహాలు దంపతులకు 1875 నవంబర్ 15న ఛోటానాగపూర్ సమీప చెల్కడ ప్రాంతంలోని బాబా గ్రామంలో ఆయన జన్మించాడు. ప్రాథమిక విద్యను కొద్దికాలం అభ్యసించిన తర్వాత ఒక జర్మన్ మిషనరీ స్కూల్లో చేరాడు. es పాఠశాలలో చేరాలంటే క్రైస్తవుడై ఉండాలన్న నిబంధన ఉండడం వల్ల ఆయన మత మార్పిడి చేసుకున్నాడు. అయితే కొన్నేళ్లలోనే స్కూల్ నుంచి బయటికి వచ్చి క్రైస్తవాన్ని త్యజించి తన సొంత ఆదివాసీ ఆచారాలనే ఆచరించడం ప్రారంభించాడు. ఆదివాసీలందరినీ స్థానిక విశ్వాసాలనే అనుసరించమని బోధించాడు. తాను తన జాతీయులను ఉద్ధరించడానికి అవతరించినట్లు ప్రకటించాడు. ఆయన బోధనలు ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేశాయని చెప్పారు.ముండా ప్రజలు ఆయన్ని దేవునిగా భావించి 'భగవాన్' అని పిలవడం ప్రారంభించారు. అయితే బిర్సా ముండాను అనుసరించనివారు ఊచకోతకు గురవుతారనే గాలివార్త ప్రచారంలోకి రావడంతో ఆయన్ని బ్రిటిష్వాళ్లు ఛోటానాగపూర్ ప్రాంతంలో 1895 ఆగస్టులో అరెస్ట్ చేసి రెండేళ్లకు పైగా జైల్లో ఉంచారు. దీంతో ఆయన విడుదల కోరుతూ జాతీయోద్యమకారులు పెద్దఎత్తున బ్రిటిషర్లపై ఒత్తిడి తెచ్చారు. ప్రభుత్వం ఎట్టకేలకు 1897 నవంబర్లో బిర్సాని విడుదల చేసిందని కలెక్టర్ చెప్పారు.ఆ రోజుల్లో బ్రిటిష్వాళ్లు, వాళ్ల తాబేదార్లు ఆదివాసీల సాగు భూములపై పన్నులు విధిస్తూ... వాటిని కట్టకపోతే ఆ భూములను జమీందారీ భూములుగా చాలా మంది మార్చేవారు. దీంతో అస్సాంలోని తేయాకు తోటల్లో కూలి పనుల కోసం వలస వెళ్లేవారు. దీన్ని గమనించిన బిర్సా ముండా వన జీవులందరినీ సమావేశపరిచి, బ్రిటిష్వాళ్లకు కప్పాలు కట్టవద్దనీ, వాళ్లను తరిమి కొట్టాలనీ పిలుపునిచ్చాడు.అలాంటి మహనీయుల ఆశయాలను గిరిజనులు ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ఈ తరం యువతపై ఉంటుందని కలెక్టర్ ఈ సందర్భంగా బిర్సా ముండా జీవిత గాధను సవివరంగా వివరించారు.నాగర్ కర్నూలు జిల్లాలోని గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలుపరుస్తున్న సంక్షేమ పథకాల ను ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి తీసుకువచ్చారు బిర్సా ముండా చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. వివిధ గిరిజన పాఠశాలలకు చెందిన విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో గిరిజన సంస్కృతి సంప్రదాయాలను ఉట్టిపడేలా నిర్వహించిన నృత్యాలు ప్రతి ఒక్కరిని ఆకర్షణగా నిలిచాయి.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అలంపూర్ ఎమ్మెల్యే



గద్వాల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) శనివారం రోజు అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండలం తిమ్మాపురం గ్రామంలో వడ్లు కొనుగోలు కేంద్రాన్ని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు. రైతులు పండించే వడ్లు మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఎమ్మెల్యే ఆరా తీశారు. రైతులకు ఉపయోగకరంగా ఈ కొనుగోలు కేంద్రం ఉపయోగపడాలని కొనుగోలు కేంద్రం అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టం వచ్చేలా కాకుండా లాభాలు వచ్చేలా దానికి అనుగుణంగా అధికారులు రైతులను సమన్వయం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ అధికారులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు



దమ్మపేట నవంబర్ 15 (వుదయం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ , మార్కెటింగ్ , కో ఆప్షన్ & టెక్స్టైల్స్ శాఖల మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా శనివారం అశ్వారావుపేట నియోజకవర్గంలోని వేడుకలు ఘనంగా నిర్వహించాన గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండలం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ముందుగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు, అనంతరం నాచారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవ చేయటం జరిగింది ఈ సందర్భంగా...ధాన్యం కొనుగోలులో రైతులకు ఎక్కడా కూడా ఇబ్బంది లేకుండా పంట కొనుగోలు చేస్తామని తెలియజేయడమైనది అంతరం రైతులతో కలిసి తుమ్మల పుట్టినరోజు కేక్ కట్ చేసి శుభకాంశాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్ద రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ హై స్కూల్లో నెహ్రూ జయంతి వేడుకలు



కోదాడ నవంబర్ 15(వుదయం)కోదాడ పట్టణంలోని స్థానిక శ్రీనివాస నగర్ నారాయణ హై స్కూల్లో భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ప్రిన్సిపాల్ నల్లమోతు హరిత. అనంతరం ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని చాటిచెప్పిన మహానుభావుడు జయంతి బాలల దినోత్సవం గా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా విద్యాపరమైన గిఫ్టులు అందించి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో వీరారెడ్డి అకడమిక్ డీన్ రమణయ్య, సెగ్మెంట్ హెడ్స్ సలీమా మీనా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

నారాయణపేట నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు అన్నారు. జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతము ఎఫ్ ఆర్ ఎస్ గురించి పదో తరగతి విద్యార్థులకు వివిధ సబ్జెక్టులకు సంబంధించినటువంటి సిలబస్ ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల లో మధ్యాహ్న భోజనమును పరిశీలించారు.

# తాగు నీరు లేక ఉప్పు నీరు తాగుతున్న కేసిరెడ్డిపల్లి ప్రజలు



మధిర, నవంబర్15 (వుదయం ప్రతినిధి)ఎర్రుపాలెం శివారు కేసిరెడ్డిపాలెం గ్రామంలో ఇంటింటి పరిశీలనలో తాగునీటి సమస్యలు భయంకర స్థాయిలో ఉన్నట్లు బయటపడింది. ఇనగాలి,రాజుదేవర్లపాడు,కట్లేరు మధ్య మిషన్ భగీరథ పైప్‌లైన్ జాయింట్ ఏడాదికి పైగా పాడై ఉన్నప్పటికీ అధికారులు ఎలాంటి మరమ్మతులు చేయకపోవడం వల్ల ఎర్రుపాలెం మండలంలోని కేసిరెడ్డిపల్లి, కచవరం, కొత్తపాలెం, కొత్తగోపారం, రామపురం, రెమిడిచర్ల సహా పలు గ్రామాలు తీవ్రమైన తాగునీటి దుర్భిక్షంతో అల్లాడుతున్నాయి.గ్రామస్థులు వేదన వ్యక్తం చేస్తూ తాగునీరు కోసం నాలుగు నుంచి ఐదు కిలోమీటర్ల దూరం వరకు వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి క్యాన్లలో నీరు మోసుకుని రావాల్సిన పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.దీనిని ఆసరాగా చేసుకుని తాగునీరు వ్యాపారం చేసే కొందరు ఇష్టానుసారంగా అధిక ధరలు వసూలు చేస్తున్నారని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కేసిరెడ్డిపల్లి గ్రామం అత్యంత దయనీయ స్థితిలో ఉంది.గ్రామంలో మూగ జీవాలు కూడా తాగడానికి ఇష్టపడని ఉప్పునీరు, ఫ్లోరైడ్ నీరు ప్రజలకు అందుతుంది.ఈ కలుషిత నీరు తాగడం వల్ల గర్భిణీ స్త్రీలు,చిన్నపిల్లలు చర్మవ్యాధులు,కీళ్ల నొప్పులు,అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామస్తులు రోజురోజుకు భయంతో,ఆందోళనతో జీవిస్తున్నారు.అధికారులు మాత్రం సంవత్సరకాలంగా ఈ సమస్యను పట్టించుకోకుండా చేతులు జోలికే పెట్టలేని పరిస్థితి.వెంటనే స్పందించి మిషన్ భగీరథ పైపులైన్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి తాగునీటి సమస్య నుండి ప్రజలను తప్పించాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. మరమ్మతులు పూర్తయ్యే వరకు గ్రామాలకి వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని ప్రజలు స్పష్టమైన డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకపోతే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించే హక్కు తమకు ఉందని గ్రామవాసులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ బాధలను వెల్లడించారు.

# వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో అవగాహన సమావేశంజిల్లా కలెక్టర్




గద్వాల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి)శనివారం కలెక్టర్ కార్యాలయంలోలోని సమావేశ మందిరంలో మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ ధికారులతో వరి, మొక్కజొన్న పత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించే విధంగా తీసుకోవాల్సిన చర్యల పట్ల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులకు నాణ్యత లేదని తిప్పి పంపే పరిస్థితి ఏర్పడకుండా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సీసీఐ నిబంధనల ప్రకారం తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల రైతులకు అవగాహన కల్పించాలని, రంగు మారిన పత్తి, తేమశాతం 8 నుండి 12 శాతం ఉండేలా చూసుకున్న పిదప పత్తి కొనుగోలు కేంద్రాలకు పంపించే విధంగా చూడాలన్నారు. నాణ్యతలేని పత్తిని సిసిఐ వారు తిరస్కరించడం వల్ల రైతులు అసౌకర్యానికి గురి అవుతున్నారని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం వర్షాలు కూడా తగ్గుముఖం పట్టినంతన వచ్చే రెండు నెలలు రైతులకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తగా కొనుగోలు ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు. మొక్కజొన్న సేకరణకు ఇప్పటికే మానపాడు, కృతూర్లవద్ద కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మొక్కజొన్న సేకరించడం జరుగుతుందని, మరో రెండు కొనుగోలు కేంద్రాలు రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు మొక్కజొన్న మద్దతు ధర క్వింటాలకు 2,400 అందించడం జరుగుతుందని, నిబంధనల ప్రకారం 14 శాతం తేమ ఉండేటట్లు చూడాలని సూచించారు. ప్రస్తుతం వరి కొనుగోలు సాఫీగా నిర్వహించడం జరుగుతుందన్నారు పత్తి, ధాన్యం సేకరణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించేది లేదన్నారు ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, వ్యవసాయ సహాయ సంచాలకులు సంగీత లక్ష్మి, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ బాషా, జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, మార్క్ ఫెడ్ డియం చంద్రమౌళి, వ్యవసాయ ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్ జగ్గు నాయక్, సీసీఐ ప్రతినిధి రాహుల్, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు

# వయోవృద్ధుల వారోత్సవాల ర్యాలీ




గద్వాల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లాలో శనివారం మహిళా శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గద్వాల రిటైర్డ్ ఎంప్లాయీస్ కార్యాలయం ప్రాంగణంలో వృద్ధుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ పౌరులకు ఉత్సాహాన్నిస్తూ క్యారమ్స్, చెస్ పాటల పోటీలు నిర్వహించగా వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు వయోవృద్ధుల సంక్షేమానికి అందరూ కలిసి పని చేయాలనే సందేశంతో పాటు, సీనియర్ సిటిజన్ల ఆరోగ్యం, శ్రేయస్సు, సామాజిక భాగస్వామ్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ర్యాలీ కూడా నిర్వహించినట్లు జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి సునంద తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సిబ్బంది, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం. లక్ష్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చక్రధర్, సభ్యులు బాలకృష్ణ రావు, బాలస్వామి తదితరులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ సందర్శించిన కలెక్టర్



నాగర్ కర్నూల్ నవంబర్ 15(వుదయం ప్రతినిధి)కలెక్టరేట్ సిబ్బంది, కలెక్టరేట్కు సందర్శనకు వచ్చే సందర్శకులకు రుచికరమైన, పరిశుభ్రత పాటించి నాణ్యమైన భోజనాన్ని అందించి, వారి మన్ననలు పొంది వ్యాపారాన్ని మరింతగా అభివృద్ధి పరుచుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులకు సూచించారు.జిల్లా సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు.క్యాంటీన్లో సమోసా, కాఫీ ని కలెక్టర్ స్వీకరించి,రుచి చూశారు.క్యాంటీన్ పరిసరాలను భోజనం కూరగాయల నాణ్యత ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించారు. కాంటీన్ ఎలా నడుస్తుందని, ఎంత మంది వస్తున్నారని క్యాంటీన్ నిర్వాహకులు అర్చన ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ అభివృద్ధికి ఇంకా ఏమిఅయినా అవసరాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్ లో జరిగే ప్రతి కార్యక్రమానికి మీ క్యాంటీన్ నుండే టీ, స్నాక్స్ సరఫరా చేస్తున్నారు కదా అని అడిగారు. బయటి హోటల్స్ కంటే రుచికరంగా భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు.ప్రతిరోజు రుచికరంగా, శుచికర వాతావరణంలో వంటలను వండి క్యాంటీన్ కి వచ్చే వారికి రుచిగా ఆస్వాదించేలా ఆహార పదార్థాలను అందించి, సిబ్బంది, కలెక్టరేట్ సందర్శకుల మన్ననలు పొంది క్యాంటీన్ వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని కలెక్టర్ కోరారు. సోమవారం నుండి చికెన్ బిర్యాని, చికెన్ కర్రీ ఇతర రుచికరమైన వంటలు అందుబాటులోకి తెస్తున్నట్లు క్యాంటీన్ నిర్వహకురాలు అర్చన కలెక్టర్కు వివరించారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, డిఆర్డిఏ డిపిఎం కృష్ణ, ఏపీఎం చారి తదితరులు ఉన్నారు.

# రాయపర్తిలో ముదిరాజ్ గోడపత్రిక ఆవిష్కరణ



రాయపర్తి నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలను గోడ పత్రికను తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో జిల్లా ఉపాధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్ మండల అధ్యక్షులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. శనివారం మండల కేంద్రంలో గోడపత్రిక ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ముదిరాజ్ జెండా ముదిరాజ్ ఆత్మగౌరవ ఎజెండా తెలంగాణ ముదిరాజ్ లు బి సి డి లో ఉన్న ముదిరాజులను బీసీఏలోకి మార్చాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. గౌడ కులస్తులకు నేతన్నలకు 50 సంవత్సరాల వృద్ధాప్య పింఛన్ లను ఇస్తున్న ప్రభుత్వాలు మత్స్యకారులకు 50 సంవత్సరాలకే వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలని కోరారు. తెలంగాణ మత్స్య శాఖకు 3000 కోట్లు కేటాయించి వివిధ పథకాల ద్వారా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని మత్స్యకారులకు ఎంత చేప పిల్లలకు బదులు సొసైటీలకు రైతు భరోసా డబ్బు కేటాయించి వారిని ఆర్థికంగా అభివృద్ధి పరచాలని వారు ప్రభుత్వానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కనుకుట్ల లక్ష్మీనారాయణ మండల ఉపాధ్యక్షులు కనుకుట్ల యాకయ్య ముదిరాజ్

# బాధిత కుటుంబాలను పరామర్శ

**- ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



రాయపర్తి నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): మండల కేంద్రంలో చిన్నల ఉప్పలయ్య తల్లి, ఆకారపు కమలమ్మ, వెండే వెంకన్న ల కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్'ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, ముద్రబోయిన సుధాకర్,చందు రామ్,ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసఫ్, మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఎండీ అక్బర్, చిన్నల ఉప్పలయ్య, పోగులకొండ వేణు, చందు మల్లేష్, గుడ్లు గురునాథం, ఎనగందుల యాదగిరి, బల్లెం యాదగిరి, చందు లక్ష్మన్, కుంట రాంబాబు, నారగోని సామ్ ప్రసాద్, కాస్రబోయిన సంబరాజ్, భోజ్య నాయక్, మైస వెంకటేశం, ఎండీ యకూబ్, గారే విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు



అన్నపురెడ్డిపల్లి,నవంబర్ 15: ( వృదయం ప్రతినిధి): ఆదివాసి గిరిజన పోరాటయోధుడు బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని భారత ప్రభుత్వం ప్రకటించిన జనజాతి గౌరవ దివస్ కార్యక్రమం వేడుకలు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. అన్నపురెడ్డిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కావూరి సీత మహాలక్ష్మి, ఆధ్వర్యంలో శనివారం భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు ర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... భగవాన్ బిర్సా ముండా భూస్వాములు, పెట్టుబడి దారీ వ్యవస్థ పై అలుపెరుగని పోరాటం చేశారని, ఆదివాసుల సాంస్కృతిక సంప్రదాయాలను పరిరక్షించడం కోసం నిరంతరం కృషి చేశారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. బిర్స ముండా చిత్రపటానికి నివాళు లు మర్రిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీ డి బాలాజీ ఆధ్వర్యంలో బిర్స ముండా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జిపి సెక్రెటరీ మాట్లాడుతూ..దేశ స్వాతంత్ర్య కోసం, ఆదివాసీల స్వయం పాలన కోసం పోరాడుతూ బ్రిటీషు వారి నిర్బంధం లో జైలులో విషాహారం ద్వారా 24 సంవత్సరాల వయస్సులో వీరమరణం పొందారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కుంజా వెంకటేష్ దొర, స్కూల్ హెచ్ఎం కాక రమాదేవి, ఇనపనూరి రమాదేవి, మెచ్చు నరసమ్మ టీచర్లు,కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# కలెక్టరేట్లో.. లిసె న్ టు చిల్డ్రన్ పై అవగాహన సదస్సు



మహబూబ్ నగర్ నవంబర్ 15 (వృదయం ప్రతినీధి) జిల్లాలో ఈ నెల 20 న అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా యూనిసెఫ్ సహకారం తో ప్రయోగాత్మకంగా లిసెన్ టు చిల్డ్రన్ అనే కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సమావేశ మందిరం లో జిల్లా అధికారులకు,మండల విద్యా శాఖ అధికారులు,మండల ప్రత్యేక అధికారులకు టీచర్ లు,మహిళా, శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ లు,సి.డి.పి. ఓ.లు,పంచాయతీ కార్యదర్శులు,కార్మిక శాఖ అధికారులకు లిసెన్ టు చిల్డ్రన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలలకు హక్కులు ఉంటాయని,బాలలు నుండి వినడం ద్వారా వారి అభిప్రాయాలను, ఎదురయ్యే సమస్యలను గుర్తించి క్రోడీకరించి, విశ్లేషణ చేసి మహిళా,శిశు,సంక్షేమ శాఖ,పోలీస్,వైద్య ఆరోగ్య శాఖ ,విద్యా శాఖ,పంచాయతీ ,ఇతర శాఖల సమన్వయంతో వాటిని పరిష్కరించి బాలల హక్కుల రక్షణ, వేధింపుల నుండి రక్షణ,అన్ని విధాలుగా వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 17 మండలాల్లో,మూడు మున్సిపాలిటీల్లో 20 చోట్ల ఈ నెల 20 న లిసెన్ టు చిల్డ్రన్ కార్యక్రమం ను నిర్వహించుటకు మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ,పంచాయతీ శాఖ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి మండలం,మున్సిపాలిటీలో 60 మంది పిల్లలను వయస్సు ఆధారంగా 12 నుండి 15 సంవత్సరం మధ్య వయస్సు కలిగిన బాలురు 15 మంది ఒక గ్రూప్,బాలికలు 15 మంది ఒక గ్రూప్,16 నుండి 18 సంవత్సరం వయస్సు కలిగిన బాలురు 15 మంది ఒక గ్రూప్,బాలికలు 15 మంది ఒక గ్రూప్ మొత్తం 4 గ్రూపు లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రూప్ కు టీచర్ లు ముగ్గురు సంధాన కర్తలుగా వ్యవహరిస్తారని,పంచాయతీ కార్యదర్శులు,మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులూ,మండలం లోని అధికారులు,ఇతర శాఖలు కూడా పాల్గొంటారని తెలిపారు. గ్రూపులో బడి లో లేని పిల్లలు,ప్రత్యేక అవసరాలు గల పిల్లలు,అనాథలు,వలస పిల్లలు అన్ని రకాల పిల్లలతో ఏర్పాటు చేయాలని సూచించారు. సంధాన కర్తలు వారికి స్నేహ పూర్వకంగా కార్యక్రమం ఉద్దేశం వివరించి వారికి ప్రశ్నల రూపంలో ఇచ్చి వారి నుండి అభిప్రాయాలు,సూచనలు,సమస్యలు వినాలని తెలిపారు. ఇందులో మహిళా శిశు ,సంక్షేమ,శాఖ,విద్యా శాఖ,పంచాయతీ శాఖలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. లిసెన్ టు చిల్డ్రన్ కార్యక్రమంపై యూనిసెఫ్ కన్సల్టెంట్ డా.ఫిలిప్స్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం కాదని,దృక్పథం అని అన్నారు పిల్లలు కూడా వ్యక్తులేనని,వారి అభిప్రాయాలు స్వీకరించే ప్రక్రియ, పిల్లలు ఇచ్చే సమాచారం అమూల్యమైనది అన్నారు. పిల్లలు చెపితే వింటున్నాం వారి అనుభవాలు,సంధానకర్తల టి పంచుకుంటారు. కార్యక్రమం ఏ విధంగా నిర్వహించాలి వారితో ఎలా స్నేహ పూర్వక వాతావరణం లో వారి నుండి ఏ విధంగా అభిప్రాయాలు,సూచనలు,మంచి,చెడు పరిస్థితులు,ఏమి కోరుకుంటున్నారు తదితర విషయాలు వారి నుండీ ఎలా స్వీకరించాలి అవగాహన కలిగించారు. మహబూబ్ నగర్ లో జిల్లాలో ఈ కార్యక్రమం తర్వాత పిల్లల కేంద్రిత పరిపాలన కు నాంది పలుకుతుంది అన్నారు. సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా,జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్,జిల్లా పంచాయతీ అధికారి నిఖిల తదితరులు పాల్గొన్నారు

# శివరామ క్షేత్ర ఆలయ మెయింటెనెన్స్ కమిటీ ఎన్నిక

**ఆలయ నిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజేశ్వర్ రావు.**



ఖానాపురం, నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): మండలంలోని ధర్మారావుపేట గ్రామంలోని శివరామ క్షేత్ర ఆలయ మెయింటెనెన్స్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శివరామ క్షేత్ర ఆలయ నిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షుడు నడిపెల్లి రాజేశ్వర్ రావు తెలిపారు. శివరామ క్షేత్రం ఆలయం మెయింటెనెన్స్ కమిటీ అధ్యక్షుడు కోదాటి వెంకటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి పల్లెపాటి పెద్ద సంపత్ రావు, కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి వసంతారావు, పోల్సాని సంపత్ రావు, కోదాటి విద్యాసాగర్ రావు, కత్తుల సంపత్ రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు..



రాయపర్తి నవంబర్ 15(వృదయం ప్రతినిధి): బాలల దినోత్సవం పురస్కరించుకొని కాట్రపల్లి సెయింట్ మేరీ హై స్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల మేనేజ్మెంట్ కే వెంకట్ రెడ్డి, పి రవిన రాజ్, వి రమేష్, ఆర్ సుధాకర్ లు, కరస్పాండెంట్ శిబూపాల్ మాట్లాడుతూ విద్యార్థులే దేశానికి వెన్నుముక లాంటి వారిని రేపటి భావి భారత పౌరులని అందరూ సన్మార్గం లో నడిచి దేశ భవిష్యత్తుకు తోడ్పడాలన్నారు. అలాగే విద్యార్థులను గైడ్ చేసిన టీచర్లను టీచర్లుగా వ్యవహరించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ సి ఓ ప్రవీణ్ దినేష్ ప్రధానోపాధ్యాయులు కే సోమన్న ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ



ఖానాపురం, నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మొలకల సాయిలు ఇటీవలే అనారోగ్యంతో మృతి చందగా మృతుని కుటుంబాని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి ఉమ్మడి జిల్లా మాజి ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ మృతుని కుటుంబానికి పంపించిన 50 కేజీల బియ్యాన్ని అందజేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె యాకూబ్ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాస ప్రవీణ్, వేల్పుల లింగయ్య, సుదగాని మురళి, చీమల సత్యం, సోమారపు రవి, బత్తిని శాంతికుమార్, చెడిపాక వెంకన్న, వినోద్, సాంబయ్య, అశోక్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర సాధన తోనే ఉత్తమ ఫలితాలు.



గద్వాల నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఆదేశాల మేరకు శనివారం గద్వాలలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని, నిరంతరం సాధన చేస్తేనే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక అన్నారు పదో తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అనుకున్న లక్ష్యాలు నెరవేర్చుకునేందుకు ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా నిరుత్సాహపడకుండా ధైర్యంగా ముందుకెళ్ళినప్పుడే విజయం లభిస్తుందన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నత స్థానాలకు చేరుకొని సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపును పొందాలని సూచించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. స్టోర్ రూమ్, వంటగదిని తనిఖీ చేసి మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని పాఠశాల సిబ్బందికి తెలియజేశారు

# రాగంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కల నెరవేరుతుంది

**-ఆదర్శ గ్రామంలోని ఐదు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు పూర్తి.**

**-అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై ప్రత్యేక చొరవ.**

**-ఫైనల్ బిల్లు ప్రొసీడింగును లబ్ధిదారునికి అందజేసిన ఎంపీడీవో అద్వైత.**



ఖానాపురం, నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): మండలంలోని ఆదర్శ గ్రామమైన రాగంపేట గ్రామంలోని ఐదు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు ఎంపీడీవో వనపర్తి అద్వైత తెలిపారు. ఆదర్శ గ్రామమైన రాగంపేట గ్రామంలోని ఇందిరమ్మ పథకంలో నూతనంగా నిర్మించుకున్న ఇండ్లను శనివారం ఎంపీడీవో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇందిరమ్మ ఇండ్ల ఫైనల్ బిల్ లక్ష రూపాయల ప్రొసీడింగ్ ను ఇంటి యజమానురాలు కుందనపెల్లి మాధవిసంపత్ కు ఎంపీడీవో అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఆదర్శ గ్రామంలోని మొత్తం 61 మంది ఇండ్లు కావాలని దరఖాస్తు చేసుకోగా 61 ఇండ్లు మంజూరు కాగా 16 మంది ముందుకు వచ్చి ఇండ్లను నిర్మించుకుంటున్నారని తెలుపుతూ, 16 ఇందిరమ్మ ఇండ్లలో ఐదు ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, నాలుగు ఇండ్ల నిర్మాణాలు స్లాబ్ వేశారని తెలుపుతూ, మిగిలినవి ఏడు ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలుపుతూ, పూర్తయిన 5 ఇండ్లలో లబ్ధిదారులు మంచి రోజులు పోతున్నాయని ఉద్దేశంతో పాలు పొంగించుకున్నట్లు తెలుపుతూ, అధికారికంగా ఇంకా ప్రారంభించలేదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులను ప్రతిరోజు మానిటరింగ్ చేస్తున్న హౌసింగ్, ఏఈని, పంచాయతీ కార్యదర్శిని ఎంపీడీవో అభినందించారు. ఇదే స్ఫూర్తితో మండలంలోని 20 గ్రామపంచాయతీల పరిధిలోని మొదటి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి అయ్యే విధంగా ప్రతిరోజు ఆయా గ్రామాల కార్యదర్శిలు హౌసింగ్ అధికారులు లబ్ధిదారులను ప్రతిరోజు మానిటరింగ్ చేస

# అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు



అన్నపురెడ్డిపల్లి నవంబర్ 15: (వృదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ , మార్కెటింగ్ , కో ఆపరేటర్ %డ% టెక్స్టైల్స్ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పుట్టినరోజు సందర్భంగా శనివారం అన్నపురెడ్డిపల్లి మండలంలో వేడుకలు నిర్వహించాన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, అన్నపురెడ్డిపల్లి మండలం ప్రధాన సెంటర్లో పార్టీ శ్రేణులతో కలిసి ముందుగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాణాసంచే కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు బానోతు భీముడు మండల అధ్యక్షులు యాద వెంకన్న కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా పుల్లయ్య రంజాన్, వెంకన్న, దారా ప్రదీప్ కృష్ణ, దోసపాటి శంకర్రావు, పుల్లారావు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# రాజీమార్గమే రాజా మార్గం

**-ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ చైర్మన్**

**-డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ టి రమాకాంత్**




నాగర్ కర్నూల్ నవంబర్ 15 (వృదయం ప్రతినిధి) రాజీ మార్గమే రాజా మార్గమని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ చైర్మన్ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ టి రమాకాంత్ అన్నారు రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం నాడు స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి రమాకాంత్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ చైర్మన్ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ హాజరై మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గమని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని కోర్టు ప్రాంగణాల్లో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది అని అన్నారు ఈ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోదగిన అన్ని క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు ,కుటుంబ కేసులు, మోటారు వాహన యాక్సిడెంట్ కేసులు ,భూ వివాద కేసులు ,బ్యాంకు కేసులు పరిష్కరించుకోవచ్చు అన్నారు ఈ స్పెషల్ లోక్ అదాలత్ లో 200 పెండింగ్ కేసులు పరిష్కారమయ్యాయి అన్నారు నసీమ సుల్తాన - స్పెషల్ సెషన్స్ జడ్జ్ పోక్సో కోర్ట్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా ఇరువర్గాలకు సమయం మరియు డబ్బు ఆదా అవుతాయి అని అన్నారు. అదేవిధంగా స్పెషల్ లోక్ అదాలత్ సందర్భంగా లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫైర్ డిపార్ట్మెంట్ వారితో పాఠశాల విద్యార్థినిలకు ఫైర్ సేఫ్టీ గురించి అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థినిలకు ప్రత్యక్షంగా ఫైర్ సేఫ్టీకి సంబంధించిన కృత్యాలను చేసి చూపించారు. అదేవిధంగా జడ్పి హై స్కూల్ గర్ల్స్ నాగర్ కర్నూల్ పాఠశాల విద్యార్థినిలకు శానిటరీ నాప్కిన్ వెండింగ్ మిషన్, వాలీబాల్, చెస్ బోర్డ్ ,సానిటరీ పాడ్స్, అదేవిధంగా 100 అయిదు రూపాయల కాయిన్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి కి అందించడం జరిగింది .వీటిని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి కాంత్ రావు డొనేట్ చేయడం జరిగింది. వచ్చేనెల 13 వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రమాకాంత్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో శృతిదూత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, ఎన్ శ్రీనిధి సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్,రవి కాంత్ రావు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, వెంకటేశ్వర్లు అడిషనల్ ఎస్పీ, శ్రీనివాసులు డిఎస్పి, ఆర్టీసీ మేనేజర్ యాదయ్య ,స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కృష్ణమూర్తి ,నాగర్ కర్నూల్ ఎంఈఓ భాస్కర్ రెడ్డి, న్యాయవాదులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహేష్, టీచర్లు ,విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

# బాల్యవివాహాల నివారణ చట్టంపై అవగాహన



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 15(వృదయం ప్రతినిధి): మేడిపల్లి ఆశ్రమ పాఠశాలలో శనివారం బాల్యవివాహాల నివారణ చట్టంపై మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ అధికారి మల్లేశ్వరి మాట్లాడుతూ బాల్యవివాహాలు తీవ్రమైన సామాజిక సమస్య అని, చిన్నారుల భవిష్యత్తును దెబ్బతీసే చర్య అని పేర్కొన్నారు. చట్ట ప్రకారం బాల్యవివాహాలు నేరమని, వాటిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు వివరించారు. అలాగే చిన్నారులు ఏదేని ప్రమాదంలో ఉన్నప్పుడు లేదా సహాయం అవసరం ఉన్నప్పుడు సంప్రదించేందుకు 1098 చిన్నారుల సహాయ టోల్ ఫ్రీ నంబర్ పై పూర్తి సమాచారం అందించారు. ఏవైనా సమస్యలు, వేధింపులు లేదా అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే 1098 కు కాల్ చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సందేహాలను తీర్చారు. విద్య, భద్రత, ఆరోగ్యం వంటి అంశాలపై వారికి అవగాహన కల్పించారు. చిన్నారుల హక్కుల పరిరక్షణలో సమాజం మొత్తం కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సిడిపిఓ రాధిక, సిహెచ్ఎల్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి, అనూష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# బిజినెస్




## కుప్పకూలిన క్రిప్టో మార్కెట్..

క్రిప్టో కరెన్సీ గురించి తెలిసే ఉంటుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారుల్ని విశేషంగా ఆకట్టుకుంది. దీనిని భౌతికంగా అందుబాటులో లేని వర్చువల్ లేదా డిజిటల్ కరెన్సీగా చెప్పొచ్చు.ఇది పూర్తిగా ఎలక్ట్రానిక్ రూపంలోనే అందుబాటులో ఉంటుంది. సెంట్రల్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వాలు వంటి వాటి నియంత్రణలో కూడా ఉండదు. ఇది ఇంకా బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఆధారంగా పనిచేస్తుంది. ఈ బిట్ కాయిన్ ధర గత కొన్నేళ్లలో విపరీతంగా పెరిగింది. భారత కరెన్సీలో చూస్తే గత నెలలోనే (అక్టోబర్ 6న) ఇది రూ. 1.10 కోట్లు కూడా దాటింది. అక్కడి నుంచి ఇప్పుడు భారీగా పతనం అవుతోంది. ఇవాళ శుక్రవారం రోజు కూడా ధర ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ఇందులో ఇన్వెస్ట్ చేసిన వారు నష్టపోతున్నారని చెప్పొచ్చు. తీవ్రమైన అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో బిట్ కాయిన్ ధర ఇవాళ 4 శాతానికిపైగా పడిపోయి లక్ష డాలర్ల దిగువకు చేరింది. ప్రస్తుతం వార్త రాసే సమయంలో (నవంబర్ 14 రాత్రి 8.30 గంటలకు) ఇది 95 వేల డాలర్ల స్థాయిలో కదలాడుతోంది. భారత కరెన్సీలో చూస్తే ఇది ఒక్కరోజులోనే రికార్డు స్థాయిలో రూ. 4 లక్షలకు పైగా తగ్గి రూ. 84 లక్షల స్థాయిలో ఉంది. అక్టోబర్ 6న గరిష్ఠాల దగ్గర్నుంచి చూస్తే ఇది ఏకంగా రూ. 25 లక్షలకు పైగా పడిపోయింది. మే నెల తర్వాత బిట్ కాయిన్‌కు ఇదే




కనిష్ట ధర. అంటే 6 నెలల కనిష్టానికి పడిపోయిందని చెప్పొచ్చు. ఇక క్రిప్టో మార్కెట్లో చూస్తే అక్టోబర్ ప్రారంభం నుంచి ఏకంగా రూ. 450 బిలియన్ డాలర్లకుపైగా (రూ. 40 లక్షల కోట్ల వరకు) ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది. అంతకుముందు అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి గెలిచిన తర్వాత బిట్ కాయిన్ ధర విపరీతంగా పెరిగింది. స్పాట్ బిట్ కాయిన్ ఈటీఎఫ్ ల నుంచి 278 మిలియన్ డాలర్ల నిధులు బయటికి పోవడం క్రిప్టో మార్కెట్‌పై ఒత్తిడి పెంచడంతో బిట్ కాయిన్ ధర భారీగా తగ్గుముఖం పట్టింది. ప్రాఫిట్ బుకింగ్‌కు పాల్పడటం కూడా ధర భారీగా తగ్గేందుకు కారణమైంది. ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి మరో ప్రధాన కారణంగా నిలిచింది. యూఎస్ ఫెడరల్ రిజర్వ్.. వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు తగ్గుముఖం పట్టాయి. రేట్ల తగ్గింపునకు మరికొంత కాలం పట్టొచ్చని ఫెడ్ అధికారులు కామెంట్స్ చేశారు. దీంతో బిట్ కాయిన్ ధర భారీగా తగ్గింది. యూఎస్ ఈక్విటీ మార్కెట్లలో అస్థిరత సహా కీలక ఆర్థిక నివేదికలు ఆలస్యం కావడం వల్ల కూడా.. పెట్టుబడిదారులు ఎక్కువ రిస్క్ ఉండే ఆస్తుల నుంచి తమ నిధుల్ని ఉపసంహరించుకుంటున్నారు.

## రూ.76,248 కోట్లకు టీఎంపీవీఎల్ లాభం

టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ ఏకీకృత ఖాతాల ప్రకారం సెప్టెంబరు త్రైమాసికంలో రూ.76,248 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. బ్రిటిష్ అనుబంధ సంస్థ జేఎల్ఆర్‌పై సైబర్ దాడి కారణంగా కార్యకలాపాలు ఆగడం ప్రధాన కారణం. 2024-25 ఇదే మూడు నెలల్లో లాభం రూ.3,521 కోట్లుగా ఉంది. ఈసారి జేఎల్ఆర్ కార్యకలాపాల నిలిపివేత వల్ల రూ.82,600 కోట్ల లాభం వచ్చిందని ఎక్స్ఛేంజీలకిచ్చిన సమాచారంలో కంపెనీ తెలిపింది. వాణిజ్య వాహనాల వ్యాపార విభజన, బదిలీ వల్ల వచ్చిన లాభం కూడా ఇందులో ఉంది. కార్యకలాపాల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం రూ.83,656 కోట్ల నుంచి రూ.72,349 కోట్లకు తగ్గింది. తగ్గిన జేఎల్ఆర్ ఆదాయం : జేఎల్ఆర్ ఆదాయం 24.3% తగ్గి 4.9 బిలియన్ పౌండ్ల (దాదాపు రూ.57,200 కోట్ల)కు చేరుకుంది. సైబర్ దాడితో జేఎల్ఆర్ ఆర్థిక అంశాలపై ప్రభావం పడింది. ఎబిట్ మార్జిన్ -8.6 శాతంగా నమోదైంది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో టాటా ప్యాసింజరు వాహన వ్యాపార ఆదాయం 15.6% వృద్ధితో రూ.13,500 కోట్లకు చేరుకుంది. ప్యాసింజరు వాహనాలు (పీవీ), విద్యుత్‌వాహనాల(ఈవీ) అమ్మకాలు 10.8% పెరిగి 1,44,500 యూనిట్లకు చేరాయి. సైబర్ దాడుల వల్ల జేఎల్ఆర్ వినియోగదార్ల సమాచారం లీక్ అయ్యే అవకాశంపై ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇచ్చినట్లు టాటా మోటార్స్ గ్రూప్ సీఎఫ్ఓ పీబీ బాలాజీ తెలిపారు. ఈఏడాది ఆగస్టులో సైబర్ దాడులు జరగడంతో జేఎల్ఆర్ ప్లాంట్లలో తయారీ నిలిపేసిన సంగతి తెలిసిందే.



## వైద్య ప్రమాణాలను మెరుగుపర్చండి



అన్ని దవాఖానలు, బీమా సంస్థలు వైద్య ప్రమాణాలను మెరుగుపర్చాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచించింది. దేశంలోని ప్రముఖ దవాఖానలు, ప్రధాన బీమా సంస్థల ప్రతినిధుల తోపాటు, జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్, భారతీయ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ అసోసియేషన్‌తో ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అధ్యక్షతన గురువారం ఓ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య క్లెయిమ్‌ల ఎక్స్ఛేంజ్‌ను వేగవంతం చేయడం, నగదురహిత క్లెయిమ్‌ల ప్రక్రియ సజావుగా సాగేలా చూడటంతోపాటు, కామన్ ఎంపానెల్‌మెంట్ నిబంధనల్ని పాటిస్తూ ప్రామాణిక వైద్యచికిత్స ప్రోటోకాల్స్‌ను రూపొందించాలని ఆయా ప్రతినిధులకు నాగరాజు సూచించినట్టు శుక్రవారం ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. వైద్య రంగంలో పెరుగుతున్న ఖర్చులు, ప్రీమియం ధరలపైనా చర్చ జరిగింది. ఈ క్రమంలోనే ఆరోగ్య సంరక్షణ సేవలు అందరికీ అందుబాటు ధరల్లో లభించేందుకు కృషి చేయాలని ఫైనాన్స్ మినిస్ట్రీ కోరింది. ఆరోగ్య బీమా పాలసీదారులకు పారదర్శక, ప్రభావవంతమైన సేవలు అందించాలని బీమా సంస్థలకు నాగరాజు సూచించారు. దవాఖానలు, బీమా సంస్థలు పరస్పర సహకారంతో పనిచేయాలని కూడా కోరారు.

## యాపిల్‌ను వీడనున్న టిమ్ కుక్..



ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థ, ఐఫోన్ తయారీ దిగ్గజం యాపిల్ ను టిమ్ కుక్ త్వరలోనే వీడే అవకాశం కనిపిస్తోంది. టిమ్ కుక్ ఈ నెలలో 65 ఏళ్లు పూర్తి చేసుకోబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన యాపిల్ సీఈవో బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు తెలుస్తోంది. దీంతో టిమ్ కుక్ తర్వాత యాపిల్‌కు తదుపరి సీఈవో ఎవరు? అన్న చర్చ మొదలైంది. టిమ్ కుక్ వారసుడిగా ఎవరు రానున్నారు..? అన్న అంశం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో సీఈవో రేసులో సంస్థలో పనిచేస్తున్న జాన్ టర్నస్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. జాన్ ప్రస్తుతం యాపిల్‌లో హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ విభాగంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. టిమ్ కుక్ తర్వాత ఆ అత్యున్నత పదవిని చేపట్టబోయే వ్యక్తి జాన్ టర్నస్‌గా ప్రచారం జరుగుతోంది. జాన్ దాదాపు 24 సంవత్సరాలుగా యాపిల్‌లో ఉంటూ.. కీలక పదవులను చేపట్టారు. ప్రస్తుతం ఆయన వయసు 50 ఏళ్లు. యాపిల్ సీఈవోగా బాధ్యతలు తీసుకున్నప్పుడు టిక్ కుక్ వయసు కూడా 50 సంవత్సరాలే. 2011లో టిమ్ కుక్ యాపిల్ సీఈవోగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి సంస్థను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడంలో ఎంతో కృషి చేశారు. ఆయన నాయకత్వంలో కంపెనీ తన ఉత్పత్తి శ్రేణిని భారీగా విస్తరించింది. టిమ్ కుక్ యాపిల్ ఆపరేషనల్ మాస్టర్ మైండ్ అయితే.. జాన్ టర్నస్ హార్డ్‌వేర్ ఆర్కిటెక్ట్. టర్నస్ 2001 లో యాపిల్‌లో చేరారు. ఆయనకు టిమ్ కుక్ దగ్గర మంచి పేరు ఉంది. అయితే సీఈవో బాధ్యతల నుంచి వైదొలిగే అంశం గురించి టిమ్ కుక్ ఇప్పటివరకు ఎలాంటి ప్రస్తావన చేయలేదు.

## జీరోకమీషన్ మోడల్ తీసుకొచ్చిన ఫ్లిప్‌కార్ట్

దేశీయ ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ కీలక ప్రకటన చేసింది. రూ. 1,000 కంటే తక్కువఖరీదైన అన్ని ఉత్పత్తులపై జీరో కమిషన్ మోడల్ అందిస్తున్నట్టు శుక్రవారం వెల్లడించింది.ఫ్లిప్‌కార్ట్‌తో పాటుదాని అనుబంధ కంపెనీ షాప్సీ ప్లాట్‌ఫామ్‌కు కూడా వర్తిస్తుందని స్పష్టం చేసింది. షాప్సీ ప్లాట్‌ఫామ్‌లో ఏ ఉత్పత్తి కొనుగోలు చేసినా జీరో కమిషన్ అమలవుతుందని పేర్కొంది. దీనివల్ల తమ కస్టమర్లకు సరసమైన ధరలో ఉత్పత్తులను అందించాలని భావిస్తున్నామని, అంతే కాకుండా ఈ అప్‌డేట్ చేసిన స్ట్రక్చర్ కారణంగా వ్యాపార నిర్వహణ ఖర్చులు 30 శాతం మేర తగ్గుతాయని ఫ్లిప్‌కార్ట్ అభిప్రాయపడింది. దేశీయ ఎంఎస్ఎంఈ రంగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుతం దేశ జీడీపీలో దాదాపు 30 శాతం ఈ రంగం వాటాయే ఉంది. స్థానికంగా వృద్ధి చెందుతున్న బ్రాండ్లు మరింత నమ్మకంతో డిజిటల్ ఎకానమీలోకి అడుగు పెట్టేందుకు ఈ విధానం ఊతమిస్తుంది. కస్టమర్లకు చౌక ధరలకే ఉత్పత్తులు లభిస్తాయని ఫ్లిప్‌కార్ట్ సీనియర్ వైస్-ప్రెసిడెంట్ సాకేత్ చౌదరీ పేర్కొన్నారు.





## డిజిటల్ డేటాకు మరింత రక్షణ.. డీపీడీపీ నిబంధనలు నోటిఫై చేసిన కేంద్రం

ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో సమాచారమే అత్యంత కీలకం. ఒకరి వ్యక్తిగత వివరాలు తెలిస్తే చాలు సైబర్ మోసగాళ్లు బురిడి కొట్టించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారు. పూర్తిగా డేటాపై ఆధారపడి జీవిస్తున్న ప్రపంచంలో వ్యక్తుల సమాచారానికి ప్రాధాన్యత ఇస్తూ కేంద్రప్రభుత్వం 'డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ (డీపీడీపీ)'ను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి శుక్రవారం ప్రభుత్వం నిబంధనలను విడుదల చేసింది. ఈ చట్టం చాలా కఠినంగా ఉండనుంది. వ్యక్తిగత సమాచారం లీక్ చేసిన కంపెనీలకు ఏకంగా రూ.250 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. తాజాగా నోటిఫై చేసిన నిబంధనల ప్రకారం, దేశంలో 2 కోట్లకు పైగా నమోదిత వినియోగదారులను కలిగి ఉన్న ఈ-కామర్స్ కంపెనీలు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు, 50 లక్షలకు పైగా నమోదిత వినియోగదారులను కలిగి ఉన్న ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు తమ యూజర్లు మూడేళ్లుగా లాగ్-ఇన్ అవ్వకపోవడం లేదా సేవలను ఉపయోగించకపోతే వారి వ్యక్తిగత డేటాను తొలగించాలని ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. వారి వ్యక్తిగత డేటా తొలగిస్తున్నట్టుగా కంపెనీలు తమ యూజర్లకు 48 గంటల ముందు సమాచారమివ్వాలి. కంపెనీలు తాము ఏ డేటాను, ఎందుకు సేకరిస్తారనే విషయాన్ని యూజర్లకు స్పష్టంగా తెలియజేయాలి. స్పష్టమైన అనుమతిని పొందాలి. యూజర్లు ఎప్పుడైనా తమ అనుమతిని ఉపసంహరించుకునే వీలుంటుంది. ఈ అంశంపై ఫిర్యాదు చేయాలనుకుంటే నలుగురు సభ్యులతో న్యూఢిల్లీ కేంద్రంగా ఆన్‌లైన్ ద్వారా పనిచేసే డేటా ప్రొటెక్షన్ బోర్డ్ (డీపీబీ)కి ఫిర్యాదు చేయవచ్చు. చట్ట ప్రకారం అవసరమైతే తప్ప, కంపెనీలు ఇకపై అవసరం లేనప్పుడు వ్యక్తిగత డేటాను తొలగించాలి. ఒకవేళ డేటా ఉల్లంఘన జరిగితే, కంపెనీలు యూజర్లకు, డీపీబీకి 72 గంటల్లోపు తెలియజేయాలి. డేటా లీక్ గురించి, దాని ప్రభావంపై వివరణ ఇవ్వాలి. యూజర్లు సురక్షితంగా ఉండటానికి తీసుకోవలసిన చర్యలను వివరించాలి.



## మ్యాక్స్‌వెల్ కు బిగ్ షాక్.. పంజాబ్ కింగ్స్ సంచలన నిర్ణయం!




ఐపీఎల్ ఫ్రాంచైజీ పంజాబ్ కింగ్స్ స్టార్ ఆటగాడు గ్లెన్ మ్యాక్స్‌వెల్‌ను రిటైన్ చేయకుండా విడుదల చేసి అభిమానులను ఆశ్చర్యపరిచింది. మ్యాక్స్‌వెల్‌తో పాటు ఆరోన్ హార్డీ, కుల్‌దీప్ సేన్, విష్ణు వినోద్‌లను కూడా జట్టు వదిలించుకుంది.ఒకప్పుడు తన విధ్వంసకర బ్యాటింగ్‌తో బౌలర్లను బెంబేలెత్తించిన మ్యాక్సీ గత కొన్ని సీజన్లలో ఆకట్టుకోలేకపోయాడు. ఈ నిర్ణయం జట్టు వ్యూహంలో మార్పులకు సంకేతమని విశ్లేషకులు భావిస్తున్నారు. 2025 ఐపీఎల్ సీజన్‌లో మ్యాక్స్‌వెల్ ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేకపోవడం గమనార్హం. 7 మ్యాచ్‌లలో కేవలం 47 పరుగులు మాత్రమే చేయగలిగాడు, ఇది అతని పేలవ ఫామ్‌ను సూచిస్తుంది. గతంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లలో చెలరేగిన మ్యాక్సీ ఇటీవలి కాలంలో స్థిరత్వం కోల్పోయాడు. ఈ నేపథ్యంలో, పంజాబ్ కింగ్స్ అతనిని భారంగా భావించినట్లు సమాచారం.మ్యాక్స్‌వెల్ విడుదల ఐపీఎల్ వేలంలో కొత్త డైనమిక్స్‌ను తీసుకురానుంది. అతని అనుభవం, ఆల్‌రౌండ్ సామర్థ్యాలు ఇతర జట్లను ఆకర్షించే అవకాశం ఉంది. అయితే, అతను మళ్లీ ఫామ్‌లోకి రాగలడా అనే ప్రశ్న అభిమానులను వెంటాడుతోంది. ఈ నిర్ణయం మ్యాక్స్‌వెల్ కెరీర్‌లో కీలక మలుపుగా మారవచ్చని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.పంజాబ్ కింగ్స్ ఈ సంచలన నిర్ణయంతో జట్టులో యువ ఆటగాళ్లకు అవకాశాలు కల్పించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. గత సీజన్లలో ప్లే ఆఫ్స్‌కు చేరుకోలేకపోయిన పంజాబ్, ఈసారి బలమైన జట్టును నిర్మించేందుకు సన్నద్ధమవుతోంది. మ్యాక్స్‌వెల్ లాంటి సీనియర్ ఆటగాడిని వదిలించుకోవడం రిస్క్ అయినప్పటికీ, ఇది జట్టు భవిష్యత్తు వ్యూహంలో భాగమని ఫ్రాంచైజీ వర్గాలు సూచిస్తున్నాయి.

## భారత పేసర్ బుమ్రా బౌలింగ్‌పై డేల్ స్టెయిన్ ప్రశంసలు

భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాపై దక్షిణాఫ్రికా దిగ్గజ బౌలర్ డేల్ స్టెయిన్ ప్రశంసల వర్షం కురిపించాడు. భారత్-దక్షిణాఫ్రికా తొలి టెస్టులో బుమ్రా (5/27) ప్రదర్శన అద్భుతమని, ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై ఎలా బౌలింగ్ చేయాలో అతడు చేసి చూపించాడని కొనియాడాడు. బుమ్రా బౌలింగ్ శైలి ఈ పిచ్‌పై రాణించాలనుకునే బౌలర్లందరికీ ఒక 'బ్లూప్రింట్' లాంటిదని అభిప్రాయపడ్డాడు. బుమ్రా ధాటికి తొలి ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా కేవలం 159 పరుగులకే కుప్పకూలిన విషయం తెలిసిందే.జియోస్టార్ 'క్రికెట్ లైవ్' కార్యక్రమంలో స్టెయిన్ మాట్లాడుతూ బుమ్రా కేవలం వికెట్లు తీయడం వల్లే కాదు, అతడు బంతులు వేసిన విధానాన్ని గమనిస్తే అదే సరైన పద్ధతి అని అర్థమవుతుంది. షార్ట్ పిచ్ బంతులు వేయకుండా, హాఫ్ వాలీలు విసరకుండా,




వికెట్లను లక్ష్యంగా చేసుకుని బౌలింగ్ చేశాడు. దక్షిణాఫ్రికా బౌలర్లు కూడా ఇదే ప్రణాళికను అనుసరిస్తే ఫలితం ఉంటుంది అని విశ్లేషించాడు.బుమ్రా పేరు వింటేనే బ్యాటర్లలో ఒక రకమైన భయం ఉంటుంది. అతడి స్పెల్‌ను ఎలాగైనా ఎదుర్కొని, వికెట్ ఇవ్వకూడదని ప్రయత్నిస్తారు. కానీ అతడు ప్రతి స్పెల్‌లో కీలక వికెట్లు తీసి ఇతర బౌలర్లకు అండగా నిలుస్తాడు. కేవలం బంతి వేసే విధానమే కాదు, అతడి పేరుకే వికెట్లు పడతాయి అని స్టెయిన్ పేర్కొన్నాడు.మరో పేసర్ మహ్మద్ సిరాజ్ పైనా స్టెయిన్ ప్రశంసలు కురిపించాడు.సిరాజ్ ఎప్పుడూ ఉత్సాహంగా ఉంటాడు. కెప్టెన్ బంతి ఇచ్చిన ప్రతిసారీ తన పూర్తి సామర్థ్యంతో బౌలింగ్ చేస్తాడు. ఈ మ్యాచ్‌లో ఒక ఎండ్ నుంచి సహకారం లభించకపోయినా, మరో ఎండ్‌కు మారి రివర్స్ స్వింగ్‌తో రెండు వికెట్లు తీశాడు. అతడి పోరాట పటిమ, గుండె ధైర్యమే అతడిని ప్రత్యేకంగా నిలుపుతాయి అని స్టెయిన్ వివరించాడు.

## రెండో టెస్టుకూ రబడ డౌటే



భారత పర్యటన ఆరంభ పోరులోనే దక్షిణాఫ్రికాకు పెద్ద షాక్ తగిలింది. ట్రైనింగ్ సెషన్‌లో గాయపడిన ప్రధాన పేసర్ కగిసో రబడ తొలి టెస్టుకు దూరమయ్యాడు.పక్కటెముకల గాయంతో అందుబాటులో లేని స్పీడ్‌స్టర్ రెండో మ్యాచ్‌లోనూ ఆడడం సందేహమే అనిపిస్తోంది. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్న రబడ కోలుకునేందుకు సమయం పట్టనుంది. దాంతో.. గువాహటి మ్యాచ్‌లోపు ఈ పేస్ గన్ ఫిట్‌నెస్ సాధించాలని సఫారీ టీమ్ గట్టిగా కోరుకుంటోంది. ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతున్న మొదటి టెస్టుకు దూరమైన రబడ ఆరోగ్యం గురించి టీమ్ మేనేజర్ మాట్లాడాడు. 'మంగళవారం తొలి శిక్షణ శిబిరంలో రబడ గాయపడ్డాడు. బుధవారం ఉదయం అతడికి స్కానింగ్ పరీక్షలు జరిపాం. గురువారం రబడకు ఫిట్‌నెస్ టెస్టు జరిపాం. కానీ, అతడు సౌకర్యంగా కనిపించలేదు. కాబట్టే మొదటి టెస్టుకు అతడిని తీసుకోలేదు. ప్రస్తుతం రబడను వైద్యులు పర్యవేక్షిస్తున్నారు. మా జట్టుకు ప్రధాన అస్త్రమైన అతడు రెండో టెస్టులోపు కోలుకుంటాడని ఆశిస్తున్నా' అని సఫారీ టీమ్ మేనేజర్ వెల్లడించాడు.

### అదరగొట్టిన ఇషా.. వరల్డ్ చాంపియన్‌షిప్‌లో పతకం కైవసం


భారత షూటర్, తెలంగాణకు చెందిన ఇషా సింగ్ గురి అదిరింది. వరల్డ్ షూటింగ్ చాంపియన్ షిప్‌లో తొలిసారిగా వ్యక్తిగత విభాగంలో పతకాన్ని గెలిచింది. ఈజిప్ట్‌లో జరుగుతున్న టోర్నీలో ఇషా మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో బ్రాంజ్ మెడల్ సాధించింది.



ఫైనల్‌లో 30 పాయింట్స్ తో మూడో స్థానం నిలిచింది. కొరియాకు చెందిన జియిన్ యాంగ్(40) గోల్డ్ మెడల్, చైనా షూటర్ క్వియాన్‌జున్ యావో(38) సిల్వర్ మెడల్ సాధించారు. మరోవైపు పారిస్ ఒలింపిక్స్ డబుల్ మెడలిస్ట్ మను బాకర్ పతకం గెలవలేకపోయింది. 23 స్కోరుతో 5వ స్థానంతో సరిపెట్టింది. ఇషాకు వరల్డ్ చాంపియన్‌షిప్‌లో వ్యక్తిగత విభాగంలో ఇదే తొలి మెడల్ అయినప్పటికీ టీమ్ ఈవెంట్‌లో మాత్రం ఇప్పటికే ఆమె ఖాతాలో రెండు బంగారు పతకాలు ఉన్నాయి. 2023 ఎడిషన్‌లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్, మహిళల టీమ్ ఈవెంట్లలో ఆమె గోల్డ్ మెడల్ సాధించింది.

## వైభవ్ సూర్యవంశీ ఊచకోత

ఆసియాకప్ రైజింగ్ స్టార్స్ 2025లో యంగ్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ .. యూఏఈ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో 32 బంతుల్లోనే శతక్కొట్టాడు.ఏడాపెడా ఫోర్లు, సిక్సర్లతో స్టేడియాన్ని హోరెత్తించాడు. ఆసియా రైజింగ్ స్టార్స్ 2025లో భాగంగా జరుగుతున్న తొలి మ్యాచ్‌లోనే అతడు ఈ ఫీట్ సాధించాడు. మొత్తంగా 42 బంతుల్లో 144 రన్స్ స్కోరు చేశాడు. ఇందులో 15 సిక్స్‌లు, 11 ఫోర్లు ఉన్నాయి. వైభవ్ విధ్వంసంతో ఈ మ్యాచ్‌లో భారత్ భారీ స్కోరు చేసింది. 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 297 పరుగులు చేసింది. ఇదివరకు ఐపీఎల్‌లో విధ్వంసం సృష్టించిన వైభవ్.. ఇతర టోర్నీల్లోనూ అదే జోరు కొనసాగిస్తున్నాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ జితేశ్ శర్మ తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ప్రియాన్ష్ ఆర్యతో కలిసి బ్యాటింగ్ ప్రారంభించిన వైభవ్.. పెను విధ్వంసం సృష్టించాడు. ఓ పక్క మిగతా బ్యాటర్లు ఔట్ అవుతున్నా.. అతడు మాత్రం ఆగలేదు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. ఆయాన్ ఖాన్ వేసిన మూడో ఓవర్‌లో వరుసగా 4, 6, 6 బాదేసిన 14 ఏళ్ల వైభవ్.. ఆ తర్వాత జవదుల్లా బౌలింగ్‌లో మూడు ఫోర్లు, ఓ సిక్స్ రాబట్టాడు. రోహిద్ ఖాన్ వేసిన ఆరో ఓవర్‌లో రెండు బౌండరీలు కొట్టి.. 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్క్ అందుకున్నాడు. హాఫ్ సెంచరీ తర్వాత కూడా వైభవ్ జోరు కొనసాగించాడు. ఫరాజుద్దీన్ బౌలింగ్‌లో వరుసగా 4, 6, 4 కొట్టాడు. ఆ తర్వాతి ఓవర్‌లో హ్యాట్రిక్ సిక్స్‌లు బాది.. 98 పరుగులకు చేరుకున్నాడు. ముహమ్మద్ అర్ఫాన్ వేసిన పదో ఓవర్‌లో మరో ఫోర్ కొట్టి.. 32 బంతుల్లో మూడంకెల మార్కు చేరుకున్నాడు. ఆ తర్వాత కూడా జోరు కొనసాగించిన అతడు.. చివరకు 12.3 ఓవర్ల వద్ద మూడో వికెట్‌గా ఔట్ అయ్యాడు. అప్పటికి భారత్ స్కోరు 195/3 కావడం గమనార్హం. మొత్తంగా ఈ మ్యాచ్‌లో అతడు 42 బంతుల్లో 144 పరుగులు స్కోరు చేశాడు. కెప్టెన్ జితేశ్ శర్మ సైతం మెరుపులు మెరిపించాడు.



# చక్కని ఆరోగ్యం

## దంతాల సంరక్షణ ఇలా...

జగిత్యాల నవంబర్ 14 (శ్రీనివాస్ వుదయం ప్రతినిధి) నోరు మంచిదయితే ఊరు మంచిదయితుందో లేదో కానీ మన నోరు శుభ్రంగా ఉంటే మాత్రం ఆరోగ్యం ఖచ్చితంగా ఉంటుంది అందుకే దంతాల విషయంలో చాలా కేర్ తీసుకోవాల్సి ఉంటుంది బ్రషింగ్ శ్రద్ధగా సరైన పద్ధతిలో చేయాలి ఆదరా బాధరగా చేయకూడదు అన్ని వర్గాల ప్రజల్లో ప్రజా దంత వైద్యునిగా పేరొందిన జగిత్యాల జిల్లా కేంద్రంలోని అభిషేక్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్య శాల డెంటల్ సర్జన్ ఇంప్లాంటాలజిస్ట్ డాక్టర్ హరి విక్రమ్ దంత వ్యాధులపై సందేహాలు సమాధానాలు ఇలా వివరించారు

***మొదట్లోనే గుర్తించాలి***..పంటినొప్పి చిగుళ్ల లోంచి రక్తం రావడం సమస్య లను లైట్ గా తీసుకోవద్దు ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా దంత వైద్యుడిని సంప్రదించాలి మనం నోరారా నవ్వాలన్నా ఆహారం సరిగా నములాలన్నా ఆఖరికి స్పష్టంగా మాట్లాడాలన్నా దంతాలు ఆరోగ్యంగా ఉండాలి

***పిప్పి పన్ను***... పైకి కనిపించకుండా పిప్పి పన్ను పెట్టె భాధ మామూలు గా ఉండదు పిప్పి పన్ను అనేది ఒక రకమైన చిగుళ్ల వ్యాధి మెల్ల మెల్లగా అన్ని దంతాల మీద ప్రభావం చూపిస్తుంది పళ్ళు ఊడిపోయే 90 శాతం మంది లో ఇదే కారణం అవుతుంది ఉదయం సాయంత్రం బ్రష్ చేసుకోక పోతే నోట్లో ఉండే బ్యాక్టీరియా తయారవుతుంది ధీంతోనే పిప్పి పన్నులు తయారవుతాయి మొదటి దశలో గుర్తిస్తే సిమెంట్ ఫిల్ చేస్తే సరిపోతుంది ఆలస్యం చేస్తే తొలగించాల్సి వస్తుంది

***జింజివైటిస్*** ...చిగుర్ల చివరలు ఎర్రగా అయి కొద్దిగా వాపు కనిపిస్తుంది భాధ పెట్టె నొప్పి ఉండదు ఈ స్టేజి లో డాక్టర్ ను కలిస్తే ఇబ్బంది పెద్దగా కాకుండా చూసుకోవచ్చు.

***ఫిరియో డాంటైటీస్***....ఈ దశలో చిగుళ్ల నుంచి రక్తం ఎక్కువ కనిపిస్తుంది పళ్ళ మద్య సందులు వస్తాయి చిగురు వాసి నొప్పిగా ఉంటుంది పళ్ళు బాగా వదులు అవుతాయి ఆహారం నములడం కష్టంగా ఉంటుంది అంటే సమస్య పంటి బేస్ వరకు పాకిందని అర్థం

మొదటి స్టేజి లోనే చికిత్స తీసుకుంటే సమస్య ను అరికట్టవచ్చు.

***డెంటల్ ఇంప్లాంట్స్***...డెంటల్ ఇంప్లాంట్స్ అంటే పక్క పళ్ళను వేటినీ ముట్టుకోవాల్సిన అవసరం లేకుండా పన్ను ఊడిన చోటనే కొత్త గా కృత్తిమ దంతాన్ని అమర్చే సమర్థ విధానం ఇందులో దంతం ఊడిన ప్రదేశం లో ఎముక లోకి ఒక మర సీల వంటి ఇంప్లాంట్ ను బిగించి అది స్థిరంగా కుదురుకున్న తరువాత దాని మీద దంతాన్ని అమర్చడం చూడడానికి ఇది అచ్చం ఒరిజినల్ పన్ను లాగే ఉంటుంది ఒక సారి ఇంప్లాంట్ అమరిస్తే తీసి పెట్టికోవడం వంటి ఇబ్బందులు ఏమీ ఉండవు అందుకే ఇంప్లాంట్ ప్రక్రియ కు ఆదరణ పెరిగింది.

***సీనియర్ సిటిజెన్స్ కు జాగ్రత్తలు***...వృద్ధాప్యం వచ్చిన తరువాత దంతాల






సమస్యలు పట్టించుకోక పోవడంతోనే పళ్ళు ఊడిపోతాయి విటమిన్ డి లోపం వల్ల కూడా దంతాలు చిగుళ్ళు దెబ్బ తింటాయి బ్లడ్ క్యాన్సర్ బోన్ క్యా న్సర్ లను కూడా దంతాల సమస్య తోనే ముందుగా తెలుసు కుంటే చికిత్స పొందే వీలుంటుంది వదు లైన దంతా లను కూడా గట్టిగా చేసుకునే చికిత్స ఉంది గుట్కా పాన్ పొగాకు ఉత్పత్తు లను మానివేస్తే నోటి క్యా న్సర్ రాకుండా చూసుకోవాలి ఆల్కహాల్ తో పాటు తీసుకునే శీతల పానీయాలు జంక్ ఫుడ్ కూడా ప్రమాదమేనని డాక్టర్ హరి విక్రమ్ వివరించారు.

## ఈ గింజలు నానబెట్టి నీళ్లు తాగుతున్నారా?

మెంతి గింజలను సుగంధ ద్రవ్యాల మాదిరి వంటల్లోనూ ఉపయోగిస్తారు. అందుకే ప్రతి ఇంటి వంగ గదిలో ఇవి ఉంటాయి. మెంతులు ఆహార రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. మహిళల ముఖ్యంగా మెంతి గింజలు నానబెట్టిన నీళ్లు పలు ఆరోగ్య సమస్యల నివారణకు భలేగా ఉపయోగపడతాయి. మెంతుల్లోని ఫైటోఈస్ట్రోజెన్ భాగాలు మహిళల హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. మెంతి గింజలు క్రమరహిత పీరియడ్స్, మూడ్ స్వింగ్స్ కి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. మెంతులు రుతుక్రమంలో వచ్చే అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తాయి. మెంతులు శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి తలనొప్పి, కడుపునొప్పి నుంచి కూడా ఉపశమనం కలిగిస్తాయి.



మెంతులు పాలిచ్చే మహిళలు తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. మెంతులు కడుపు నిండిన అనుభూతిని కలిగించడంలో సహాయపడతాయి. జీవక్రియను పెంచుతాయి. తద్వారా బరువు నియంత్రణలో సహాయపడతాయి. మెంతుల్లోని యాంటీఆక్సిడెంట్లు చర్మ కాంతిని పెంచుతాయి. మొటిమలను తగ్గిస్తాయి. జుట్టు రాలడం, చుండ్రును తగ్గిస్తాయి. మెంతి గింజలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయి. ఇవి రక్తంలో చక్కెరను సమతుల్యం చేయడానికి సహాయపడతాయి. ఇది పిసిఎస్ఒ లో ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. మెంతుల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఆమ్లత్వం, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి.

## చలి కాలంలో జామ తినొచ్చా!

పండ్లు మన ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో అందరికీ తెలిసిందే. ప్రతి పండు మన ఆరోగ్యానికి ఎంతో కొంత ఖచ్చితంగా మేలు చేస్తుంది. అందుకే చాలామంది తమ రోజును పండ్లతో ప్రారంభిస్తారు. దాదాపు అన్ని పండ్లు ఆరోగ్యానికి అనేక విధాలుగా ప్రయోజనాలను అందిస్తాయి. ఇందులో ముఖ్యమైన పండ్లలో జామ ఒకటి.. పండ్లు మన ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో అందరికీ తెలిసిందే. ప్రతి పండు మన ఆరోగ్యానికి ఎంతో కొంత ఖచ్చితంగా మేలు చేస్తుంది. అందుకే చాలామంది తమ రోజును పండ్లతో ప్రారంభిస్తారు. దాదాపు అన్ని పండ్లు ఆరోగ్యానికి అనేక విధాలుగా ప్రయోజనాలను అందిస్తాయి. ఇందులో ముఖ్యమైన పండ్లలో జామ ఒకటి. జామ రుచికి భలేగా ఉంటుంది. ఇందులో విటమిన్ సి, ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు ఎ, బి6, ఫోలేట్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. జామలో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇది శీతాకాలంలో రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. ఇది జలుబు, దగ్గు వంటి ఇతర ఇన్ఫెక్షన్ల నుంచి కూడా మిమ్మల్ని రక్షిస్తుంది. జామలో ఉండే పొటాషియం, ఫైబర్ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి రక్తపోటు, చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. జామలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచదు. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచి ఎంపిక. జామలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం కలిగించి ప్రేగులను శుభ్రపరచడంలో సహాయపడుతుంది.



## రెగ్యులర్‌గా కాఫీ తాగొచ్చా?



కాఫీని ఇష్టపడని వారు ఎవరుంటారు. చాలా మందికి కాఫీ అంటే చాలా ఇష్టం.. ప్రతి రోజూ ఎంతో ఇష్టంగా కాఫీ తాగుతుంటారు. మరీ ముఖ్యం గా కొంత మందికి ఉదయం లేచిన వెంటనే కప్పు కాఫీ తాగనిదే అసలు ఆ రోజే గడవనట్లు ఉంటుంది అంటుం టారు. ఇంకొంత మంది మధ్యాహ్నం తాగుతుంటారు. అయితే అసలు కాఫీ ఏ టైమ్ లో తాగాలి. కాఫీ అంటే చాలా మందికి ఇష్టం. కొందరు రోజులో ఒకసారి కాఫీ తాగితే, మరికొందరు కనీసం రోజులో రెండు లేదా మూడు సార్లు ఎంతో ఇష్టంగా కాఫీ తాగుతుంటారు. అయితే తాజాగా కాఫీ గురించి వైద్యులు షాకింగ్ విషయాలు వెల్లడించారు. కాఫీ లో కెఫిన్ ఎక్కువగా ఉంటుందన్న విషయం తెలిసిందే. అయితే ఇది మన శరీరంలోకి వెళ్లడానికి దాదాపు 20 నిమిషాలు పడుతుందంట. అలాగే కాఫీ తాగడం వలన చురుకుదనం పెరగడమే కాకుండా అనేక ప్రయోజనాలు ఉన్నయాంట. అయితే కొంత మంది చాలా ఇష్టంగా మధ్యాహ్నం కాఫీ తాగుతుంటారు. అయితే ఇది ఆరోగ్యానికి మంచిదే అంటున్నారు వైద్యులు. ఎందుకంటే. చాలా మందికి తిన్న తర్వాత ఎక్కువగా నిద్ర వస్తుంటుంది. కాఫీతో ద్రాక్ష పండు, నారింజ వంటి సిట్రస్ పండ్లను కలపవద్దు. అలా చేయడం వల్ల శరీరంలో ఆమ్లత్వం పెరుగుతుంది. ఇది జీర్ణ సమస్యలను కూడా కలిగిస్తుంది. అలాగే మీరు ఎప్పుడైనా ఎర్ర మాంసం తింటే, పొరపాటున కాఫీ తాగకూడదు. దీనివల్ల మాంసం జీర్ణం కావడం ఆలస్యం అవు తుంది. ఎర్ర మాంసం ఐరన్ శోషణలో కూడా సమస్యలు వస్తాయి. కాఫీ తాగడం వల్ల మైండ్ ఫ్రెష్‌గా ఉంటుంది. అంతే కాకుండా దాని వలన మూడ్ సెట్ అవుతుంది. మూడ్ ఆఫ్‌కు కాఫీ మంచి ఔషధంగా పని చేస్తుంది. చాలా మంది డల్‌గా ఉంటూ ఉంటారు. ఆ సమయంలో చిన్న కప్పు కాఫీ తాగినా కూడా మూడ్ సెట్ అవుతుంది. అంతే కాకుండా అది చాలా ఉత్సాహంగా ఉంటుందంట. కాఫీ ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. దాదాపు ప్రతి ఇంట్లో కాఫీ లేకుండా ఒక్క రోజు కూడా గడవదు. చాలా మందికి ఉదయం నిద్రలేచిన వెంటనే కాఫీ తాగే అలవాటు ఉంటుంది. అయితే చక్కెర, పాలు లేకుండా బ్లాక్ కాఫీ తాగాలని పోషకాహార నిపుణులు సిఫార్సు చేస్తున్నారు.

## బీపీ ఉన్న వారు అల్లం టీ తాగవచ్చా?

టీ అంటే ఇష్టపడని వారు ఎవరుంటారు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా టీ తాగుతుంటారు. ఇక శీతాకాలం వస్తే చాలు , ఎక్కువ మంది అల్లం టీ తాగడానికి ఎక్కువ ఆసక్తి చూపుతారు. అయితే అల్లం టీ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది చలికాలంలో వచ్చే దగ్గు, జులుబు, గొంతు నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగేలా చేస్తుంది. టీ అంటే ఇష్టపడని వారు ఎవరుంటారు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా టీ తాగుతుంటారు. ఇక శీతాకాలం వస్తే చాలు , ఎక్కువ మంది అల్లం టీ తాగడానికి ఎక్కువ ఆసక్తి చూపుతారు. అయితే అల్లం టీ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది చలికాలంలో వచ్చే దగ్గు, జులుబు, గొంతు నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగేలా చేస్తుంది. అందుకే చాలా మంది దీనిని ఎక్కువ తాగుతారు. అయితే కొందరిలో ఒక పెద్ద డౌట్ ఉంటుంది. అది ఏమిటంటే? బీపీ ఉన్న వారు అల్లం టీ తాగవచ్చునా? లేదా ఇది తాగడం వలన ఏవైనా సమస్యలు తలెత్తుతాయా? ఈ మధ్య కాలంలో చాలా మంది అధిక రక్తపోటు సమస్యలతో బాధపడుతున్నారు. దీంతో వీరు అల్లం టీ తాగే విషయంలో కాస్త గందరగోళానికి గురి అవుతుంటారు. కొందరేమో అల్లం టీ తాగడానికి ఇంట్రెస్ట్ చూపితే, మరికొంత మంది మాత్రం అల్లం టీకి చాలా దూరం ఉంటారు. మరి అసలు అధిక రక్తపోటుతో బాధపడే వారు అల్లం టీ తాగవచ్చా? దీని గురించి ఆరోగ్య నిపుణులు ఏమంటున్నారంటే? నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ఓ అధ్యయనం చేసింది. దానిలో అల్లం టీ ఆరోగ్యానికి చాలా మంచిదని వెల్లడైనట్లు సమాచారం. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ 18 సంవత్సరాలు పైబడిన5వేల మందిని తీసుకొని అందులో అల్లం, టీ తాగని వారిని, అల్లం టీ తాగావారిపై కొన్ని రోజుల పాటు పరీక్షలు చేయగా అందులో అల్లం టీ తాగే



వారికే మంచి ఫలితం లభించిందంట. అల్లం టీ తాగని వారితో పోలీస్తే , అల్లం టీ తాగేవారిలో అధిక రక్తపోటు దాదాపు 8.4% తగ్గినట్లు వారు తెలిపారు. అందువలన అధిక రక్తపోటు సమస్యతో బాధపడే వారు అల్లం టీ తాగడం ఆరోగ్యానికి మంచిదంట. కానీ దీనిని అతిగా తీసుకోకూడదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అయితే అల్లం టీ ప్రత్యేకంగా తాగాల్సిన పని లేదు, అల్లాన్ని కొద్ది మొత్తంలో ఏ రూపంలో తీసుకున్నా అది శరీరానికి మేలు చేస్తుందంట. అల్లం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. వ్యాధి నిరోధక సమ్మేళనాలు ఇందులో ఎక్కువగా ఉంటాయి.

## 60 ఏళ్లలోనూ యవ్వనంగా కనిపించాలా?

దానిమ్మ తినడం ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. చాలా మంది దానిమ్మ జ్యూస్ కూడా తాగడానికి ఇష్టపడతారు. అంతేకాకుండా ఇది మన చర్మానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇందులోని పోషకాలు వృద్ధాప్యాన్ని నివారించడంలో సహాయ

పడతాయి. కాబట్టి చక్కని చర్మ కాంతి కోసం దానిమ్మ తప్పనిసరిగా తీసుకోవాలి. దానిమ్మ తినడం ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. చాలా మంది దానిమ్మ జ్యూస్ కూడా తాగడానికి ఇష్టపడతారు. అంతేకాకుండా ఇది మన చర్మానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇందులోని పోషకాలు వృద్ధాప్యాన్ని నివారించడంలో సహాయపడతాయి. కాబట్టి చక్కని చర్మ



కాంతి కోసం దానిమ్మ తప్పనిసరిగా తీసుకోవాలి. దానిమ్మలో పాలీఫెనాల్స్, ప్యూనికాలాజిన్లు ఉంటాయి. ఈ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు కాలుష్యం, సూర్యకాంతి వల్ల కలిగే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. రాడికల్స్ కణాలను దెబ్బతీయడం ద్వారా అకాల వృద్ధాప్యానికి కారణమవుతాయి. దానిమ్మపండు ముడతలు, ఫైన్ లైన్లను నియంత్రించడంలో సహాయపడుతుంది. నష్టాన్ని నివారిస్తుంది. దానిమ్మపండులో విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటుంది. విటమిన్ సి చర్మ స్థితిస్థాపకతను మెరుగుపరచడానికి అవసరమైన కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడానికి సహాయపడుతుంది. దానిమ్మలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో ప్రోటీన్, ఫోలేట్, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం, విటమిన్ సి వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. దానిమ్మలో అధిక ఐరన్ శాతం ఉండటం వల్ల, రక్తహీనతతో బాధపడేవారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. దానిమ్మ చర్మానికి మాత్రమే కాకుండా గుండె, మెదడు, జీర్ణవ్యవస్థకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది. దానిమ్మ చర్మ కణాలను లోపలి నుంచి హైడ్రేట్ చేస్తుంది. సహజ తేమను నిర్వహిస్తుంది. చర్మం పొడిబారకుండా నిరోధిస్తుంది. ఇది శరీరం నుంచి విషాన్ని తొలగించడం ద్వారా మొటిమలు, నీరసాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.




# సినిమా



## వంద కోట్ల డెబ్యూ.. ఎక్కడికి వెళ్లిపోయాడు?


తొలి సినిమాతోనే వంద కోట్ల వసూళ్లు రాబట్టడం అన్నది ఎంత పెద్ద బ్యాగ్రౌండ్ ఉన్న హీరోకైనా చాలా పెద్ద టార్గెట్టే. 'ఉప్పెన' సినిమాతో ఈ సెన్సేషనల్ ఫీట్ సాధించాడు వైష్ణవ్ తేజ్. ఆ సినిమా సక్సెస్ క్రెడిట్లో హీరోకు మేజర్ షేర్ ఇవ్వలేం కానీ.. డెబ్యూలోనే తన పేరు మీద వంద కోట్ల సినిమా ఉండడం మాత్రం తనకు పెద్ద ప్లస్ అనడంలో సందేహం లేదు. కానీ 'ఉప్పెన'తో వచ్చిన హైప్‌ను అతను సరిగా ఉపయోగించు కోలేకపోయాడు. వైష్ణవ్ రెండో చిత్రం 'కొండపొలం' దారుణమైన ఫలి తాన్నందుకుంది. మూడో చిత్రం 'రంగ రంగ వైభవంగా', నాలుగో మూవీ 'ఆదికేశవ' ఒకదాన్ని మించి ఒకటి డిజాస్టర్లు అయ్యాయి. తొలి సినిమాతో వచ్చిన పేరు, మార్కెట్ మొత్తాన్ని తర్వాతి మూడు సినిమాలు తుడిచిపెట్టేసి వైష్ణవ్‌ను నేల మీదికి తెచ్చేశాయి.



దీంతో తర్వాత ఎలాంటి సినిమా చేయాలనే విషయంలో అయోమయంలో పడిపోయాడీ మెగా కుర్రాడు. 'ఆది కేశవ' రిలీజై రెండేళ్లు కావస్తోంది. ఇప్పటిదాకా తన తర్వాతి సినిమాను వైష్ణవ్ ప్రకటించ లేదు. అసలు ఈ రెండేళ్లలో తన కొత్త సినిమా గురించి ఏ కబురూ వినిపించకపోవడం ఆశ్చర్య కరం. మరీ ఇంత గ్యాప్ తీసుకుంటే ప్రేక్షకులు హీరోను మరిచిపోయే అవకాశముంది. కొత్త సినిమాకు బజ్ క్రియేట్ చేయడం కూడా కష్టమే. ఈ రెండేళ్లలో ఒక్క కథను కూడా ఓకే చేసి ముందుకు తీసుకెళ్లకపోయాడంటే వైష్ణవ్ అంత జాగ్రత్త పడుతున్నాడా.. లేక తన దగ్గరికి కథలు రావడం లేదా అన్నది ప్రశ్నార్థకం. ఐతే లేటెస్ట్‌గా వినిపి స్తున్న కబురేంటంటే.. అతను విక్రమ్ కుమార్ నుంచి నరేషన్ విన్నాడట. ఈ ప్రాజెక్టును సీరియస్‌గా పరిగణిస్తున్నాడట. విక్రమ్‌కు కూడా కెరీర్లో బాగా గ్యాప్ వచ్చింది. హలో, గ్యాంగ్ లీడర్, థాంక్యూ ఫ్లాపులతో అతను వెనుకబడిపోయాడు.

## దర్శకత్వంపై దృష్టి సారించిన రానా..

రామానాయుడు పెద్ద మనవడు రానా మొత్తానికీ తన చిరకాల కోరికను తీర్చుకోబోతున్నాడు. రామానాయుడు తన పెద్ద కొడుకు సురేశ్ బాబు ఇద్దరు పిల్లల్లో పెద్దవాడైన రానా ను దర్శ కుడిని, చిన్న వాడైన అభిరామ్ ను హీరోను చేయాలని అనుకు న్నారు. ఎందుకంటే తన కొడుకులిద్దరిలో సురేశ్ నిర్మాత కాగా వెంకటేశ్ హీరో. ఇద్దరూ ఎప్పుడూ మెగా ఫోన్ పట్టాలని అనుకోలేదు. అయితే రామానాయుడుకు మాత్రం చివరి వరకూ ఒక్క సినిమా అయినా డైరెక్ట్ చేయాలనే కోరిక ఉండేది. కానీ దానిని తీర్చుకో కుండానే ఆయన కన్నుమూ శారు.రానా ను డైరెక్టర్ గా చూడాలని రామా నాయుడు అనుకోవ డానికి కారణం లేక పోలేదు. చిన్న వయసు నుండే రానా దర్శకత్వం మీద దృష్టి పెట్టాడు. కొన్ని డాక్యు మెంటరీలనూ తీశాడు. దాంతో ఎప్ప టికైనా రానా మంచి దర్శకుడు అవుతాడని రామా నాయుడు భావించారు. కానీ చిత్రంగా 'లీడర్' మూవీతో రానా హీరో అయిపోయాడు. ఆ తర్వాత నిర్మాతగా మారాడు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తనకు నచ్చిన పనిని చేస్తూ ముందుకు సాగుతున్నాడు. అలానే రానా తమ్ముడు అభిరామ్ 'అహింస' మూవీతో హీరో అయ్యాడు.తాజాగా దుల్కర్ సల్మాన్ తో కలిసి రానా 'కాంత' సినిమాలో నటించాడు. అంతే కాదు దుల్కర్ తో పాటు దీనిని నిర్మించాడు. ఇందులో రానా నటుడిగా కొన్ని సినిమాలను వదులు కున్నాడు కూడా. ఈ నెల 14న 'కాంత' తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా రానా దర్శకుడు కావాలనే తన కోరిక గురించి మాట్లాడుతూ..... వచ్చే నెల 14న తాను దర్శకత్వం వహించే సినిమాకు సంబం ధించిన పూర్తి వివరాలను తెలియచే స్తానని చెప్పాడు.




## స్టూడెంట్స్ మోటివేషనల్ స్పీచ్ ఇచ్చిన శర్వానంద్



యంగ్ హీరో శర్వానంద్ ప్రస్తుతం ఒక మంచి విజయం కోసమా ఎదురుచూస్తున్నాడు. శర్వా ప్రస్తుతం రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబో తున్నాడు. డిసెంబర్ లో బైకర్ తో మెప్పించడానికి సిద్దమైన శర్వా..సంక్రాంతికి నారీ నారీ నడుమ మురారీ సినిమాతో రానున్నాడు. ఇక బైకర్ సినిమా రిలీజ్ కు దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ మొదలుపెట్టిన శర్వా.. కాలేజ్ లను విజిట్ చేస్తూ స్టూడెంట్స్ తో మమేకమై సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాడు. తాజాగా గచ్చిబౌలిలోని రిజోనెన్స్ కాలేజ్ ఫెస్ట్ కి ముఖ్య అతిధిగా విచ్చేశాడు. శర్వా రాకతో స్టూడెంట్స్ మరింత సందడి చేశారు. ఇక ఈ ఫెస్ట్ లో బైకర్ గురించిన విశేషాలను శర్వా స్టూడెంట్స్ తో పంచుకు న్నాడు. అంతేకాకుండా స్టూడెంట్స్ మోటివేషనల్ స్పీచ్ కూడా ఇచ్చాడు. జీవితంలో ఎన్ని ఒడిదుడు కులు వచ్చినా లేచి నిలబ డాలని, తమ జీవితంలో నువ్వు ఏం చేయాలో.. ఏం చేయకూడదో ఎవరు చెప్పాల్సిన అవసరం లేదని.. నిన్ను నువ్వు నమ్మితే సక్సెస్ అదే వస్తుందని తెలిపాడు.' నేను కొన్ని విషయాలు మీతో పంచుకోవాల నుకుం టున్నాను. నా లైఫ్ లో నేను చాలాసార్లు పడ్డాను, ఓడిపోయాను, మోసపో యాను. కానీ, పడిన ప్రతిసారి లైఫ్ లో ఒకటి నేర్చుకున్నాను. మన కథ మనమే రాసుకోవాలి.. నువ్వేం చేయాలో.. ఏం చేయకూడదో ఒకరు చెప్పాల్సిన అవసరం లేదు. బుక్ నీది.. పెన్ను నీది.. స్టోరీ నీది.. ఇష్టం వచ్చినట్లు రాసుకోండి. ఈ మధ్యనే నేను నాలుగు విషయాలు నేర్చుకున్నాను. అవి మీకు చెప్తాను. నిన్ను నువ్వు నమ్ము... ఎప్పుడు గివ్ అప్ ఇవ్వకు.. నువ్వే నీకు హీరో.. ప్రేమతో జీవించు.. అంటూ స్టూడెంట్స్ చేత ప్రమాణం చేయించాడు. ప్రస్తుతం శర్వా స్పీచ్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## ఇప్పటికైనా స్త్రీలను గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాను

టాలీవుడ్ యంగ్ హీరోయిన్ అను ఇమాన్యుయేల్ ఒకప్పుడు కమర్షియల్ చిత్రాల్లో నటించి మెప్పించింది. అయినప్పటికీ పెద్దగా అవకాశాలు రాకపోవడంతో కొద్ది కాలంపాటు సినిమాలకు దూరం అయింది.ఇటీవల మళ్లీ 'ది గర్ల్ ఫ్రెండ్' చిత్రంతో రీఎంట్రీ ఇచ్చింది. ఇందులో రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటించగా.. ఆమె స్నేహితురాలిలాగా అను నటించి తన నటనతో ప్రశంసలు పొందింది. లేడీ ఓరియెం టెడ్ సినిమా గా వచ్చిన 'ది గర్ల్ ఫ్రెండ్' చాలామంది అమ్మాయిలను ఇన్‌స్పైర్ చేస్తోంది. అలాగే కొందమంది మహిళలను కన్నీరు పెట్టేలా చేస్తూ.. ఎలాంటి కష్టం వచ్చినా ఎదుర్కొనే ధైర్యం నింపు తోం ది. అను ఇమాన్యుయేల్‌కు ఈ సినిమా కలిసొచ్చిందని చెప్పొచ్చు. మంచి పాజి టివ్ టాక్‌తో పాటు అమ్మడు చేసిన పాత్ర అందరికీ కనెక్ట్ అవుతోంది. ఇది లా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అను పలు ఆసక్తికర కామెం ట్స్ చేసింది. ఒకొంతమంది స్త్రీలు ఇష్టంతోనే ఇంట్లో ఉండిపోయి, తమ పిల్లలను కుటుంబాలను చూసుకుంటారు..అది తప్పు కాదు!! ఉద్యోగం చేయాలి, తమకంటూ గుర్తింపు పొందాలనుకున్నప్పుడు తమ ఇష్టానికి విరుద్ధంగా ఉండి పోతేనే అది తప్పు అవుతుం ది. మా సినిమా లో కూడా ఇలాంటివే చూపించాము. అమ్మాయిలకు నచ్చినట్లు ఉండొచ్చు. అంతేకానీ ఒకరు చెప్పుచేతల్లో కాదు. వారికి నచ్చిన జీవితాన్ని గడిపే వారు సమాజంలో చాలా తక్కువ మంది ఉన్నారు. ఇంట్లో వాళ్ళు, చేసుకున్న భర్తనో వారిని కంట్రోల్ చేస్తున్నారు. కానీ అది ముమ్మాటివి తప్పు. మగవారికి ఉన్నట్లే ఆడవాళ్లకు ఇష్టాలు, గోల్స్ ఉంటాయని గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాను'' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతుండగా.. ఈ కామెంట్స్ గురించి తెలుసుకున్న నెటిజన్లు రకర కాలుగా స్పందిస్తున్నారు.



## ధృవ్ విక్రమ్ పేరుతో భారీ మోసం జాగ్రత్తగా ఉండాలి



సోషల్ మీడియా వచ్చినప్పటి నుంచి భారీ మోసాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఏఐ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తర్వాత చాలా వరకు మన ప్రమేయం లేకుండా మనకు సంబంధించిన ఎన్నో విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవు తున్నాయి. ఇలాంటి ఇబ్బందులు సెలబ్రిటీలకు ఎక్కువగా ఎదురవుతున్నాయి. వారి ఫొటోలను ఏఐ ద్వారా ఎడిట్ చేసి నెట్టింట వైరల్ చేస్తున్నారు. ఇప్పటికే ఇలాంటి సమస్యల్లో చిరంజీవి, తమన్నా, రష్మిక మందన్నా వంటి ఎంతోమంది స్టార్ సెలబ్రిటీలు కోర్టుకు ఆశ్రయిం చిన సంగతి తెలిసిందే. తాజాగా, మరో యంగ్ హీరోకు ఇలాం టి చేదు అనుభవం ఎదురైంది. కోలీవుడ్ స్టార్ హీరో తనయుడు ధృవ్ విక్రమ్ పేరుతో పలువురు భారీ మోసాలకు పాల్పడుతు న్నారు. అలాగే అమాయకపు ప్రజల నుంచి డబ్బులు కూడా లాగేస్తున్నారు. ఈ విషయంపై ధృవ్ విక్రమ్ స్పందించి క్లారిటీ ఇచ్చారు. ఉనా ప్రమేయం లేకుండా ఫేక్ సోషల్ మీడియా అకౌంట్ క్రియేట్ చేసి నా ఫొటోలను అలాగే ఏఐ జనరేటర్ వాయిస్ ఉప యోగిస్తూ తప్పుడు కథనాలు ప్రచారం చేస్తు న్నారు. డబ్బులు వసూలు చేస్తు న్నారు. మీడియా, ప్రెస్, ఫ్రెండ్స్ అలాగే అభిమానులకు విజ్ఞప్తి చేస్తున్నాను. నాకు కేవలం ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ మాత్రమే ఉంది. అది కూడా ధృవ విక్రమ్ పేరుతో ఉంటుంది. అంతేకానీ ఫేస్ బుక్, ట్విట్టర్, స్నాప్ చాట్ వంటి ఇతర ఎలాంటి సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ లేవు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలి. ఇలాంటిమోసాల నుంచి ప్రతిఒక్కరూ జాగ్ర త్త పడాల్సిందే. అంతేకాకుండా ఏదైనా కొత్తగా సోషల్ మీడియా అకౌంట్ ఓపెన్ చేస్తే ఆ విషయాన్ని స్వయంగా నేనే ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అధికారి కంగా వెల్లడిస్తాను''అని అభిమానులను అలర్ట్ చేశారు.

## హీరోయిన్స్‌కు స్ట్రాంగ్

పాత్రలు వస్తే హీరోలకు నచ్చదు

ఆండ్రియా జర్మియా లేటెస్ట్ తమిళ డార్క్ కామెడీ థ్రిల్లర్ 'మాస్క్'. కవిన్ హీరోగా నటించిన ఈ చిత్రానికి వికర్ణన్ అశోక్ దర్శకత్వం వహిస్తుం డగా..ది షో మస్ట్ గో ఆన్, బ్లాక్ మద్రాస్ ఫిల్మ్స్ బ్యానర్స్‌పై నిర్మించనున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ఈనెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతున్నది. దీంతో ప్రమోషన్స్‌లో జోరు పెంచిన చిత్ర బృందం వరుస ఇంటర్వ్యూస్‌లో పాల్గొంటూ సందడి చేస్తున్నారు. ఇందులో భాగంగానే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆండ్రియా తను నటించిన 'వడ చెన్నై' చిత్రంపై షాకింగ్ కామెంట్స్ చేసింది. 'వడచెన్నైలో చంద్రగా నటించిన తర్వాత.. నాకు విమర్శకుల నుంచి ప్రశంసలు కూడా అందాయి. కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే ఈ మూవీ తర్వాత నాకు ఎలాంటి సినిమా ఆఫర్లు రాలేదు. అయితే చాలా మంది నటులు తమ సినిమాల్లో బలమైన, శక్తివంతమైన మహిళా పాత్రలు ఉండటాన్ని అసౌకర్యంగా ఫీల్ అవుతారు. అందుకే ఆ సినిమా తర్వాత నాకు వేరే ఆఫర్లు రాలేదు. ఇది నేను తమిళ సినిమాలో స్పష్టంగా గమనించిన విషయం' అంటూ విచారం వ్యక్తం చేసింది.



# పిచ్చి కుక్క కాటుకు గురై వ్యక్తి మృతి



రాజుపాలెం, నవంబర్15, (వుదయం ప్రతినిధి) ప్రొద్దుటూరు నియోజకవర్గ రాజుపాలెం మండలంలోని వెంగలాయపల్లి గ్రామానికి చెందిన పల్లోళి లక్ష్మీనరసయ్య వయసు 40,తండ్రి పాములేటి అనే వ్యక్తి ,గత కొన్ని రోజుల కిందట, కూలి పని నిమిత్తం మరొక వూరికి వెళ్లగా,అక్కడ పని ప్రదేశంలో ఉన్నటువంటి పిచ్చి కుక్క ,పని చేసుకుంటున్న లక్ష్మీ నరసయ్య పై ఒక్క సారిగా దాడి చేయడంతో,పిచ్చి కుక్క దాడిలో గాయపడిన లక్ష్మీ నరసయ్య, కుక్క బారి నుండి తప్పించుకొని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చికిత్స అనంతరం కూడా తనకు ఒంట్లో బాగాలేక పోవడంతో,అప్పుచేసి మరీ ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించుకుంటున్న తన భర్త, శనివారం ఒక్క సారిగా బాగాలేదని కుప్పకూలి పోయాడని ఆసుపత్రికి వెళ్ళే లోగా తన భర్త ప్రాణాలు విడిచాడని,పిచ్చి కుక్క రూపంలో మృత్యువు వచ్చి తన భర్త ప్రాణాలను తీసుకుపోయిన తరుణంలో, తమకు, తమ పిల్లలకు పెద్దదిక్కు లేకుండా పోయాడని భార్య నరసమ్మ విలపించారు. ఇప్పటికే దాదాపు లక్షన్నర రూపాయలు ప్రైవేట్ ఆసుపత్రులకు ఖర్చుపెట్టినప్పటికీ తన భర్త జీవించలేకపోయాడని ,కేవలం కూలి పనులు చేసుకుని జీవనం సాగించే తమకు తన భర్త మరణం తీరని లోటని ప్రభుత్వం తమను గుర్తించి అన్ని విధాలుగా ఆదుకోవాలని భార్య నరసమ్మ తెలిపారు.

# రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం




ప్రొద్దుటూరు, నవంబర్ 15, (వుదయం ప్రతినిధి) స్థానిక రాని తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్స్ లో ఈరోజు శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర లో భాగంగా కళాశాల ప్రాంగణంలో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొని కళాశాల ప్రాంగణంలో ఉన్న చెత్తచెదారని తొలగించి కళాశాల ప్రాంగణాన్ని చాలా చక్కగా శుభ్రం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ టి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని విద్యార్థులు అందరూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఒక అద్భుతమైన అవకాశమని , అలాగే మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు ఎలాంటి రోగాలకు గురి కాకుండా కాపాడుకునే అవకాశం ఉంటుంది. దానికి పరిశుభ్రత ప్రధాన కారణమని అలాంటి పరిశుభ్రత కార్యక్రమాన్ని మనమందరం ఆచరించి సమాజాన్ని ఆచరింప చేయాలని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి డైరెక్టర్ సుబ్బరాయుడు ఏవో రాజు పాల్గొని ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని విద్యార్థులచే స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేయించారు.

# పర్యాటక రంగంలో పెట్టుబడుల వెల్లువ

- 30వ విశాఖ సీఐఐ సమ్మిట్ లో రూ.17,973 కోట్ల విలువైన 104 ఎంవోయూలు .. తద్వారా 97,876 మందికి ఉపాధి
- 16 నెలల్లో దాదాపు 30 వేల కోట్ల పర్యాటక పెట్టుబడులు ఆకర్షించాం
- విశాఖపట్నంలో జరిగిన భాగస్వామ్య సదస్సులో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి




విశాఖపట్నం నవంబర్ 15 వుదయం ప్రతినిధి సాంకేతికం, విశ్వాసం, వాణిజ్యం లక్ష్యంగా రెండు రోజులపాటు విశాఖపట్నంలో జరిగిన 30వ సీఐఐ సమ్మిట్ లో భాగంగా పర్యాటక రంగంలో రూ.17,973 కోట్ల విలువైన 104 ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. తద్వారా రాష్ట్రంలో 10,690 రూమ్స్ ఏర్పాటు అవుతాయన్నారు. ప్రత్యక్షంగా 34,406, పరోక్షంగా 63,470 మొత్తంగా 97,876 మందికి పర్యాటక, అతిథ్య రంగాల్లో ఉపాధి లభిస్తుందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. సమ్మిట్ లో చేసుకున్న దాదాపు రూ.6,500 కోట్ల విలువైన ఎంవోయూలలో థీమ్ పార్కులు, మెరీనాలు, ఫిల్మ్ సిటీలు, వెల్ నెస్ సెంటర్లు, రోడ్డు పక్కన సౌకర్యాలు, క్రూయిజ్‌లు, అడ్వెంచర్, వాటర్ స్పోర్ట్స్ వంటి అంశాలపై దృష్టిసారిస్తామన్నారు. తొలిసారిగా రూ.1,860 కోట్ల విలువైన పర్యాటక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (%ఖీణ×%) ఎంవోయూలపై సంతకాలు చేసినట్లు తద్వారా 12,500 ఉద్యోగాలు వస్తాయని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. పారిశ్రామికవేత్తల భారీ స్పందనతో పర్యాటక రంగంలో నూతనోత్తేజం వచ్చిందన్నారు. రెండవ రోజు సమ్మిట్ లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం తన అధ్యక్షతన పర్యాటక పెట్టుబడిదారులతో జరిగిన ప్యానల్ సెషన్ లో పెట్టుబడులపై చర్చించారు. ఆ తర్వాత ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ, పర్యాటకశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండి ఆమ్రపాలి కాటలతో కలిసి ఇన్వెస్టర్లతో ఎంవోయూ లను ఎక్స్ఛేంజ్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్వెస్టర్లను ఉద్దేశించి మంత్రి కందుల దుర్గేష్ రాష్ట్రంలో పర్యాటక పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు.ఏపీ పర్యాటక రంగంలో అపార అవకాశాలు..తీర ప్రాంత సౌందర్యం ఏపీ ప్రధాన ఆస్తి: మంత్రి కందుల దుర్గేష్ఏపీలో 1053 కి.మీల విశాలమైన సముద్రతీరం ఉందని, తీర ప్రాంత సౌందర్యం ఏపీ ప్రధాన ఆస్తి అని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ క్రమంలో బీచ్ కార్యకలాపాలకు, క్రూయిజ్ టూరిజం అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రైవేట్ భాగస్వామ్యంతో 3 కీలకమైన కోస్టల్ సర్క్యూట్ లను అభివృద్ధి చేయనున్నామన్నారు. పర్యావరణ స్వచ్ఛత, పర్యాటకుల భద్రతే లక్ష్యంగా విశాఖలోని రుషికొండ లాంటి బ్లూఫ్లాగ్ బీచ్ తరహాలో మరిన్ని బీచ్ ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. బీచ్ ప్రత్యేక వాతావరణాన్ని ఉపయోగించుకొని సెయిలింగ్,మెరైన్ స్పోర్ట్స్ వృద్ధి చేస్తామన్నారు. వెల్ నెస్, ఆయుర్వేద రిట్రీట్ లు, అడ్వెంచర్ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. మెరైన్, క్రూయిజ్ టూరిజంకు బాటలు వేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కొత్త ఓడరేవులు అందుబాటులోకి వస్తుండటంతో తీరం వెంబడి క్రూయిజ్ కార్యకలాపాలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. లగ్జరీ యాటింగ్ కు ఏపీని కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ఇది జాతీయ స్థాయిలోనే కాదు ఆగ్నేయాసియాతో అనుసంధానం చేస్తుందన్నారు. అదే విధంగా తిరుమల పవిత్ర కొండలను మొదలుకొని అమరావతి, తొట్ల కొండ లాంటి ప్రాచీన బౌద్ధ క్షేత్రాల వరకు అధ్యాత్మిక, సాంస్కృతిక, చారిత్రక వారసత్వానికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.మైస్ క్యాపిటల్ ఆఫ్ ది సౌత్ గా విశాఖపట్నం: మంత్రి కందుల దుర్గేష్అంతర్జాతీయంగా రాకపోకలకు వీలుగా రాష్ట్రంలో విమానాశ్రయాలు నెలకొల్పుతుండటంతో మీటింగ్స్,ఇన్సెంటివ్స్,కాన్ఫరెన్స్, ఎగ్జిబిషన్స్ (మైస్) క్యాపిటల్ ఆఫ్ ది సౌత్ గా విశాఖను తీర్చిదిద్దుతామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఈ క్రమంలో లాజిస్టిక్ హబ్ గా విశాఖ నిలవనుందన్నారు. అదే విధంగా కన్వెన్షన్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్లు వృద్ధి చేసి ప్రపంచస్థాయి కన్వెన్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లు అభివృద్ధి చేస్తామన్నారు. తద్వారా పర్యాటక, అతిథ్య రంగాలకు స్థిరమైన ఆదాయం వస్తుందని భావిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఐటీ, ఏఐ డేటా సెంటర్లు విశాఖలో ఏర్పాటు కావడంతో మైస్ పర్యాటకం కోసం స్థిరమైన పర్యవరణ వ్యవస్థకు శ్రీకారం చుడుతున్నట్టు మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. పర్యాటక ప్రధాన కేంద్రమైన విశాఖ సన్ రైజ్ సిటీ గా తీర్చిదిద్దుతామన్నారు.ఇన్వెస్టర్లకు త్వరితగతిన అనుమతులు జారీ: మంత్రి కందుల దుర్గేష్రాష్ట్ర వేగవంతమైన, సమ్మిళిత అభివృద్ధికి పర్యాటకం కీలకమని, గేమ్ ఛేంజర్ లాంటిదని మంత్రి దుర్గేష్ అన్నారు. ఇది గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇవ్వడంతో ఊతం వచ్చిందని, నూతన పర్యాటక పాలసీ 2024-2029 పెట్టుబడిదారులను ఆకర్షించిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ క్రమంలో పెట్టుబడిదారుల కేంద్రీకృత విధానాల ద్వారా ఇన్వెస్టర్లకు విద్యుత్ సబ్సిడీ, ప్రాజెక్టుకు అవసరమైన భూ కేటాయింపులు, ఉపాధి ఆధారిత ప్రోత్సాహం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తదితర అవకాశాలు కల్పించామని ఈ నేపథ్యంలో భారీ ఎత్తున ఇన్వెస్టర్లు పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. గడిచిన 15 నెలల కాలంలో దాదాపు రూ.12,000 కోట్ల పెట్టబడులు ఆకర్షించినట్లు తెలిపారు. సమ్మిట్ లో భాగంగా మరో రూ.17,973 కోట్ల విలువైన పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకున్నామని మొత్తంగా దాదాపు రూ.30 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించినట్లు మంత్రి వివరించారు. ఈ క్రమంలో ఇన్వెస్టర్లకు త్వరితగతిన అనుమతులు జారీ చేయడంతో పాటు ప్రాజెక్టుల అమలు వేగవంతం చేస్తున్నామన్నారు. పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూరగొనేలా జవాబుదారీతనంతో టూరిజం టీమ్ పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. వాటర్ స్పోర్ట్స్, రిసార్ట్ లు, హోమ్ స్టేలు, అడ్వెంచర్, కోస్టల్, క్రూయిజ్ టూరిజం, మ్యూజియం, ఆర్ట్ గ్యాలరీ తదితర విభిన్న పర్యాటక ప్రక్రియలను పరిచయం చేసి పర్యాటకులకు మధురానుభూతులు కల్పించనున్నామన్నారు.

# ఏపీలోని అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణకు మరో అవకాశం .....

ఆకివీడు, నవంబర్15, (వుదయం ప్రతినిధి) 1985 నుంచి 2025 ఆగస్టు 31 వరకు కటాఫ్120 రోజుల్లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలిమురికివాడల ఇళ్లకు రుసుములో 50 శాతం రాయితీప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలకు ఈ పథకం వర్తించదుఆంధ్రప్రదేశ్‌లో అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఈ మేరకు "భవనాల నియంత్రణ, శిక్షా విధాన నియమాలు %-% 2025 (బిల్డింగ్ పెనలైజేషన్ స్కీమ్ - బి.పి.ఎస్ 2025)" పథకాన్ని ప్రకటించింది. దీనికి సంబంధించి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ జీవో నంబర్ 225ను జారీ చేశారు. ఈ కొత్త పథకం ప్రకారం, 1985 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31 మధ్య కాలంలో నిర్మించిన అక్రమ కట్టడాలను చట్టబద్ధం చేసుకోవచ్చు. ఇందుకోసం భవన యజమానులు 120 రోజుల గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దీని కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా అనే వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. దరఖాస్తుతో పాటు భవన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫోటోలు, నిర్మాణ ప్లాన్, స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికేట్, అఫిడవిట్ వంటి పత్రాలను జతచేయాలి. నివాస, వాణిజ్య, సంస్థాగత, పారిశ్రామిక భవనాలకు వేర్వేరుగా పెనాల్టీ ఛార్జీలను ప్రభుత్వం నిర్ణయించింది. ఈ రుసుము చెల్లించి తమ నిర్మాణాలను చట్టబద్ధం చేసుకోవచ్చు. 1997 సంవత్సరానికి ముందు నిర్మించిన భవనాలకు పెనాల్టీలో 25శాతం రాయితీ కల్పించారు. అదేవిధంగా, మురికివాడల్లో (స్లమ్ ప్రాంతాలు) ఉన్న ఇళ్లకు రుసుములో 50శాతం భారీ తగ్గింపు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులు, పార్కులు వంటి ప్రదేశాలను ఆక్రమించి కట్టిన నిర్మాణాలకు ఈ బి.పి.ఎస్ పథకం వర్తించదని అధికారులు స్పష్టం చేశారు. వివాదాస్పద భూముల్లో ఉన్న కట్టడాలకు కూడా క్రమబద్ధీకరణ వర్తించదు. ఈ పథకం ద్వారా వసూలైన నిధులను పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగిస్తారు. ముఖ్యంగా అన్న క్యాంటీన్లు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణం, చెరువుల పరిరక్షణ వంటి పనులకు ఈ నిధులను కేటాయించనున్నారు. ఈ అవకాశం కేవలం ఒక్కసారి మాత్రమేనని, అర్హులైన వారందరూ గడువులోగా దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సురేశ్ కుమార్ సూచించారు.

# సిఐఐ సమ్మిట్ లో టూరిజం స్టాల్ కు స్పందన

**టూరిజం టీం పనితీరును అభినందించిన మంత్రి కందుల దుర్గేష్**



విశాఖపట్నం నవంబర్ 15 వుదయం ప్రతినిధి నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సమ్మిట్ లో టూరిజం స్టాల్ కు విశేష స్పందన లభించింది.రాష్టంలో ఎక్కడెక్కడ ఏయే పర్యాటక ప్రాంతాలున్నాయో తెలుసుకునేలా పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన టచ్ క్యూయోస్ మెషిన్ ను చూసిన విదేశీ ప్రతినిధులు ఆశ్చర్యపోయారు. టెక్నాలజీ ద్వారా పర్యాటకులకు అరకు, గండికోట, లంబసింగి తదితర పర్యాటక గమ్యస్థానాల అనుభవాలను, సాహస పర్యాటక అనుభవాలను మెషిన్ ద్వారా అందించడంతో ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టూరిజం స్టాల్ ను సందర్శించిన మంత్రి కందుల దుర్గేష్ పర్యాటక రంగ అధికారుల తీరును ప్రశంసించారు. ఈ సందర్భంగా టూరిజం స్టాల్ వద్ద పర్యాటకశాఖ అధికారుల బృందం గ్రూప్ ఫోటో దిగింది.

# అభిమానుల ఆనంద కేరింతల మధ్య ఎమ్మెల్యే జన్మదినం

**వేడుకను తలపించిన వైనం**

**అభిమానుల మనసుల్లో నన్ను చూసుకోవడం జన్మ ధాన్యం**

**కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి**



కావలి, నవంబర్ 15, వుదయం ప్రతినిదికావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి జన్మదిన వేడుక ను కావలిలో ఆయా వార్డుల, మండలాల్లోనీ అభిమానులు, నాయకులు కేరింతల మధ్య ఆనందంతో చేపట్టారు. శనివారం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నివాసంలో సందడి వాతావరణంతో, అభిమానుల నడుమ అట్టహాసంగా జన్మదిన వేడుకలు చేపట్టారు. తెల్లవారుజాము నుంచే అభిమానులు, కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో ఎమ్మెల్యే నివాసానికి తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. మా ఎమ్మెల్యే మా గర్వం అంటూ అభిమానులు నినాదాలు చేస్తూ ఆ ప్రాంతం అంతా ఉత్సాహభరితంగా మారింది. ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా కావలి డీఎస్పీ పి శ్రీధర వారి సిబ్బంది పాల్గొనడం ప్రత్యేకతను చోటుచేసుకుంది. పోలీస్ అధికారుల సమక్షంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి భారీ కేక్‌ను కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. డీఎస్పీ, సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు తమ స్థాయి మేరకు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యేని గజమాలతో సత్కరించారు. కావలి ఎమ్మార్వో శ్రావణ్ కుమార్, వారి సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా బోగోలు మండలం కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి అర్చకులు, ఆలయ అధికారులు, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ఆశీర్వాదాలు అందజేశారు. అలాగే వాయునందన ప్రెస్ రోడ్డు అయ్యప్ప స్వామి గుడి దగ్గర సన్నీబోయిన కమల్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు, సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పాల్గొని ప్రజలకు బోజనము వడ్డించారు. పట్టణంలోని ముస్లిం పెద్దలు ఎమ్మెల్యేని ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కావలి 10వ వార్డు నాయకులు మేడికొండ సుకుమార్, వార్డు నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. తుమ్మలపెంట రోడ్ మున్సిపల్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరయి శుభాకాంక్షలు పొందారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ప్రేమ, మద్దతు తనకు అపారమైన శక్తి ఇస్తుందని,వార్డు అభివృద్ధికి తాను ఎప్పటికప్పుడు కట్టుబడి ఉంటానని అభిప్రాయపడ్డారు. జనసేన నేత సిద్ధూ ఆధ్వర్యంలో కావలి బ్రిడ్జి సెంటర్ లో భారీ కేక్ కట్ చేసి, చీరలు పంచి, అన్నదానం కార్యక్రమాలు చేపట్టారు. ఎమ్మెల్యే చేతులమీద నిర్వహించారు. అలాగే 19వ వార్డులో ఇంచార్జీ ఎగురు చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదానం, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. జరిగిన కార్యక్రమం లో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పాల్గొన్నారు. అలాగే టిడిపి, జనసేన, జేపీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

# పోల్లూరు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామికి వెండి నాగాభరణం బహుకరణ



మోతుగూడెం నవంబర్ 15 వుదయం ప్రతినిదిఅల్లూరి జిల్లా చింతూరు మండలం మోతగూడెం పంచాయతీలోని పొల్లూరు గ్రామంలో కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలోని పరమేశ్వరునికి కార్తీక మాసం ఏకాదశి శనివారం నాడు మోతుగూడెం గ్రామ వాస్తవ్యులు పెరుమళ్ళ దేవుడు-దారాలమ్మ దంపతుల కుమార్తె మరియు అల్లుడు ఝాన్సీ-బాలాజీ దంపతులు, వారి కుమారుడు వెంకట సాయి హేమంత్ సుమారు యాభై వేల రూపాయలు విలువగల వెండి నాగాభరణాన్ని స్వామివారికి కానుకగా సమర్పించారు. ఈ సందర్భంగా, దేవస్థానం అర్చక స్వాములు కుమారస్వామి శర్మ నాగాభరణానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో శ్రీ మల్లేశ్వర స్వామివారికి ఈ వెండి నాగాభరణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో అలంకరించారు. దాతలైన ఝాన్సీ-బాలాజీ దంపతులు మరియు వెంకట సాయి హేమంత్ దాతృత్వాన్ని కమిటీ సభ్యులు మరియు భక్తులు అభినందించారు

వుదయం



# ఏపీ మద్యం స్కామ్.. ముంబైలో కీలక అరెస్ట్

**ముంబైకి చెందిన మనీలాండరింగ్ నిపుణుడు అనిల్ చోఖ్రా అరెస్ట్**
**ప్రధాన నిందితుడికి చెందిన రూ. 77.55 కోట్లు మళ్లించినట్లు ఆరోపణ**
**డొల్ల కంపెనీలతో నిధులు బదిలీ చేసినట్లు గుర్తించిన సిట్**
**కేసులో 49వ నిందితుడిగా చేర్చిన అధికారులు**
**విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్న పోలీసులు**



అమరావతి ,నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): జగన్ ప్రభుత్వ హయాంలో సంచలనం సృష్టించిన భారీ మద్యం కుంభకోణం కేసులో సిట్ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ కేసులో కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ముంబైకి చెందిన అనిల్ చోఖ్రాను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డికి చెందిన రూ. 77.55 కోట్ల నగదును డొల్ల కంపెనీల ద్వారా మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఆయనపై ప్రధాన అభియోగం. సిట్ దర్యాప్తు ప్రకారం చోఖ్రా ముంబై కేంద్రంగా బినామీల పేర్లతో నాలుగు డొల్ల కంపెనీలను సృష్టించాడు. క్రిపటి ఎంటర్‌ప్రైజెస్, నైస్‌నా మల్టీ వెంచర్స్, ఓల్విక్ మల్టీ వెంచర్స్, విశాల్ ఎంటర్‌ప్రైజెస్ పేర్లతో ఉన్న ఈ కంపెనీల ఖాతాల్లోకి తొలుత లిక్కర్ సొమ్మును జమచేశారు. అనంతరం ఆ నిధులను మరో 32 వేర్వేరు ఖాతాలకు బదిలీ (లేయరింగ్) చేసి, నల్లధనాన్ని తెల్లధనంగా మార్చే ప్రయత్నం చేసినట్లు అధికారులు గుర్తించారు. అనిల్ చోఖ్రాకు మనీలాండరింగ్ కొత్తేమీ కాదని, గతంలో ఇదే తరహా నేరాలకు పాల్పడినందుకు 2017, 2021 సంవత్సరాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆయన్ను రెండుసార్లు అరెస్టు చేసిందని సిట్ తెలిపింది. బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత, లిక్కర్ స్కామ్ సొమ్మును వైట్‌గా మార్చేందుకు మద్యం స్కామ్ నిందితులు ఆయన్ను సంప్రదించినట్లు దర్యాప్తులో తేలింది. భారీగా కమీషన్ తీసుకుని చోఖ్రా ఈ లావాదేవీలకు సహకరించినట్లు అధికారులు పేర్కొన్నారు.
టెక్నాలజీ సహాయంతో నిందితుడి సంప్రదింపులపై నిఘా పెట్టిన సిట్ అధికారులు, ఈ నెల 13న అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఆయన్ను 49వ నిందితుడిగా చేర్చారు. ఈరోజు చోఖ్రాను విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నారు.

# బిర్సా ముండా పోరాట స్ఫూర్తితో ఆదివాసి హక్కుల సాధన కోసం యువత ముందుకు నడవాలి





చింతూరు, నవంబర్ 15 వుదయం న్యూస్ : ఆదివాసుల ముద్దుబిడ్డ పోరాట యోధుడు బిర్సా ముండా పోరాట స్ఫూర్తితో యువత హక్కు సాధనకై ముందుకు సాగాలని గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సీసం సురేష్ అన్నారు. శనివారం చింతూరు లో గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసి పోరాట యోదుడు బిర్సా ముండా 150 వ జయంతి కార్యక్రమం నిర్వహించినారు ఈ సందర్భంగా సీసం సురేష్ మాట్లాడుతూ జార?ండ్ రాష్ట్రంలో ఆదివాసిల పై ఆనాటి బ్రిటిష్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆదివాసులను ఐక్యం చేసి పోరాటం నిర్వహించినారు స్వేచ్ఛగా జీవిస్తున్న ఆదివాసులపై బ్రిటిష్ అటవీ చట్టాలను రూపొందించి సుంకం పన్ను కట్టాలని ఆదివాసీలను భూమికి దూరం చేసే చర్యలు చేపట్టడమే కాకుండా ఆదివాసీలే భూములను నుండి దౌర్జన్యంగా దూరం చేస్తూ ఉంటే 25 ఏళ్ల యువకుడు బిర్సా ముండా పోరాటం నిర్వహించినారు ప్రాణాలను విడిచిన మహా వీరుడు బిర్సా ముండా నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని నేడు ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడం ఉద్దేశంతో ఆదివాసీ చట్టాలను నీరుగారిస్తూ పిసా 1/70 చట్టం లను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు 100% ఉద్యోగ రిజర్వేషన్ సాధన కోసం ఆదివాసి నిరుద్యోగ యువత అమరవీరుల స్ఫూర్తితో పని చేయాలని ఆనాడు బిర్సా ముండా జెల్ జంగిల్ జమీన్, ఆదివాసుల హక్కు అని పోరాటం నిర్వహిస్తే ఈనాడు పాలకులు ఆదివాసీలు సాధించుకున్న చట్టాలను నీరుగారిచే చర్యలపై ఆదివాసులు ఐక్యంగా పోరాటాల్లోకి రావాలని అన్నారు మన హక్కుల రక్షణ కోసం పోరాటాల బిర్సా ముండాకి నిజమైన నివాళి అని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పోడియం లక్ష్మణ్ కారం నాగేష్ , కూర లక్ష్మణ్ రావు, మాడివి భాస్కర్ రావు, సుబ్బారావు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రి అవినీతి బట్టబయలు

**ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య అవకతవకలు**
**చికిత్స కోసం పేదల ఇబ్బందులు**





ప్రొద్దుటూరు, నవంబర్ 15, (వుదయం ప్రతినిధి) : ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అవినీతి కారణంగా పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ బాషా ఆరోపించారు. శనివారం ఉదయం ఆసుపత్రిని సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడారు. ఆసుపత్రిలో డాక్టర్లు తక్కువగా ఉండడం, ముఖ్యంగా సీటీ స్కాన్, ఎంఆర్ఐ సేవలు పూర్తిగా నిలిచిపోయిన పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. రోజుకు 60%–%80 వరకు చేయాల్సిన ఎంఆర్ఐ, సీటీస్కాన్‌లు ఇప్పుడు 10%–%15కే పరిమితమైపోయాయని, ఆంక్షల కారణంగా పేద రోగులకు చికిత్స అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టులో కోట్ల రూపాయల అవినీతి ఎంఆర్ఐ%–%సీటీస్కాన్ కాంట్రాక్ట్‌లో భారీ అవినీతి చోటుచేసుకుందని ఇర్ఫాన్ బాషా ఆరోపించారు. ఇప్పటి వరకు ప్రభుత్వానికి ఉచితంగా ఇవ్వాల్సిన సేవలను, రోగుల నుంచి ?3,000 చొప్పున వసూలు చేస్తున్నారని, మొత్తం 7 కోట్ల రూపాయల మేర ప్రజా ధనం దోచుకున్నారని అన్నారు. కాంట్రాక్టర్‌తో కలిసి సుమారు 7 కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు ఆరోపించారు.
ప్రతిరోజూ రోగులు అవస్థలు జరుగుతున్నాయన్నారు.
ఒక సాధారణ పేద మనిషి పరీక్ష కోసం రోజులు రోజులు తిరగాల్సి వస్తోంది. ఒక సిటీ స్కాన్ చేయించుకోవాలంటే తప్పనిసరిగా అడ్మిట్ అవ్వాలనే కొత్త నియమాలు పెట్టి ప్రజలను వేధిస్తున్నారు. ఈ నియమాలు ఎక్కడున్నాయి? ఎవరు పెట్టారు? అని ఆయన ప్రశ్నించారు. భాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ డిమాండ్ చేశారు. ఎన్నారైఅకాడమీ ఆఫ్ సైన్స్ విజయవాడ యాజమాన్యం, పువ్వాడి భాస్కర్, దామోదర్ గుప్తా ప్రొద్దుటూరు ప్రజల దగ్గర దోచుకున్న సొమ్మును తిరిగి ఇవ్వాలని చేసిన ఇర్ఫాన్ బాషా డిమాండ్ చేశారు. ఈ అవినీతి వ్యవహారానికి బాధ్యులు ఎవరో ప్రభుత్వం వెంటనే వెల్లడించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పేదల నుంచి అక్రమంగా వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇవ్వాలని, ప్రజల్ని మోసం చేసిన కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్ చేయాలన్నారు. ప్రజలకు ఇర్ఫాన్ బాషా హామీ ఇచ్చారు. ప్రతి పేదవాడికి న్యాయం జరిగే వరకు మేము పోరాడుతాం. ఆసుపత్రిలో ఏ ఒక్కరు అయినా లంచం అడిగితే వెంటనే మాకు తెలియజేయండి. మీ తరఫున నిలబడి చర్యలు తీసుకునే బాధ్యత మా మీద ఉంటుంది అని చెప్పారు. జిల్లా అధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామని, ప్రతీ వారం ఆసుపత్రిని సందర్శించి పరిస్థితిని సమీక్షిస్తామని ఇర్ఫాన్ బాషా ప్రకటించారు.

# అమ్మో...జిల్లా ప్రభుత్వాసుపత్రి...

**ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటేనే భయపడుతున్న రోగులు**




ప్రొద్దుటూరు, నవంబర్ 15, (వుదయం ప్రతినిధి) : స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటేనే రోగులు ఇబ్బందులు పడుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకెళితే... ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వాసుపత్రికి ప్రొద్దుటూరు పట్టణ, మండల ప్రజలే కాక రాజుపాలెం, యర్రగుంట్ల, ముద్దనూరు, చాపాడు ప్రాంతాల నుంచి కూడా రోగులు వారి ప్రాంతంలో లభించే కన్నా మెరుగైన వైద్య సేవలు అందిస్తారని వస్తూ వుంటారు. నిత్యం వందలమంది రోగులకు సేవలందించే ఆ ఆసుపత్రి లో ఆరోగ్యశ్రీ వార్డు, ఆర్థో వార్డు మరియు ఇంకా పలు వార్డులలో అక్కడక్కడ ఫ్యాన్ లు పనిచేయక పేషెంట్లు ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్పిటల్ సిబ్బంది కూడా పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. నావమాత్రానికే ఆరోగ్యశ్రీ వార్డు అని అక్కడున్నటువంటి పేషెంట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదవారిమైన తాము హాస్పిటల్ కి వైద్యం కోసం వస్తే ఇక్కడా వసతులు సరిగా లేవని, పలు రకాల ఆటుపోట్లు ఎదుర్కొని హాస్పిటల్లో ఉండి చికిత్స చేయించుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ వార్డులో దాదాపు 5 ఫ్యాన్లు పనిచేయడం లేదని రోగులు చర్చించుకుంటున్నారు. రోగులు ఫ్యాన్లు లేక కిటికీలు తెరచి గాలి కోసం కిటికీల దగ్గర కూర్చొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆసుపత్రిలో రోజు దాదాపుగా రెండున్నర గంట హాస్పిటల్ మొత్తం సూపర్డెంట్ మరియు సిబ్బంది రౌండ్స్ వేస్తూ ఉంటారు కానీ సూపర్డెంట్, సిబ్బందికి ప్రజల ఇబ్బందులు కనిపించడం లేదా అని అంతేకాకుండా శనివారం డిసిహెచ్ఓ హిమాదేవి తో పాటు సూపర్డెంట్ సుజాత మరియు హాస్పిటల్ సిబ్బంది రౌండ్స్ వేశారు వారికి కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. పై అధికారులు తనిఖీలు చేస్తారు కానీ నామమాత్రంగా మాత్రమే తనిఖీలు చేస్తారు. సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెక్కినట్టు పనితీరు ఉందని ఆవేదన చెందుతున్నారు. రోగులు పడే ఇబ్బందులు మాత్రం ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రోగులు, వారి బంధువులు కోరుకుంటున్నారు.

# స్వర్ణాంధ్ర , స్వచ్ఛాంధ్ర కార్యక్రమం




ప్రొద్దుటూరు, నవంబర్ 15, (వుదయం ప్రతినిధి) : స్వర్ణాంధ్ర , స్వచ్ఛాంధ్ర కార్యకమంలో భాగంగా శనివారం రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల యందు డాక్టర్ ఎన్ టి ఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వ్యక్తిగత పరిశుభ్రత మరియు సామాజిక పరిశుభ్రత మీద విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉండటం వలన ఎన్నో అంటువ్యాధుల బారిన పడకుండా మనల్ని మనం రక్షించు కోవచ్చని తెలియజేయడం జరిగింది. మనమే మన పరిసరాలను శుభ్రపరుచుకోవడం వలన ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటూ తద్వారా దేశ ఉత్పాదకతను పెంచడంలో కీలకంగా వ్యవహరించి దేశాభివృద్ధికి తోడ్పడుతారని వివరించారు. అనంతరం కొన్ని మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవిశంకర్ , ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాచమల్లు ఆధ్వర్యంలో 10వ రోజు రిలే నిరాహార దీక్ష




ప్రొద్దుటూరు, నవంబర్ 15, (వుదయం ప్రతినిధి) ప్రొద్దుటూరు మున్సిపాలిటీ ఎగ్జిబిషన్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీ కి చెందిన గుత్తేదారుడు సుమారు 1 కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మున్సిపల్ ఖజానాకు చెల్లించేవరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా ఇవాళ 10వ రోజు మునిసిపల్ వైస్ చైర్మన్ చింతకుంట ఖాజా మొహిద్దీన్ ఆధ్వర్యంలో మైనారిటీ నాయకులు టప్పా గైబుసా మాజీ కౌన్సిలర్, ఇద్రిస్, లిబర్టీ గైబుస, ఖదీర్, సబ్దార్, షాబీర్, సమీర్, సుల్తాన్, ఖాజా (దర్గా), నాగుర్, గని భాయ్, ఇస్మాయిల్, టీపు ఖాన్, రఫీ, మహబూబ్ హుస్సేన్, జిలాన్ (టౌన్ బ్యాంకు), మొబైల్ జోన్ జమాల్, చాంద్ బాషా (నడింపల్లి) మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు ప్రారంభించారు.
ఈ దీక్షకు సంఘీంభావంగా వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి,పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి,కౌన్సిలర్ పిట్టా బాలాజీ మరికొందరు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# డబ్బు తీసుకున్నట్లు నిరూపిస్తే రాజకీయాలకు స్వస్తి పలుకుతా

**ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సవాల్**




ప్రొద్దుటూరు, నవంబర్ 15, (వుదయం ప్రతినిధి) వైసిపి హయాంలో అప్పటి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చెప్పిన మాటలు విని రాచమల్లు అవినీతిలో పాలుపంచుకున్న ప్రొద్దుటూరు మున్సిపాలిటీకి చెందిన 43 మంది ఉద్యోగులకు రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ కమిషనర్ శోకాజ్ నోటీసులు ఇచ్చారని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తెలిపారు. వైసిపి హయాంలో ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో ఉన్నటువంటి నిల్వ నగదు 60 కోట్ల రూపాయలను అప్పటి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నాసిరకం పనులు చేసి ఆ డబ్బులు దోచుకున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రొద్దుటూరు నూతన కూరగాయలు మార్కెట్ నిర్మాణ కాంట్రాక్టర్ వద్ద నుంచి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు 15 కోట్ల రూపాయలు కమిషన్ తీసుకున్నాడని ,తాత్కాలిక కూరగాయల మార్కెట్లో సైతం షాపులు కేటాయింపులో వ్యాపారస్తులు వద్ద నుంచి కోట్ల రూపాయలు లంచంగా అప్పటి తీసుకున్నాడని ఎమ్మెల్యే ఆరోపించారు . నిత్యం అవినీతిలో మునిగి తేలుతున్న మాజీ ఎమ్మెల్యే సత్యహరిచంద్రుడిలా మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. తాను కానీ తన కుమారుడు కొండారెడ్డి కానీ ఏ ఒక్కరి వద్ద నుంచైనా ఒక్క రూపాయి డబ్బు తీసుకున్నట్లు నిరూపిస్తే ఆ రోజే తన రాజకీయాలకు స్వస్తి పలుకుతానని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సవాల్ విసిరారు.

# రాచమల్లు కొండారెడ్డికి సవాల్




ప్రొద్దుటూరు, నవంబర్ 15, (వుదయం ప్రతినిధి) మున్సిపల్ ఎగ్జిబిషన్ డబ్బు చెల్లించే విషయంలో అధికార టిడిపి నేత నంద్యాల కొండారెడ్డి ఇటీవల చేసిన ఆరోపణలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి స్పందించారు. 2014 నుంచి 19 వరకు వైసీపీ హయంలో చెల్లించని ఎగ్జిబిషన్ జీఎస్టీ 15 లక్షలు చెల్లిస్తామని, గత రెండు ఏళ్లుగా టీడీపీ హయాంలో చెల్లించాల్సిన జీఎస్టీ 65 లక్షలు చెల్లిస్తారా అంటూ రాచమల్లు కొండారెడ్డికి సవాల్ విసిరారు. మున్సిపాలిటీ ఆదాయానికి, ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కలిసి చెల్లిద్దాం అంటూ ఆహ్వానించారు. దీనికి టీడీపీ నేత కొండారెడ్డి సిద్ధమా అంటూ ప్రశ్నించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.